PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రసచిత్రవారపత్రిక

ప్రతి శుక్రవారం కొత్త సంయోజనలతో వ్యంగ్య చిత్రాలతో రాజకీయ వార్తలతో నిండుగా వెలువడుచున్నది. తప్పక చదవండి

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

ANDHRA PATRIKA - Regd. No. H/HD 221—Licenced to Post without Prepayment — హైదరాబాదు — శనివారం — 8-1-83 — సంపుటం: 69 — సంచిక: 275 — పుటలు: 8 — వెల: 50 పైసలు — ★ HYDERABAD EDITION



హరిజనవాడలనుంచిఅభివృద్ధికార్యక్రమాలుప్రారంభం:ఎన్టీఆర్

సంపాదకీయం:

అద్భుతమయిన విజయం

ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికలలో తెలుగుదేశంపార్టీ ఎవరూ ఎదురు చూడని విజయాన్ని సాధించింది. ఈ రాజకీయ పక్షానికి దీర్ఘ చరిత్ర లేనే లేదు. దానిని స్థాపించినవారు ఒక సినిమా నటుడు. ఆయనకిఇంతకు ముందు రాజకీయాలలో అనుభవం లేదు. ఇంచుమించు వంటరిగా ఒక ప్రాంతీయ పార్టీని స్థాపించుకుని ఇంకే రాజకీయ పక్షంవారితోనూ ఒప్పందం ఏమీ లేకుండా ఎన్నికలలో పోటీ చేసి బాగా గెలిచారు. ఈ విజయం ఘన విజయం అనటంకన్నా ఒక అద్భుతమయిన విజయంఅనటం సముచితంగా ఉంటుంది. శ్రీమతి ఇందిరా గాంధీ తమ పార్టీకోసం రాష్ట్రంలో చాలా చురుకుగా ప్రచారం చేశారు. ఆమె ఇంత క్రితం దేశంలో ఇంకెక్కడ ఓడిపోయినా ఆంధ్రప్రదేశ్‌లో గెలవగలిగారు. ఈసారి కూడా విజయం సాధించగలుగుతారని పరిశీలకులు ఎందరో అనుకున్నారు. అయితే కాంగ్రెసు (ఇందిర) పార్టీ బాగా దెబ్బతినిపోయింది. అంటే, ప్రజలు ఆమెపట్ల ఉన్న అభిమానం అంతృప్తిగా మారిపోయిందన్నమాట. ఈ అసంతృప్తి ఇంకే ఏదో రాజకీయ పక్షానికి పనికి వచ్చేటట్టుండా శ్రీ రామారావుకే ఉపయోజనకరంగా ఉండటం ఆశ్చర్యపరించతగిన విశేషం. ఓటర్లు కొత్తదనాన్ని కోరుకుంటున్నారని ఊహించాలి.

పలనచిత్రాలపట్ల జన సామాన్యంలో ఉన్న ఆసక్తి, అభిమానం శ్రీ రామారావు విజయానికి బాగా తోడుపడ్డాయని కూడా ఊహించవచ్చు. ఏది ఏమయినప్పటికీ మొన్న నాడు ముఖ్యమంత్రి శ్రీ రామచంద్రన్‌పలెనే శ్రీ రామారావు కేంద్రంలో అధికారంలో ఉన్న శ్రీమతిగాంధీని ఓడగొట్టారు. ప్రజలు ఆయన పట్ల చూపించిన విశ్వాసానికి తగినట్టుగానే రాష్ట్ర ప్రభుత్వం నడుచుకొనగలదని ఆశించనివారు ఉండరు. తెలుగుదేశం అశేష ప్రజానీకం యొక్క అభినందనలతో, శుభాకాంక్షలతో అధికారంలోకివస్తోంది. ఆంధ్రప్రదేశ్ ఎదురుకుంటున్న సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చేసే కృషిలో అందరి సహకారమూ లభించగలదని ఆశించాలి

కలైడోస్కోప్

ఏ గురించి గూడలు విరిగి పోయేట్టు దబ్బాకొట్టాను — అయినా గెలవలేక పోయాను!

రాజకీయ రంగంలో ముఖ్యమంత్రి పదవిని స్వీకరిస్తున్న ఎన్. టి. ఆర్.

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 7:

తమ పార్టీ అభివృద్ధి కార్యక్రమాలను హరిజన వాడల నుండి ప్రారంభిస్తుందని, పేద ప్రజలకు కిలో బియ్యం రెండు రూపాయలవంతున విక్రయానికి చర్యలు గైకొనబడతాయని, తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, కానున్న రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నందమూరి తారక రామారావుశుక్రవారం ఇక్కడ పేర్కొన్నారు.

శాసనసభ ఎన్నికల్లో మెజారిటీపార్టీగా రూపొందిన తెలుగుదేశం పార్టీ తొలి మంత్రివర్గం ఈనెల 9వ తేదీఉదయం 11 గంటలకు పదవీ ప్రమాణస్వీకారం చేస్తుందని శ్రీ రామారావు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ చెప్పారు.

శాసనసభ బడ్జెట్ సమావేశాలు ఫిబ్రవరిలో జరగుతాయని తమ ప్రభుత్వం కేంద్రంతో సౌహార్ద్ర పూర్వక సంబంధాలను ఏర్పాటు చేసికొంటుందని శ్రీ రామారావు అన్నారు. తమ మంత్రివర్గం చిన్నదిగా వుండగలదని ఆయన ఒకప్రశ్నకు బదులుచెప్పారు.

మంత్రివర్గ ప్రమాణ స్వీకారం గవర్నర్ సౌకర్యాన్ని బట్టి ఏర్పాటు చేస్తామని, ప్రజలు అందరూ ఈ ఉత్సవాన్ని తిలకించేటట్లు బహిరంగ ప్రదేశంలో ఏర్పాటు చేయాలని వున్నదని, అయితే ఈ విషయంలో కూడా గవర్నర్ సౌకర్యాన్ని బట్టి చేస్తామని శ్రీ రామారావు అన్నారు. రాజధానిలో ఈ నెల 9వ తేదీన తెలుగుదేశం పార్టీ విజయోత్సవం జరుగుతుందని, ఈ ఉత్సవం లాల్‌బహదూర్ స్టేడియంలో జరపాలా, లేక సికిందరాబాదు పరేడ్‌గ్రౌండ్స్‌లో జరపాలా అన్న విషయం ఇంకా నిర్ణయించలేదని శ్రీ రామారావు అన్నారు.

మంత్రివర్గంలో అన్ని జిల్లాలకు ప్రాతినిధ్యం ఇస్తారా అని ప్రశ్నించగా, అటువంటి సమస్య లేదని, జిల్లాల ప్రాతినిధ్యం తప్పుడు సాంప్రదాయమని ఆయన అన్నారు.

మంత్రులు శాసనసభ్యులు మొత్తం రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తారని శ్రీ రామారావు గుర్తుచేశారు. సంజయ్ విచార్‌మంచికీ మంత్రివర్గంలో ప్రాతినిధ్యం యిచ్చే ప్రశ్న లేదని శ్రీ రామారావు అన్నారు. మంచ్ శాసనసభ్యులు తమ పార్టీ చిహ్నంలో గెలిచారు. కాబట్టి వారు అధికారపక్షస్థానాల్లో కూర్చోవలసివుంటుందని ఆయన చెప్పారు.

ఈ ఎన్నికల తీర్పు అనుకూల వాతావరణంలో వచ్చిందా లేక కాంగ్రెస్ (ఐ) వ్యతిరేక తనుబట్టి వచ్చిందా అని ఒక విలేఖరి ప్రశ్నించగా, చెడ్డ పనులకు వ్యతిరేకంగా, సముచిత నిర్ణయమని శ్రీ రామారావు వ్యాఖ్యానించారు. ధనరాసులు పనిచేయలేదన్న, ప్రజలు నిష్కళంకమైన పాలన కోరుతున్నారనీ వారు డబ్బుకంటె ఆత్మాభిమానానికి అధిక ప్రాధాన్యం యిచ్చారని శ్రీ రామారావు వివరించారు.

రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణ దృష్ట్యా, శాసనమండలి సభ్యులు కొత్త ప్రభుత్వానికి సహకరించాలని శ్రీ రామారావు కోరారు. ఇప్పుడు శాసనమండలిలో తెలుగుదేశం సభ్యులు ఎవరూలేరు. తాము శాసనమండలి సభ్యులతో అన్ని విషయాలలోను సంప్రతింపులు చేస్తామని ఆయన పేర్కొన్నారు.

పేదలకు బియ్యం కిలో రెండు రూపాయలకు విక్రయించే విషయంలో అవసరమయితే తమ ప్రభుత్వం సబ్సిడీ పద్ధతిని అనుసరించగలదని ఆయన అన్నారు.

ఇకపై సినీమాలలో నటించబోమని పాలనా బాధ్యత, నివేదనతో రెండూ అనువరించడంకంటే, స్వయం కలిగింద జాలమని శ్రీ రామారావు వివరించారు

ఇతరప్రతిపక్షజనులతోపైత్రీపూర్వకంగా వుంటామని ఆయన అన్నారు రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి ఉమ్మడి బాధ్యత అని శ్రీ రామారావు చెప్పారు కాంగ్రెస్ (ఐ) పార్టీతో ఎలాంటి సంబంధాలు వుంటాయని అడుగగా, వాళ్ల చేయలేనిది మేము చేసినందుకు వారు సంతోషిస్తే హర్షిస్తాను అని శ్రీరామారావు అన్నారు

తెలుగు దేశం శాసనసభ పార్టీ నాయకుని ఎన్నిక శనివారం ఉదయం 11 గంటలకు ఇక్కడ జూబిలీహాలులో జరుగుతుందని శ్రీ రామారావు ప్రకటించారు!

సినీరంగానికి స్వస్తి

రు2కు కిలో బియ్యం

లాల్ బహదూర్ స్టేడియంలో మంత్రివర్గ ప్రమాణస్వీకారం

హైదరాబాద్, జనవరి 7

తెలుగుదేశం మంత్రివర్గం రాజ్‌భవన్‌లో బదులు లాల్‌బహదూర్ స్టేడియంలో ఆదివారం ఉదయం 11 గంటలకు ప్రమాణస్వీకారం చేస్తుందని అధికారికంగా ప్రకటించారు.

పజలు పెద్దసంఖ్యలో చూసేందుకు వీలుగా బహిరంగ ప్రదేశంలో ప్రమాణ స్వీకార ఉత్సవం జరగాలని కోరుకుంటున్నామని అయితే గవర్నర్ వీలునుబట్టి అది నిర్ణయమవుతుందని శ్రీ ఎన్. టి. రామారావు శుక్రవారం ఉదయం పత్రికా విలేఖరులతో అన్నారు.

తమపార్టీని ఇంత పెద్ద మెజారిటీతో ఎన్నుకున్న ప్రజల సమక్షంలోప్రమాణ స్వీకారం జరగడం సముచితమని, రాజ్‌భవన్‌లో ఎక్కువమంది హాజరయే అవకాశం వుండదని శ్రీ రామారావు అన్నారు.

తెలుగుదేశం తరఫున పోటీచేసిన అభ్యర్థులు శనివారం జూబిలీహాలులో సమావేశమై శాసన సభపక్ష నాయకుని ఎన్నుకుంటారు.

మరుసటిరోజు ఆదివారం ఉదయం 11గంటలకు లాల్‌బహదూర్‌స్టేడియంలో ప్రమాణ స్వీకార ఉత్సవం అనంతరం కొత్త ముఖ్యమంత్రి అధికారిక బహిరంగ సభలో ప్రసంగిస్తారు

శ్రీమతి మేనక కృతజ్ఞతలు

న్యూఢిల్లీ, జనవరి 7:

తమ పార్టీ అభ్యర్థులను గెలిపించినందుకు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ముఖ్యంగా మహిళలకు సంజయ్ విచార్ మంచ్ అధ్యక్షురాలు శ్రీమతి మేనకా గాంధీ కృతజ్ఞతలు తెలిపారు, ఈ అద్భుత విజయం తనకు ఎంతో సంతోషం కలిగించిందని ఆమె ఒక ప్రకటనలో పేర్కొన్నారు, ఈ విజయం తమ సంస్థకు శుభారంభమని ఆమె అన్నారు.

సంజయ్ గాంధీభార్య శ్రీమతి మేనకా గాంధీ కొత్తగా నెలకొల్పిన రాజకీయ పక్షం సంజయ్ విచార్‌మంచ్ పోటీ చేసిన అయిదు అసెంబ్లీ స్థానాల్లోనూ నాల్గింటిని గెల్చుకోవడం ఈ సారి రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఒక విశేషం.

సంజయ్ విచార్ మంచ్ ఎన్నికల్లో పోటీ చేయడం ఇదే ప్రథమం. విజాగాపట్నం జిల్లాలో కామారెడ్డి, అదిలాబాద్ జిల్లా చెన్నూరు, కరీంనగర్ జిల్లా మందని పెద్దపల్లి, కరీంనగర్ స్థానాలకు తెలుగు దేశం మంచ్‌కి కేటాయించింది చెన్నూరు మినహా అన్నిస్థానాలను మంచ్ గెల్చుకున్నది

అస్సాం ఉద్యమ నాయకుల డిటెన్షన్: గౌహతి బంద్

గౌహతి, జనవరి 7:

అస్సాం నుంచి విదేశీయుల బహిష్కరణకు జరుగుతున్న ఉద్యమానికి కారకులయిన ఆరుగురు ప్రముఖులను పోర్ జారీ విమానాశ్రయంలో అరెస్టుచేశారు

విదేశీయుల సమస్య పరిష్కారానికి ఢిల్లీలో జరిగిన త్రైపాక్షిక చర్చలకు హాజరై స్వరాష్ట్రం తిరిగివస్తున్న ఈనాయకులను శుక్రవారం సాయం తంజాతీయ భద్రతాచట్టంక్రింద అరెస్టు చేశారు

దీనితో అరెస్టుకింద అరెస్టయిన అస్సాం ఉద్యమనాయకుల సంఖ్య 223 పెరిగింది

అఖిల అస్సాం విద్యార్థి యూనియన్ అధ్యక్షుడు శ్రీ ప్రఫుల్లకుమార్‌మహంత, ప్రధానకార్యదర్శి శ్రీ భృగుకుమార్ ఫుకాన్ అఖిల అస్సాం గణసంగ్రామ పరిషత్ కన్వీనర్లు శ్రీ ఆతుల్‌బోరా, శ్రీ బీరజశర్మకూడ అరెస్టయినవారిలో వున్నారు ఢిల్లీ చర్చల్లో అనువాదకుడిగా వున్న దా కుమార్‌శర్మకూడ అరెస్టు చేశారు.

ఢిల్లీనుంచి అస్సాం ఉద్యమనాయకుల ప్రతినిధివర్గం రాకకోసం విమానాశ్రయంలో పోలీసులు మకాంవేసి విమానం దిగగానే అరెస్టు చేశారు తర్వాత వారిని గౌహతి పోలీస్ స్టేషన్‌కు తీసుకు వెళ్ళారు

అస్సాం అసెంబ్లీకి ఫిబ్రవరిలో ఎన్నికలు జరపనున్నట్టు ప్రభుత్వం గురువారం ప్రకటించింది. ఉద్యమ నాయకులు ఎన్నికలను వ్యతిరేకిస్తున్నారు, అందుకనే వారిని అరెస్టుకు ఇదొక కారణం కావచ్చు

ఇది ఇలావుండగా అస్సామ్‌లో ఎన్నికలు జరపాలనే నిర్ణయానికి విరమణగా విద్యార్థియూనియన్ పిలుపుమేరకు శుక్రవారంనాడు రాష్ట్ర రాజధాని గౌహతిలో 'బంద్' జరిగింది. ఇందువల్ల నగరంలో సాధారణ పౌరజీవనం స్తంభించిపోయింది సంబంధంగా 50 మందివరకు అరెస్టయారు

ఇదే సమయంలో ప్రభుత్వం రాష్ట్రంలో విదేశీయుల బహిష్కరణకు సాగే ఉద్యమం కాలూకు వార్తలు, వ్యాఖ్యలు ప్రచురణను నిరోధించడానికి పీటిఐ పత్రికలకు సందంధించిన ప్రత్యేక అధికారాల చట్టాన్ని అమలు చేస్తున్నట్టు ప్రకటించింది.

ప్రధాని రాజీనామాకు డిమాండ్

న్యూఢిల్లీ, జనవరి 7:

తనకు కంచుకోటలైన ఆంధ్రప్రదేశ్, కర్నాటకలలో అసెంబ్లీ ఎన్నికలలో ఇందిరా కాంగ్రెస్ ఘోరపరాజయం పొందినందుకు ఆమిలోత్సాహం పొందిన పలువురు ప్రతిపక్ష నాయకులు ప్రధాని శ్రీమతి గాంధి రాజీనామా యివ్వాలని డిమాండ్ చేశారు.

దేశాన్ని పాలించేందుకు శ్రీమతి గాంధీ ప్రజల అజ్ఞను కోల్పోయినట్లు ఎన్నికల ఫలితాలు చూపుతున్నాయని వారు వాదించారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల ఫలితాలు ఇందిరా కాంగ్రెస్ అక్రమపాలనకు దాని నియంతృత్వ, ప్రజా వ్యతిరేక విధానాలకు, అవినీతికి వ్యతిరేకంగా ప్రజలు యిచ్చిన తీర్పు అని సి. పి. ఐ. రాష్ట్ర విభాగం ఒక ప్రకటనలో పేర్కొంది. ఢిల్లీలో అధికార కేంద్రీకరణ విపరీతంగా వుండటానికి, శ్రీమతి గాంధి వ్యక్తిగత విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు యిచ్చిన తీర్పు అని కూడా సి. పి. ఐ. పేర్కొంది.

బిజెపి రాష్ట్రశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ దత్తాత్రేయ ఒక ప్రకటనచేస్తూ ఎన్టీ ఆర్‌ను, ఆయన పార్టీని అభినందించారు.

పిడిఎఫ్ నాయకులు ఎన్నికల ఫలితాలను హర్షించారు. ఇందిరా కాంగ్రెస్ నాయకులలోని అంతఃకలహాలు, అశక్త తనుచూచి విసుగెత్తిపోయిన ప్రజలు తెలుగుదేశాన్ని గెలిపించారని వారు సంయుక్తప్రకటనలో పేర్కొన్నారు,

వెంకయ్యనాయుడు ఘనవిజయం

హైదరాబాద్, జనవరి 7:

నెల్లూరుజిల్లా ఉదయగిరి శాసనసభ నియోజకవర్గం నుంచి జి. కె. పి. నాయకుడు శ్రీ వెంకయ్యనాయుడు తమ సమీప ప్రత్యర్థి ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ రాజామోహనరెడ్డిపై దాదాపు 20 వేల మెజారిటీతో గెలుపొందారు. తెలుగుదేశం అభ్యర్థి శ్రీ జి. బాలకృష్ణారెడ్డి మూడవ స్థానంలో వున్నారు.

ఉదయగిరి స్థానంలో కొన్ని కేంద్రాలలో శుక్రవారం తిరిగిపోలింగుజరిగింది, దౌర్జన్యకాండ కారణంగా ఈ చర్య తీసుకొన్నారు. (హి.స.)

పాతబస్తీలో మళ్లీ కత్తిపోట్లు: ముగ్గురి మృతి: కర్ఫ్యూ పొడిగింపు

హైదరాబాద్, జనవరి 7:

కర్ఫ్యూ అమలులో ఉన్న పాతబస్తీ ప్రాంతం నిన్నరాత్రి ప్రశాంతంగా ఉన్నది కాని, జనవరి 6వ తేదీన జరిగిన కత్తిపోటు సంఘటనలలో గాయపడిన ఒక బి. జె. పి. కార్యకర్త ఆస్పత్రిలో మరణించినట్లు వుకాత్ల వ్యాపించడంతో ఈరోజు ఉదయం సుల్తాన్ షాహి ప్రాంతంలో ఒక వర్గం వారు కొందరు ప్రజలను కత్తితో పొడిచారనరించారు.

ఈసంఘటనల్లోముగ్గురుమరణించారు. 20 మంది గాయపడ్డారు. కల్లోలితప్రాంతాలకులదనపుపోలీసులబలాలనుమోహరించారు.

కత్తులతో పొడిచేందుకు దిగిన గుంపులను చెదిరించి పారిపోయేట్లు చేసేందుకు పోలీసులు కాల్పులు జరిపారు.

చనిపోయిన వారు ఒక పురుషుడు, ఒకస్త్రీ, ఒకబాలుడు.

ఈ సంఘటనల సందర్భంగా 40 మందిని అరెస్టుచేసినట్లు నగర పోలీసు కమీషనరు శ్రీ ఎస్, చంద్రశేఖరన్ చెప్పారు.

గాయపడిన వారిని ఆస్పత్రిలో చేర్చారు. వారి ముగ్గురి పరిస్థితి నిలకడగా వుందని తెలుస్తోంది.

రేపు కూడా పాతబస్తీలోని 16 పోలీసు స్టేషన్ల క్రిందకు వచ్చే ప్రాంతాలలో కర్ఫ్యూ అమలులో వుంటుందని పోలీసు కమీషనరు చెప్పారు.

గుంపు ఒక గుడిసెకు నిప్పు అంటించింది. అయితే వెంటనే మంటలను అర్పడం జరిగిందని ఆయన చెప్పారు.

ఎన్. ఆర్ తీవ్ర విచారం

నగరంలోని పాతబస్తీలో తిరిగి అల్లర్లు తలెత్తడంపట్ల "తెలుగుదేశం" అధ్యక్షుడు శ్రీ ఎన్.టి. రామారావు తన తీవ్ర విచారం వెలిబుచ్చారు. ఎన్నికల సందర్భంగా మొదలైన ఈ అల్లర్లు వెంటనే సమసిపోయి ప్రశాంత వాతావరణం నెలకొంటుందని తాను ఆశించానని, అయితే నేడు యివి తిరిగి తలెత్తాయని తెలిసి ఎంతో వేదన చెందానని ఆయన అన్నారు.

సోదరభావంతో ప్రయత్నిస్తున్నవారు ఎవరో రేపే పుకార్లను నమ్మి కక్షలు, ఆవేశాలకు లోనుకారాదని, సంయమనానికి అవకాశం యివ్వరాదని ఆయనఅన్నారు. ఈ రాష్ట్రంలోని ప్రజలంతా ఒక తల్లి బిడ్డలవలె మెలగాలన్నదే "తెలుగుదేశం" లక్ష్యం అని ఆయన అన్నారు.

ఒక బాటమీద, ఒక బాట మీద పయనించే పథంలో ముందుకు సాగవలసిన మనకు యిలాటి అల్లర్లు రేగని విధానం రచిస్తాయి. అందుకే ఉద్రేకాలు రగ్గించుకోవాలని ఆవేశం అణచుకోవాలని సోదరభావంతో సభ్యతతో ముందుకు సాగాలని అందరినీ మరోసారి అభ్యర్థిస్తున్నాను అని ఆయన అన్నారు

విజయ భాస్కరరెడ్డి మంత్రివర్గం రాజీనామా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 7,

రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ (ఐ) పార్టీ పోటమి పొందిందంతో ముఖ్యమంత్రి శ్రీ కె. విజయభాస్కరరెడ్డి మంత్రివర్గం శుక్రవారం ఉదయం రాజీనామా చేసింది.

శ్రీ విజయభాస్కరరెడ్డి రాజభవన్‌లో గవర్నర్ శ్రీ కె. సి. అబ్రహాంను కల్సుకుని తమ మంత్రివర్గం రాజీనామాను సమర్పించారు. మంత్రివర్గం రాజీనామాను గవర్నర్ అమోదించారు. కొత్త మంత్రివర్గం ఏర్పడేవరకు పదవిలో కొనసాగవలసిందని గవర్నర్ ముఖ్యమంత్రిని లాంఛన ప్రాయంగా కోరారు.

అంతకుముందు రాష్ట్ర మంత్రివర్గ సమావేశం శ్రీ విజయభాస్కరరెడ్డి అధికార నివాసంలో జరిగింది. ఎన్నికలు పూర్తయినందున ప్రస్తుత శాసనసభను రద్దు చేయవలసిందిగా గవర్నర్‌ను కోరుతూ మంత్రివర్గం ఒక తీర్మానం ఆమోదించింది.

అనంతరం శ్రీ విజయ భాస్కరరెడ్డిని విలేఖరులు కల్సుకొని ఎన్నికల ఫలితాలు గురించి వ్యాఖ్యానించ వలసిందిగా కోరగా "హృదయ పూర్వకంగా ప్రజల తీర్పును అంగీకరిస్తున్నాము." అని అన్నారు. ఇలా ఎందుకు జరిగింది అప్పుడే చెప్పజాలము అని ఆయన మరో ప్రశ్నకు జవాబిచ్చారు.

రాష్ట్రంలో ఒక ప్రభంజనం వుందని శ్రీ విజయ భాస్కరరెడ్డి అంగీకరించారు. ప్రభంజనంలో మంచి, చెడ్డ సుగుణాలు దుర్గుణాలు ఎవరూ ఛారు చేయరని ఆయన అన్నారు.

ఎన్నికల ఫలితాలు దేశ దిగ్భ్రాంతి కలిగించాయా అని ప్రశ్నించగా, రాజకీయాల్లో వున్న వారికి ఇటువంటివి మామూలేనని శ్రీ విజయ భాస్కరరెడ్డి చెప్పారు.

రాజకీయాల్లో ఎన్నో ఎదుర్కోవలసి వుంటుందని ఆయన అన్నారు. ఎన్నికల గుణపాఠంతో పార్టీ ఏమి నేర్చుకుంటుందన్న ప్రశ్నించగా, పార్టీ సమావేశమై నిర్ణయిస్తుందని ఆయన బదులు చెప్పారు.

శాసనసభ్యుడుగా ఎన్నికయినందున పార్లమెంటు సభ్యత్వానికి రాజీనామా చేస్తారా అని అడుగగా, ఇంకా ఏమీ నిర్ణయించలేదని ఆయన చెప్పారు. ఎన్నికల ఫలితాల తర్వాత ప్రధానమంత్రితో "టెలిఫోన్‌లో" మాట్లాడినట్లు ఆయన తెల్పారు.

కాంగ్రెస్ (ఐ) భవితవ్యం గురించి అడిగిన ప్రశ్నకు ఆయన జవాబిస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో ప్రేమ్ల ప్రోక్కుకునివుందన్న, ప్రజల్లో పాతుకుపోయిందన్న, దానిని ఎవరూ త్వరగా తొలగించేయజాలరని అన్నారు. మరీ సమస్యా పరిష్కారాలకు ప్రజల్లోకి వెడతామని ఆయన అన్నారు.

తాము అధికారంలో వుండగా ప్రజలు అందజేసిన సహకారానికి శ్రీ విజయ భాస్కరరెడ్డి కృతజ్ఞత తెలియజేశారు.



కార్యక్రమాల అమలులో సహకరించిన అధికారవర్గం ప్రభుత్వ సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెల్పారు.

ఎన్నికల్లో విజయం సాధించిన తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్. టి. రామారావుకు శ్రీ విజయభాస్కరరెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీ రామారావు కృషిలో జయప్రదం కాగలరని శ్రీ విజయభాస్కరరెడ్డి ఆశాభావం వెలిబుచ్చారు.

ఎన్.టి.ఆర్.కు ముఖ్యమంత్రి అభినందన

శాసనసభ ఎన్నికలలో గెలుపొందినందుకు తెలుగు దేశం అధ్యక్షుడు శ్రీ ఎన్. టి. రామారావు ముఖ్యమంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి అభినందించారు. రాత్రి శ్రీ రామారావుకు శ్రీ రెడ్డి ఫోన్ చేసి తమ అభినందనలు తెలిపారు.

ఎన్. టి. ఆర్. కు చెన్నారెడ్డి అభినందన

చండేపూర్, జనవరి 7:

అసెంబ్లీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించినందుకు పంజాబ్ గవర్నర్ శ్రీ చెన్నారెడ్డి తెలుగుదేశం అధ్యక్షుడు శ్రీ ఎన్. టి. రామారావుకు అభినందించారు, శ్రీ చెన్నారెడ్డి తమ హార్దిక ఒక శుభాకాంక్ష సందేశం పంపారు.

అసెంబ్లీ రద్దు

హైదరాబాదు, జనవరి7:

వెంటనే శాసన సభను రద్దుచేస్తూ గవర్నరు శ్రీ కె. సి. అబ్రహాం శుక్రవారం ఉత్తర్వు చేశారు.

తెలుగు దేశానికి మూడింట రెండు వంతుల మెజారిటీ

మొత్తం సీట్లు	294
వాయిదాపడినవి	1
ప్రకటించినవి	289
తెలుగుదేశం	199 (4 మంచ్)
కాంగ్రెసు [ఐ]	60
సి. పి. ఐ.	4
సి. పి ఎం.	5
బి జె పి.	3
మజ్లీస్	5
ఇండిపెండెంట్లు	12
సి. పి ఐ. [ఎం. ఎల్.]	1
జనతా	1

ఇదిగో
అందుకోండి
ఘనమైన
పండుగ కానుక
అమ్మా
చేనేతలు

సమాచార, ప్రసారశాఖల మంత్రి శ్రీ ఎన్. కె. పి. సాల్వే న్యూఢిల్లీలో 9వ అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలకు జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న దృశ్యం. హిందీ సినీ నటి దీప్తి నావల్ కూడా ఈ చిత్రంలో వున్నారు.

ఐ. ఎం. ఎఫ్. ఋణం నుంచి రెండవ విడత రు 620 కోట్లు

న్యూఢిల్లీ, జనవరి 6:

భారతదేశం ప్రపంచ ద్రవ్యనిధి సంస్థ ఋణం నుంచి వచ్చే నెలలో రెండవ వాయిదాగా 60 కోట్ల డాలర్లు (సుమారు రు. 620 కోట్లు) తీసుకోగలదని తెలుస్తోంది.

ద్రవ్య నిధినుంచి భారతదేశం మొత్తం 500 కోట్ల డాలర్ల ఋణాన్ని తీసుకొంటోంది. భారత ఆర్థిక వ్యవస్థపై ద్రవ్యనిధి బృందం సమర్పించిన నివేదిక దృష్ట్యా, వచ్చేనెలలో రెండవ వాయిదా ఋణం లభిస్తోంది.

1982 ఆఖరునాటికి ప్రభుత్వానికి బాంకు ఋణాలు మొత్తం రు. 3810 కోట్లు, ఆ వ్యవధికి యీ ఋణాల మొత్తాన్ని రు. 4160 కోట్లుగా నిర్ణయించడంతో నిర్ణీత పరిమితికి మించకుండా ఋణం ఉంది. ఈ పరిమితిని మించగలదని పత్రికలలో వచ్చిన వార్తలను గురించి ప్రశ్నించగా, ఆ ప్రశ్న ఉదయించదని ఆర్థిక శాఖ ప్రధాన సలహాదారు డాక్టర్ విమల్ జలాన్ చెప్పారు.

కమ్యూనిటిహాలు నిర్మాణం: రోటరీ క్లబ్ ఆశయం

హిందూపురం, జనవరి 7:

1983-84 వ సంవత్సరానికి స్థానిక రోటరీ క్లబ్ నూతన పాలకవర్గ సభ్యులుగా రోటేరియన్లచే ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన సందర్భంగా క్లబ్ ఎదురుగా తలపెట్టబడిన కమ్యూనిటీ హాలు నిర్మాణాన్ని తమ హయాంలో సాధించునట్లు నూతనపాలకవర్గ సభ్యులు కృషిచేయాలని సీనియర్ రోటేరియన్లు సర్వశ్రీ కట్టా లక్ష్మీనారాయణయ్య, బి. సేతూరావు, కె. సుబ్రమణ్యం, దాసా వెంకటేశ్వర్లు ప్రభృతులు హితవుచెప్పారు.

క్లబ్ ప్రెసిడెంటు శ్రీ ఎస్. రంగస్వామి అధ్వర్యాన ఈ క్రిందివారు 1983-84 సంవత్సరానికి నూతన పాలక సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

అధ్యక్షుడు శ్రీ వి. సి. మహేంద్ర దొంతి, ఉపాధ్యక్షుడు శ్రీ కె. వెంకటాచలపతి, కార్యదర్శి శ్రీ దాసా రవీంద్రనాథ్, సంయుక్త కార్యదర్శి శ్రీ ఎం. కె. వెంకటేష్, కోశాధికారి పి. ప్రభాకరగుప్త (బార్టర్డ్ అకౌంటెంట్).

డైరెక్టర్లు: సర్వశ్రీ హెచ్. సుబ్బారావు, అమృతరెడ్డి (మేనేజరు సిండికేట్ బాంకుహిందూపురం) రామమోహన్

కాశీవిశ్వనాథుని ఆలయంలో బంగారు రేకుల అపహరణ

వారణాసి, జనవరి 7: విశ్వేశ్వరుని ఆలయంలో లింగప్రతిష్ఠపట్టంకు తాపడం చేసిన బంగారు రేకులను క్రితం రాత్రి దొంగిలించారు.

కాశీవిశ్వనాథుని ఆలయంలో విడిచే పూజారులు యిద్దరిలో ఒకరు ఈ దొంగతనం విషయం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

శివలింగార్చనకు వినియోగించే పెక్కు వెండి పాత్రలుకూడా కనరాదడం లేదు.

నష్టం ఏ మేరకు జరిగింది అంచనా వేయడం కష్టమని, ఆలయ పునర్నిర్మాణం జరిగినప్పుడు శతాబ్దాల క్రితం ఆ రేకులు తాపడం చేయడం జరిగిందని పోలీసులు చెప్పారు.

ఆలయ యాజమాన్యం సంగురు మహంతులు చూస్తున్నారు. పూజారులు మరో 22మంది సిబ్బంది ఆలయంలో పని చేస్తూ ఉంటారు.

అపహరింపబడిన బంగారు రేకుల విలువ కూడా, వాటిగు లక్షల మేరకు ఉంటుందని ఒక సీనియర్ మహంత్ చెప్పారు.

నిబంధనల మేరకు అయిదుగురు పూజారులు ఆలయంలో రాత్రి పూట ఉండాలి. అయితే చోరీ జరిగిన రాత్రి మాత్రం ఇద్దరే ఉన్నారు.

పుస్తకములు

పి. వి. బి. కె. సీరీస్

1) ఆంధ్రా, నాగార్జున, ఎస్. వి. యూనివర్శిటీల డిగ్రీ క్లాసులకు ఇంగ్లీష్ గైడ్స్ & టెస్ట్ పేపర్స్
2) ఇంటర్మీడియట్ అన్ని సబ్జెక్టులకూ గైడ్స్ & టెస్ట్ పేపర్స్
3) పెట్రిక్యులేషన్ ఇంగ్లీష్ గైడ్
4) బి. ఏ., బి. కాం.ఎం.ఎ.లకు ఇంగ్లీష్ గైడ్
5) బి. కాం. విద్యార్థులకు
   1. కాస్టింగ్ (కె. బి. కె)
   2. ఆడిటింగ్ (,,)
   3. ఎక్కౌంట్స్ పబ్లిక్ పేపర్స్ (శర్మ)
6) బి. ఏ. విద్యార్థులకు
   1. భారతదేశ ఆర్థిక సమస్యలు (రంగన్నాథాచారి)
   2. చరిత్ర (గిరిధరరావు)
7) గ్రామర్ సీరీస్

పబ్లిషర్స్
గోల్డెన్ పబ్లిషర్స్
గుడివాడ.

P. & T. Civil Division. Vijayawada

టెండరు నోటీసు

ఈ దిగువ తెలియపర్చిన పనులకు భారతరాష్ట్రపతి తరపున సీలువేసిన బిడ్డరు టెండర్లను, పి.ఆండ్ టి. సివిల్ విభాగము, సి.సి.డబ్ల్యు.డి., ఎం.యు.ఎస్., రైల్వేస్ మరియు రాష్ట్ర పి.డబ్ల్యు.డి.లో తగిన తరగతులలో గుర్తింపు పొంది, గత ఐదు సంవత్సరములలోనూ కనీసం రు. 8 లక్షలు అంతకుమించిన విలువ గల కనీసంరెండు భవననిర్మాణ పనులను సంతృప్తికరంగా పూర్తిచేసిన కంట్రాక్టర్ల నుండి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సి. ఆండ్ టి. సివిల్ డివిజన్, వెంకటేశ్వరపురం, విజయవాడ-10వారు కోరుతున్నారు. టెండర్లు ఇటీవలి ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్‌ను, పై శాఖలో తగిన తరగతులలో గుర్తింపుపొందిన కంట్రాక్టర్లుగా తగు నిదర్శనములను, భవన నిర్మాణము పనులలో అనుభవమును సూచిస్తూ ఆయా ఇన్‌చార్జి ఇంజనీరు ఒసగిన సర్టిఫికెట్లను దాఖలుపర్చిన వారికి టెండర్లు జారీ చేయబడును. టెండరు డాక్యుమెంట్లు జారీచేయుటకు, టెండర్లు స్వీకరించుటకు, తెరచుటకు గడువు లేది, సమయం ఈ క్రింద తెలియపర్చడమైనది.

పని పేరు:	పాలకొల్లు వద్ద హెడ్ పోస్టుఆఫీసు భవనం నిర్మాణం
1. పని అంచనా విలువ :	రు. 798935/-
2. పనిపూర్తి చేయవలసిన కాలం:	16 మాసములు
3. ఇ. ఎం. డి. :	రు. 15979/—
4. టెండరుఫారం వెల :	రు. 41—60 పై.
5. టెండర్లు జారీచేయుటకు చివర తేది సమయం :	20—1—83 సా. 3.00 గం.
6. టెండర్లు స్వీకరించు ఆఖరు తేది :	22—1—83 సా. 3.00 వరకు.
7. టెండర్లు తెరచు తేది :	22—1—83 సా. 3.30 గం.

దక్షిణ మధ్య రైల్వే
మెడికల్ డిపార్టుమెంటు
టెండరు నోటీసు

తేది 1-2-1983 నుండి 31-1-1984 వరకు ఒక సంవత్సర కాలంలో ఈ క్రింది వివరాల ప్రకారం దక్షిణ మధ్య రైల్వే హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్, లాలాగూడా నందు ఎక్స్‌రే ఫిల్మ్స్ సొల్యూషన్ కొనుగోలు చేయుటకై అర్హతగల స్థానిక కాంట్రాక్టర్ల నుండి సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి.

వెలకు సుమారు 50 శాతంగల అమ్మకమునకు అర్హతనుకు.

టెండర్ వివరాలు మరియు టెండరు ఫారము ఒకటికి రూ. 4/- (నాలుగు రూపాయలు మాత్రం) చెల్లించి (తిరిగి యివ్వబడదు) మెడికల్ స్టోరు కంట్రోలరు టెండెంట్ వారి కార్యాలయము, దక్షిణ మధ్య రైల్వే, లాలాగూడా నుండి తేది 21-1-1983 నాడు సా. 5 గం. వరకు ఆఫీసు పని వేళలో పొందవచ్చును.

టెండర్లు తేది 22-1-1983 నాడు మ. 1 గంట వరకు మెడికల్ స్టోరు కంట్రోలరు టెండెంట్, దక్షిణ మధ్య రైల్వే, లాలాగూడా వారిచే అందుకోబడి, అదే రోజున మ. 3 గం. లకు తెరవబడును.

మెడికల్ స్టోరు కంట్రోలరు టెండెంట్/లాలాగూడ.

PUB. 447/82-83

దక్షిణ మధ్య రైల్వే
టెండరు నోటీసు

ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకై ఈ దిగువ సంతకముదారునిచే సీలు వేసిన టెండర్లు తేది 21-1-1983 నాడు మ. 3-00 గంటల వరకు చేరునట్లు కోరబడుచున్నవి.

వరుస నెం.	పని వివరణ	సుమారు విలువ	చెల్లించవలసిన ధరావతు సొమ్ము
1)	మౌలాలి వద్దగల పెరియారియల్ ఆర్మీ II పని — ఆఫీసులు, స్టోరు ఏర్పాటు చేయుట మరియు 1105 మంది రైల్వే యింజనీర్లకు అనుబంధ వసతి ఏర్పాటు చేయుట.	రూ. 1,60,000	రూ. 4,500

బి) ప్రహరీ గోడ.
సి) రైల్వే వారి బాయిల్డ్ వైరుతో ఫెన్సింగు చేయుట.
డి) స్వంతంగల భవనమును ఆఫీసర్ల వసతి క్రింద మార్చుట.

టెండర్లు ఈ క్రింది సంతకందారుని కార్యాలయము నుండి పొందిన నిర్ణీత ఫారమునందే వుండవలెను. వీటికై టెండరు పేపరు సెట్టు ఒకటికి రూ. 30/- ల (అక్షరాలా ముప్పది రూపాయలు) చెల్లించి తేది 20-1-83 నాడు సా. 5 గం. వరకు స్వయంగాను, లేదా రూ. 40 (రూపాయలు నలుబది మాత్రం) లను పోస్టు ఆఫీసు ఆర్డరు ద్వారా సీనియర్ ఎస్. సి. రైల్వే సికింద్రాబాద్ లేదా డివిజనల్ క్యాషియర్ (పే) ఎస్. సి. రైల్వే, సికింద్రాబాద్, విజయవాడ, గుంటూరు, మరియు గుంతకల్ వారికి లేదా దక్షిణ మధ్య రైల్వే మీద గల ఏదేని స్టేషన్ మాస్టరునకు చెల్లించి పొందిన నగదు రసీదును టెండరు ఫారముల జారీ నిమిత్తం పంపు అభ్యర్థనకు జతపర్చి పంపితే తేది 13-1-1983 వరకు పోస్టు ద్వారాను పొందవచ్చును. ఈ కార్యాలయమునకు నేరుగా వచ్చే అభ్యర్థనలు అంగీకరించబడవు. ఈ సొమ్ము తిరిగి యివ్వబడదు.

టెండర్లు 21-1-1983 నాడు సా. 4 గంటలకు తెరువబడును.

(సం) పి. నూకరాజు
డివిజనల్ ఇంజనీరు (కన్‌స్ట్రక్షన్)-II
దక్షిణ మధ్య రైల్వే,
సికింద్రాబాద్-500371.

PUB 443/82-83

బలహీన వర్గాలకు ఇళ్ళ నిర్మాణం పట్ల ఎక్కువ శ్రద్ధ చూపాలని రాష్ట్రాలకు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జనవరి 7:

కొత్త 20 అంశాల కార్యక్రమంలో ఒకటైన ఆర్థికంగా బలహీన వర్గాల వారికి ఇళ్ల నిర్మాణం పట్ల ఎక్కువ శ్రద్ధ చూపాలని కేంద్ర గృహ నిర్మాణ శాఖ రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది.

6వ పంచవర్ష ప్రణాళిక కాలంలో ఆర్థికంగా బలహీన వర్గాలకు ఇళ్ల నిర్మాణానికై రు. 485 కోట్లు ఖర్చు చేయాలని సంకల్పించారు.

రాష్ట్రాల వారిగా ఈ గృహ నిర్మాణ కార్యక్రమం లక్ష్యాలు నెరవేర్చడంలో ఒకే విధంగా లేవని, అదే మాదిరిగా హడ్కో నిధుల వినియోగంలోకూడా అన్ని రాష్ట్రాలలో ఒకే విధంగా లేదనిమంత్రిత్వ శాఖ జరిపిన సమీక్షలో వెల్లడయినది.

గత ఏడాది 10,17700 ఇళ్ల స్థలాలు పంచి పెట్టారని, 6,02,700 కుటుంబాలకు ఇళ్లు నిర్మించాలని లక్ష్యం కాగా, పెట్టిన ఐదు మాసాంతానికి 2,60 418 ఇళ్ల స్థలాలు పంచిపెట్టడం,, 1,69 822కుటుంబాలకు ఇళ్లు నిర్మించడం జరిగింది. అందు వల్ల ఆర్థికంగా బలహీన వర్గాలకు ఇళ్ల నిర్మాణ కార్యక్రమం అమలు పరచేందుకు గట్టి చర్యలు తీసుకోవాలని మంత్రిత్వశాఖ అభిప్రాయపడింది.

కొత్త తెలుగు నాటక రచనలకు ఆహ్వానము

హైదరాబాదు, జనవరి 7

సాంఘిక ప్రయోజనము, ప్రదర్శన సౌలభ్యం గల తెలుగు నాటక రచనలను ప్రోత్సహించుటకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ సాంస్కృతిక వ్యవహారాల శాఖ, (1) కులమత సామరస్యము (2) సమ సమాజ నిర్మాణం, (3) వరకట్న దురాచార అంశములపై నాటక రచనలను ఆహ్వానిస్తోంది.

మూడు అంశములలో ఉత్తమ రచన ఒక్కొక్కదానికి రూ. 5000 లు బహుమతి ఇస్తారు. రచనలు తెలుగు భాషలో, తెలుగునిసం ప్రతిబింబించేవిగా ఉండి, అనువాద అనుసరణలు గాక, సొంత రచనలై, నాటక ప్రదర్శన కాలం 2న్నర గంటలకు మించకుండా, 2 గంటలకు తగ్గకుండా, బొత్సాహక నాటక సమాజములు వీరివిగా ప్రదర్శించుటకు వీలుగా ఉండాలి. రచయితలు తమ పేర్లు గాక, కలం పేర్లు గాక వారవ్రతి మీద వ్రాయక పేరే కాగితం మీద కలం పేరుతోపాటు అసలు పేరు, చిరునామా వ్రాయాలి. కవరు మీద "కొత్త నాటక రచనల ప్రోత్సాహ పథకం" అని వ్రాసి కె. ఇ. సోమయాజులు, పంచాంగకులు, సాంస్కృతిక వ్యవహారాల శాఖ, రవీంద్రభారతి, హైదరాబాద్-4, చిరునామాకు మార్చి 11 వ తేదీలోగా పంపాలి. తర్వాత అందినవి స్వీకరించబడవు.

నేరస్థులకు ఆశ్రయం నిరోధంపై త్వరలో అఖిలపక్ష సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 7: దేశమంతటా ప్రార్థనామందిరాలలో నేరస్తులను పెంచి పోషించడానికి వ్యవస్థ చెప్పడం గురించి ఒక సర్వాభిప్రాయాన్ని సాధించడానికి అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కేంద్రం సంకల్పించింది.

హోంమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నిన్న ఇక్కడ ప్రతిపక్ష నాయకుల సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సమావేశాన్ని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ఏర్పాటు చేశారు.

నేరస్తులను పోషించే పద్ధతిని నివారించేందుకు ఇదివరకే ఒక చట్టం తీసుకున్నదని కొందరు ప్రతిపక్ష నాయకులు చెప్పారు. అయితే ప్రార్థనా మందిరాలను నేరస్తులకు నిలయాలుగా చేయడాన్ని నివారించేందుకు ప్రజలలో తగు అభిప్రాయాన్ని కలుగజేయడంలో అఖిలపక్ష సమావేశం తప్పకుండా దోహదకారి కాగలదని శ్రీ నరసింహారావు వివరించారు.

పంజాబ్ సమస్యకు ముఖ్యంగా ప్రాదేశిక వివాదాలకు ప్రజాస్వామ్య సిద్ధాంతాల ప్రాతిపదికగా పరిష్కారాన్ని కనుగొనడం ఏమాత్రం కాలయాపన చేయవలదని సి.పి.ఎం. నాయకుడు శ్రీ హరికిష్ణన్ సింగ్ సుర్జీత్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ప్రధానికి దూత ద్వారా చెన్నారెడ్డి సందేశం

న్యూఢిల్లీ, జనవరి 7:

పంజాబ్ గవర్నరు శ్రీ చెన్నారెడ్డి కార్యదర్శి శ్రీ ఎస్. కె. సింహ ఒక ప్రత్యేక సందేశంతో ఇక్కడ దక్షిణ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీని ఆయన అందజేసినట్లు తెలిసింది. ఒకటి ప్రధానమంత్రి సెక్రటేరియట్‌వద్ద మరొకటి రాష్ట్రపతిభవన్‌వద్ద అందజేశారు.

పంజాబ్ రాజభవన్ వర్గాల వారు ఈ వార్తను ధృవపరచనూలేదు, ఖండించనూలేదు. విలేఖరులు గవర్నరును కలుసుకోవాలని ఎంతో ప్రయత్నించారు. కాని ఆయనకు "తీరిక లేదని" ముందుగానే కొన్ని కార్యక్రమాలు నిర్ణయించుకుని వున్నారని అధికారులు చెప్పారు.

రాజీనామా నిర్ణయాన్ని శ్రీ చెన్నారెడ్డి ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికలకు ముందే తీసుకున్నారని రాజ్‌భవన్ వర్గాల వారు తెలిపారు. అయితే పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ దర్బారాసింగ్ ఈ వార్తను ధృవపరచలేదు. నిరాకరించనూలేదు. ఒక ప్రత్యేక దూత ద్వారా శ్రీ రెడ్డి ఇలాంటి సందేశాలను ఢిల్లీకి పంపించారని శ్రీ సింగ్ పత్రికా విలేకరులకు అంగీకరించారు.

90 ఏండ్ల వృద్ధుని ఓటు

హైదరాబాద్, జనవరి 7:

నగరి నియోజకవర్గం కొత్త పాడు గ్రామంలో 90 ఏండ్ల వృద్ధుడు తన ఓటు హక్కు వినియోగించుకున్నాడు. చేవెళ్ల నియోజక వర్గంలో 12 మంది అండులు ఓటు వేశారు.

విద్యాసంస్థలలో స్టాంపుల క్లబ్‌లు: రాష్ట్రపతి సూచన

న్యూఢిల్లీ, జనవరి 7: తపాలా బిళ్లల సేకరణ పట్ల మరింతగా అభిలాషను పెంపొందించటానికి పాఠశాలలు, కళాశాలల్లో స్టాంపు క్లబ్బులను ఏర్పాటు చేయాలని రాష్ట్రపతి శ్రీ జైల్ సింగ్ సూచించారు.

4వ భారత జాతీయ స్టాంపుల ప్రదర్శనలో విజేతలకు రాష్ట్రపతి నిన్న ఇక్కడ బహుమతి ప్రదానం చేశారు. ఈ ప్రదర్శనకు కమ్యూనికేషన్ల శాఖ భారత తపాలా బిళ్లల సేకరణ కాంగ్రెస్ ఏర్పాటు చేశాయి.

తంతి- తపాలా శాఖవారు ఒక ఉద్యమంగా తపాలా బిళ్లల సేకరణను దేశం అంతటా ప్రోత్సహించాలని శ్రీ జైల్ సింగ్ సూచించారు.

తపాలా బిళ్లల సేకరణ ప్రయోజనాలను గురించి ఉపాధ్యాయులకు తెలియ చెప్పటం అవసరమని ఆయన అన్నారు.

స్టాంపుల ముద్రణలో దేశం సాధించిన ప్రగతిని ఆయన వివరించారు మన జాతి, సంస్కృతి, వైభవం వీటిలో దర్శన మిస్తుందని రాష్ట్రపతి చెప్పారు.

ఈ ప్రదర్శనలో ఎంతో మంది ఉత్సాహముతో పాల్గొన్నారనీ, తపాలా బిళ్లల సేకరణ పట్ల పెరుగుతున్న అభిలాషకు ఇది నిదర్శనమనీ కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ పి. వి. శర్మ పేర్కొన్నారు. ఈ ప్రదర్శనలో విజేతలైన వారిని పాల్గొన్న వారిని ఆయన అభినందించారు

స్వాతంత్ర్యం పూర్వంనాటి స్టాంపులు సేకరించిన శ్రీ ఎం. ఆర్. మనేరికి ఛాంపియన్ షిప్ ట్రోఫీ లభించింది.

మహబూబాబాదులో 5 వేల రజకుల ఊరేగింపు

మహబూబాబాద్, జనవరి 7:

వరంగల్ జిల్లా మహబూబాబాద్ తాలూకాలో ఆర్. టి. సి. బస్‌స్టాండ్ నుండి ఆర్. డి. ఓ. ఆఫీసువరకు రజకులు 5 వేలమంది ఊరేగింపుగా వెళ్ళి ఆర్. డి. ఓ, కె. తహశీల్‌దార్‌కి తమ కోర్కెల వినతిపత్రం సమర్పించారు. ఈ ఊరేగింపునకు మున్సిపల్ కౌన్సిలర్ అం. ప్ర. రజక అభివృద్ధి సంస్థ ప్రధాన కార్యదర్శిఅయిన శ్రీ బస్వరాజు నారయ్య నాయకత్వం వహించినారు. తాలూకా రజక అభివృద్ధిసంస్థ చైర్మన్ శ్రీ దుర్గి గోపాల్, వైస్‌చైర్మన్ శ్రీ వి. వెంక టాచారులు ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ కె. వెంకటేశ్వర్లు శ్రీయుతులు దుర్గి రాములు, దుర్గి పుల్లయ్య, సోమయ్య ప్రభృతులు పాల్గొన్నారు. ఉత్తర హిందూస్తాన్‌లోలాగా మన రాష్ట్రంలో కూడా రజకులను షెడ్యూల్డుకులాల జాబితాలో చేర్చాలని, ఋణాలు ఇప్పించాలని వారికి అవసరమైన పరికరాలను సబ్సిడీలేకుండా సరఫరాచేయాలని, ప్రతి గ్రామంలోను దాకలేఖులు ఏర్పాటుచేయాలని తమ పిల్లలకు హాస్టల్‌వసతి కల్పించాలనీ రజకులకు ఇళ్ల స్థలాలు, ఇళ్ళ కాలనీలు నిర్మించిఇవ్వాలని వారు వినతిపత్రంలో కోరారు. రాజకీయాలలో తమకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని తమ సమస్యలకి ప్రభుత్వం తగిన చేసిన ఉత్తర్వులను వెంటనే అమలు చేయాలనికూడా వారు అందులో అర్థించారు.

ఆర్. డి. ఓ. శ్రీ కె. రామమూర్తి, తహశీల్‌దార్ యం. పి. వహీద్ వారి కోరికలు ఆమోదించి ప్రభుత్వదృష్టికి తీసుకుంటామని వారికి హామీ ఇచ్చినారు.

బాపట్లలో రిగ్గింగ్: కోన ఆరోపణ

గుంటూరు, జనవరి 7: బాపట్ల నియోజకవర్గంలో పోలింగ్‌లో రిగ్గింగ్ పెద్ద ఎత్తున జరిగినట్లు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీ కోన ప్రభాకరరావు ఆరోపించారు. రిగ్గింగ్ చేయటంలో సిద్ధహస్తులైన టి.డి.పి., మార్క్సిస్టు డొంగబోట్లను చాలా ఎక్కువగా వేశారని ఆయన బాపట్లలో విలేఖర్లతో మాట్లాడుతూచెప్పారు. శ్రీ కోన బాపట్ల నుండి పోటీలో వున్నారు. పోలింగ్ నాడు పోలీస్ బందోబస్తు సరిగా చేయలేదనీ, పోలింగ్ కేంద్రానికి ఒక కానిస్టేబుల్ చొప్పున కూడా లేకపోవటంతో పోలింగ్ సక్రమంగా జరిగే అవకాశం లేకపోయిందని ఆయన అన్నారు. పోలింగ్, రాష్ట్రం అంతటా ఒక రోజున గాకుండా రెండు, మూడు రోజులలో జరిగినట్లయితే భద్రతా ఏర్పాట్లు సక్రమంగా జరిగే అవకాశం ఉంటుందని అన్నారు. 1978 లో ఉన్నంత జనరాష్ట్రపతి జనం వస్తున్నారు తెలుగు దేశానికి లేదనీ, అయితే గ్రామాలలోని ముఠా తగాదాల కారణంగా కాంగ్రెస్ గట్టి పోటీని ఎదుర్కొనవలసి వచ్చిందని ఆయన అన్నారు. చాలా కాలంగా తమను వ్యతిరేకిస్తున్న కాపు వర్గం యీ ఎన్నికలలో కూడాతమను వ్యతిరేకించిట్లు ఆరోపించారు. రోజు రోజుకూ ఎన్నికలు అత్యంతంగాతయారవుతున్నవనీ, ఎన్నికల పరిణామాలు ప్రభుత్వం ఏర్పాటు చేయటంలో ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబించడం లేదనీ, ఆవేదన వెలిబుచ్చారు. విధానాలకు గాకుండా ధనం, కులములకు ప్రాధాన్యం కలుగుతున్నట్లు చెప్పారు. నేటి ఎన్నికలు ధనవంతుల "హాబీ"గా తయారైనట్లు శ్రీ కోన అన్నారు.

ఈ ఎన్నికలలో కాంగ్రెసు తిరిగి ప్రభుత్వం ఏర్పాటు చేయగలదని ప్రగాఢ విశ్వాసం వెలిబుచ్చారు.

శాంతినగర్‌లో వోట్ల వేటగాని తెలివి

బెంగుళూరు, జనవరి 7: వోటర్లను ఆకర్షించేందుకు ఎన్నికల్లో అభ్యర్థులు అనుసరించే మార్గాలు పెక్కుటిలు, చాలా విధాలుగా కూడా అవి వుంటాయి.

బెంగుళూరులో ఎలెక్ట్రానిక్ వోటింగ్ యంత్రం వలన ఎప్పటిదో కొత్త రకం అవకాశాన్ని ఒక అభ్యర్థి మంచి ప్రయోజనం పొందటానికి వినియోగించిన తీరు విశిష్టంగా కనపడక మానదు.

ఈ కొత్త రకం వోటింగ్ పద్ధతిలో మామూలు కంటె ఎక్కువ మందివోటర్లు వోటు చేసేందుకు కుతూహల పడతారని ఆ ఎలెక్ట్రానిక్ పద్ధతి వోటింగ్ ప్రవేశపెట్టిన శాంతినగర్ నియోజక వర్గంలోని జనతా పార్టీ అభ్యర్థి శ్రీ పి. డి. గోవిందరాజు గ్రహించి ఆ యంత్రాన్ని ఎలా ఉపయోగించవలసి వుంటుందో, కరపత్రాలలో అచ్చు వేసి పోలింగ్ కేంద్రం వద్ద తన మద్దతుదార్లచే పంపిణీ చేయించారు. ఆ యంత్ర పాధవలోఆయన వరుస క్రమం సంఖ్య 4. ఆయన సంఖ్యను, ఎన్నికల గుర్తును సరిపోయిన బటన్‌పై వేలుతో నొక్కుతున్నట్లుగా ఆ యంత్ర సాధనం బొమ్మను కరపత్రంలో అచ్చు వేయించారు. కరపత్రం వెనుకభాగంలో "ఎలెక్ట్రానిక్ బటన్" 4 ను నొక్కవలసినదని వోటర్లకు అభ్యర్థన వాక్యాలను ముద్రించారు.

హిందూపురంలో 70 శాతం వోట్ల పోలింగ్

హిందూపురం, జనవరి 7:

హిందూపురం నియోజకవర్గంలో 70 శాతం పైగా వోట్లు పోలయ్యాయి. యువకులు, మహిళలు, పురుషులు ఉత్సాహంతో పండుగ జరుపుకుంటున్నట్లుగా పోలింగ్‌బూత్‌లకు వచ్చి తమ వోటు హక్కు వినియోగించుకున్నారు. (కం)

UPSC Advt No. 2

Applications on prescribed form are invited by 7 February, '83 (21 February, '83 for applicants from abroad and for those in the Andaman & Nicobar Islands, Lakshadweep, States/Union Territories in the North-Eastern region, Ladakh Division of J&K State, Sikkim, Lahaul & Spiti Distt. of Himachal Pradesh). Pay scale and upper age limits immediately follow the name of the post.

MINISTRY OF AGRICULTURE

1. One Deputy Dir, Exploratory Fisheries Project, Bombay—Rs. 1100-1600. 45 yrs. Not relaxable for Govt. servants. EQ : (i) Master's deg in Zoology or Marine Biology or Oceanography or Chemistry. (ii) About 7 yrs exp in Marine Fisheries of which 2 yrs must be practical exp in Sea Fishing. (iii) Admin exp in a respons position.

2. Two Field Offcrs, D'te of Agril Aviation—Rs. 550-900. 35 yrs. EQ : (i) Matric Certificate or eqv. (ii) Commercial Pilot's licence issued by the D'te Genl of Civil Aviation. (iii) Knowledge of Hindi and regional language as (Bengali—1 post; Assamese—1 post).

3. One Tech Offcr (Rice Mills), Food Deptt—Rs. 550-900. 30 yrs. EQ : Deg in Mech/Elect/Chemical/Agril Engg or Food Tech or eqv.

MINISTRY OF DEFENCE

4. Two Scientists 'C', Electronics & Radar Dev Establishment, Bangalore, R & D Orgn—Rs. 1100-1600. 30 yrs. EQ : (i) At least 2nd Class Bachelor's deg in Electronics/Telecommunication/Communication Engg or eqv. (ii) 4 yrs exp in design and dev of microwave antennas or feeds and in the design or radar or low side lobe like reflector antennas.

5. One Scientist 'C', Electronics & Radar Dev Establishment, Bangalore, R & D Orgn—Rs. 1100-1600. 30 yrs. EQ : (i) At least 2nd Class Bachelor's deg in Telecommunication/Mech Engg or eqv. (ii) 4 yrs exp in any of the following in quality control or evaluation of electronics systems, sub-systems or components.

6. Two Scientists 'C', Electronics & Radar Dev Establishment, Bangalore, R & D Orgn—Rs. 1100-1600. 30 yrs. EQ : (i) At least 2nd Class Bachelor's deg in Electronics/Telecommunication/Computer Engg or eqv. (ii) 4 yrs exp in computer system software like design of operating systems, compilers from higher level languages particularly PASCAL.

7. Two Scientists 'C', Electronics & Radar Dev Establishment, Bangalore, R & D Orgn—Rs. 1100-1600. 30 yrs. EQ : (i) At least 2nd Class Bachelor's deg in Electronics/Telecommunication/Computer Engg or eqv. (ii) 4 yrs exp in design and dev of microwave sub-systems or hardware and measurement of high performance signal sources, low noise RF amplifiers etc. as applicable to high performance radar or communication systems.

MINISTRY OF EDUCATION AND CULTURE

8. One Dir, National Library, Calcutta. The tenure of office shall be for a period of 5 yrs or till the person selected attains the age of 65 yrs, whichever is earlier, provided that where a serving officer is appointed as the Director, he shall be on deputation until he attains the age of superannuation and thereafter he shall be on re-employment terms—Rs. 2500-3000. Preferably below 58 yrs. Not relaxable for Govt. servants. EQ : (i) Master's deg in a major discipline or eqv in Humanities, Social Sciences, Natural Sciences or Library Science. (ii) Must be a distinguished scholar with national recognition and high standard of published works to his credit.

MINISTRY OF INDUSTRY

9. One Small Industry Promotion Officer (Civil Engg), Small Industries Dev Orgn—Rs. 550-900. 30 yrs. EQ : (i) Deg/Dip in Civil Engg or eqv. (ii) In the case of dip holders, practical exp for about 3 yrs in planning, estimating and supervision of construction work is required.

MINISTRY OF RURAL DEVELOPMENT

10. Two Marketing Offcrs (Group-I), D'te of Marketing and Inspection—Rs. 650-1200. 35 yrs. EQ : (i) M.Sc. deg in Agri/Agril Economics or Master's deg in Economics or Commerce or eqv. (ii) About 2 yrs exp in the field of agril marketing incl cooperative marketing.

ARCHAEOLOGICAL SURVEY OF INDIA

11. Two Dy. Supdts Archaeological Engineers—Rs. 700-1300. 35 yrs. EQ : (i) A deg in Civil Engg or in Architecture or eqv. (ii) 3 yrs exp in actual execution of civil works incl maintenance of buildings under Govt. or Semi-Govt. Deptt or in a well established private firm.

MUNICIPAL CORPORATION OF DELHI

12. One Cardiologist—Rs. 1100-1800 plus N.P.A., C.C.A., D.A. & H.R.A. at rates applicable in Govt. Deptts. 45 yrs. Relaxable for MCD employees also. EQ : (i) A recog medical qual. (ii) D.M. (Cardiology) M.D./M.R.C.P. in Medicine with 2 yrs special trg in a Deptt of Cardiology. (iii) 3 yrs work in a respons position connected with speciality in case of post-grad deg holders and 5 yrs work in a respons position connected with speciality in case of post-grad dip holders.

GOVT OF GOA, DAMAN & DIU

13. One Asstt Prof (Training), College of Engg, Goa, Farmagudi—Rs. 1100-1600. 40 yrs. Relaxable for Govt. servants upto 5 yrs. EQ : (i) deg in Engg or eqv. (ii) 7 yrs exp in professional/res/teaching work.

UNION TERRITORY OF LAKSHADWEEP

14. Two Jr Lecturers in English, JN College, Kavaratti—Rs. 550-9 35 yrs. EQ : 1st or 2nd Class Maste deg in English or eqv.

- For application forms, write to Secretary, UPSC, New Delhi-110011 with unstamped self-addressed envelope (23×10 cms) indicating name of post Advt. No. & item No. or obtain it from UPSC counter on working days/ University Employment Bureaux/State Public Service Commissions/Union Territories Administration at Port Blair, Aizawl, Pondicherry, Panaji, Itanagar & Asstt Employment Officer, Kavaratti/

శాసన సభకు ఎన్నికయిన కొందరు అభ్యర్థులు

కొడుమూరు

మంత్రి శ్రీ దామోదరం మునుస్వామి నెగ్గారు.
మొత్తం వోట్లు 94486
పోలయిన వోట్లు 68700
శ్రీ డి. మునుస్వామి (ఇం. కాం) 38869 శ్రీ ఎం. శిరామణి (తె.దే) 30579

కనుమలాపూర్

కాంగ్రెసు (ఐ) అభ్యర్థి శ్రీ ఎం. రామచంద్రారెడ్డి విజయం సాధించారు.
మొత్తం వోట్లు 112110
పోలయిన వోట్లు 13413
శ్రీ ఇందుర్తి వెంకటరావు (ఇండి) 93 శ్రీ పి. జనార్దనరెడ్డి (లోక్‌దళ్) 29,955 శ్రీ బి. దామోదర్ (తె.దే) 16,653 శ్రీ ఎం. రామచంద్రారెడ్డి ఇం.కాం 30,179.

ఎల్లవరం

నల్లవరం(ఎస్.టి)లో తె.దే. అభ్యర్థి శ్రీ జోగారావు చిన్నం ఎన్నికయ్యారు.
మొత్తం ఓట్లు 85556 పోలయినవి 43527
జోగారావు చిన్నం (తె. దే.) 17605
గొర్రెం ప్రకాశరావు-ఇం. కాం. 12312
పి. చ ఉబ్బాయి-ఇం- 5581 కె. బాపన్న దొర-ఇం-3254 కే.పి. రాజు-ఇం-3348

దోర్నకల్

దోర్నకల్‌లో ఇం. కాం. అభ్యర్థి శ్రీ రామసహాయం సురేందర్ రెడ్డి నెగ్గారు. మొత్తం ఓట్లు 84860, పోలయినవి 69244. ఆర్ సురేందర్ రెడ్డి-ఇం. కాం. 51018, జె జితేందర్ రెడ్డి తె.దే. 16790.

సాలూరు (ఎస్.టి.)

తెలుగుదేశం అభ్యర్థి బోయిన రాజయ్య నెగ్గారు.
మొత్తం వోట్లు: 86088
పోలయినవి: 54835
దుక్క అప్పన్న (ఇం.కాం) 16 560
బోయిన రాజయ్య (తె. దే) 32654
పి. పెంటయ్య (సి.పి.ఐ) 4209.

సి.కేకిల మార్క్సిస్టు అభ్యర్థి సర్రా రామచంద్ర రెడ్డి.

కొత్తూరు (ఎస్. టి.)

తెలుగుదేశం అభ్యర్థి ఎస్. గోపాలరావు నెగ్గారు.
మొత్తం వోట్లు: 93135
పోలయినవి: 61344
ఎస్. గోపాలరావు (తె. దే) 31853
పి. లక్ష్మీనారాయణ (సి.పి.ఐ) 6575
పి. నరసింహారావు (ఇం. కాం) 21311

కోడూరు

తెలుగుదేశం అభ్యర్థి ఎస. శ్రీనివాసులు నెగ్గారు.
మొత్తం వోట్లు: 105528
పోలయినవి: 72774
ఎస్. వెంకటసుబ్బయ్య (ఇండి) 39 పి. సుబ్బన్న (ఇండి) 106 ఎం. సుబ్బనరసింహులు (ఇండి) 98 ఎం. సుబ్బరామయ్య (ఇండి)96 ఎం శుంకలమ్మ (ఇండి) 268 ఇ. వీరయ్య (ఇండి) 448 ఎస్. శ్రీనివాసులు (తె. దే) 40889 జి. శ్రీరాములు (ఇం. కాం) 21660 కె. సుబ్బన్న (సి. పి. ఐ.) 3130

ఖమ్మం

సి.పి.ఎం అభ్యర్థి శ్రీ మంచికంటిరామకృష్ణరావు నెగ్గారు. మొత్తం వోట్లు: 119738 పోలయినవోట్లు: 88741
కె. అనంతరెడ్డి (ఇం. కాం.) 29321
జి. నారాయణ (తెదే) 19101 ఎం. రామకృష్ణరావు (సి పి ఎం) 37771
ఎస్. చిరంజీవి 658

అనపర్తి

తెలుగుదేశం అభ్యర్థి శ్రీ నల్లమిల్లి మూలారెడ్డి గెలుపొందారు.
మొత్తం వోట్లు 93648, పోలయిన వోట్లు 71559, శ్రీ మూలారెడ్డి (తె.దే) 41655, పి. అంకిరెడ్డి (ఇం. కాం) 22911, శ్రీ చుక్కాల పీరాస్వామి 795

జడ్చర్ల

తెలుగుదేశం అభ్యర్థి శ్రీ ఎం. కృష్ణారెడ్డి నెగ్గారు.
మొత్తం వోట్లు 99104, పోలయిన వోట్లు 63390. శ్రీ ఎం. కృష్ణారెడ్డి (తె.దే) 31808. శ్రీ ఎం. నరసన్న (ఇం.కాం) 25985, శ్రీ బహీదుద్దీన్ (ఇం) 1508 శ్రీ మల్లుమూనిరెడ్డి (లోక్‌దళ్) 1098.

శ్రీకాకుళం

తెలుగుదేశం అభ్యర్థి శ్రీ తంగి సత్యనారాయణ నెగ్గారు
మొత్తం ఓట్లు 107107 పోలయిన ఓట్లు 73943. తంగి సత్యనారాయణ (తె.దే.) 49100, గుండా అప్పల సూర్యనారాయణ (ఇండి) 10114, సి. శ్యామలరావు (ఇం. కాం.) 11821 పి. ప్రభాకరరెడ్డి(ఇండి) 652, ఎం. సూర్యనారాయణ (ఇండి)451 ఆర్. రామారావు(కాం-ఎస్) 363,

ఆలూరు

ఆలూరు (ఎస్. సి.) లో తె. దే. అభ్యర్థి శ్రీ కె. బసప్ప ఎన్నికయ్యారు.
మొత్తం ఓట్లు: 88133
పోలయినవి — 48728
కె. బసప్ప-తె.దే. 23218 ఎర్రన్న-ఇం. కాం. 2242, ఎ. జి. కృష్ణప్ప ఇం-756 వడ్డు రాములు ఇం-672 ఎస్. రంగప్ప-ఇం-219 సీలాదు-కాం తె. 135.

బోధన్

బోధన్‌లో తె.దే అభ్యర్థి కీడి.సాంబశివరావు చౌదరి నెగ్గారు.
మొత్తం ఓట్లు — 91811
పోలయినవి — 65258
డి. ఎస్. చౌదరి తె. దే. — 20257
జి.సంధ్యా-ఇం. కాం. 17192 ఎం. నారాయణరెడ్డి ఇం-18618 కె. మొయినుద్దీన్ ఇం-4624 బి. శంకరరావు- ఇం-577 ఎం. రాజప్పన్- (బి. జె. పి.) 1684 గంగయ్య ఇం-507.

ఇచ్చాపురం

తెలుగుదేశం అభ్యర్థి శ్రీ మండవ వెంకట కృష్ణారావు గెలుపొందారు.
మొత్తం వోట్లు 85682
పోలయిన వోట్లు 60835
శ్రీ బి. కృష్ణమూర్తి (లోక్‌దళ్)7973
శ్రీ పి. కృష్ణమూర్తిరెడ్డి (బిజెపి.) 2052
బి. చంద్రమణి (ఇండి) 1656.
శ్రీ మండవవెంకటకృష్ణారావు తె. దే 28168
శ్రీ ఎం. రామారావు (ఇండి) 545
శ్రీ ఎల్. సుందరరావు(ఇం.కాం.)19062

ఆచంట

తెలుగుదేశం అభ్యర్థి శ్రీ కోట భాస్కరరావు నెగ్గారు.
మొత్తం వోట్లు: 99172
పోలయినవి: 71978
ఇ. రామారావు (సి. పి. ఎం) 7611
కోట ధనరాజు (ఇం. కాం) 17264
కోట భాస్కరరావు (తె. దే) 45,681
డి. సుబ్బారావు (ఇండి) 260 పి, రామస్వామి (కాం.ఎస్) 225,

బొబ్బిలి

తెలుగుదేశం అభ్యర్థి పంబంగి వెంకట చిన అప్పలనాయుడు గెలుపొందారు.
మొత్తం ఓట్లు: 88 409
పోలయిన ఓట్లు: 68,829
పి. కృష్ణమూర్తినాయుడు (ఇం. కాం) 23,660 కె. గౌరీ శంకర రాజు (ఇం) 2197 బి. రాములు (ఇం) 107 పంబంగి వెంకట చిన అప్పలనాయుడు (తె.దే) 40.610

మెదారం (ఎస్.సి)

తెలుగుదేశం అభ్యర్థి మతంగి నరసయ్య గెలిపించారు
మొత్తం ఓట్లు 139422
పోలయినవి 77,186
జి. ఈశ్వర్(ఇంకాం) 19803 పై. గట్టయ్య (సి.పి.ఐ)9414 జి. నరసయ్య (ఇం) 1581 పి. రాజలింగయ్య (ఇం) జి. పీరయ్య (ఇం) 7274 మతంగి నరసయ్య (తె.దే) 34411

కమలాపురం

తెలుగుదేశం అభ్యర్థి వడ్డమాని వెంకటరెడ్డి గెలిచారు.
మొత్తం వోట్లు 10,5508, పోలయినవి 79 257, పై. నారాయణరెడ్డి (ఇం) 954, బి. చినవెంకటరెడ్డి (కాం. ఎస్) 829. వడ్డమాని వెంకటరెడ్డి (తె.దే) 41218, వెంకటమైసూరారెడ్డి (ఇం.కాం) 39.123.

కొవ్వూరు

తెలుగుదేశం అభ్యర్థి పెండ్యాల వెంకట కృష్ణారావు గెలిచారు.
మొత్తం వోట్లు 114616, పోలయినవి 84672, కె. సత్యనారాయణ (కాం ఐ) 1046, సిహెచ్. సుబ్బారావు (బి.జె.పి.) 1164. టి. కృపీవరరావు (ఇ) 479, శ్రీమతి టి. శ్రీరామలక్ష్మి (ఇ.పా) 2809, పి. శాలయ్య (ఇం) 238, పెండ్యాల వెంకటకృష్ణారావు (తె.దే) 65893. పి. కృష్ణ రంగారావు (ఇం) 171, పి. సత్యనారాయణ (ఇం) 94, ఎం. బ్రహ్మానందం (ఇం) 194 మస్తీ అబ్దుల్ అజీజ్ (ఇం.కాం) 10 983

కూచినపూడి

తెలుగుదేశం అభ్యర్థి శ్రీ మోపిదేవి నాగభూషణం గెలిచారు. మొత్తంఓట్లు 89934 పోలయినవి 62697. యడిరపల్లి మనూర్ (ఇం) 1461 కేసనరామస్వామి (ఇం కాం) 19964 కె. సత్యనారాయణ (ఇం) 334 జి. కృష్ణారావు (ఇం) 455 ఎం. వెంకటనరసింహారావు (ఇం) 251 ఎం. పోలరాజు (కాంఐ) 746 ఎం. శ్రీరాములు (ఇం) 1492 మోపిదేవి నాగభూషణం (తెదే) 33936 ఇ. సుబ్బారావు (లోక్‌దళ్) 3689

మెట్‌పల్లి ఇం. కాం. అభ్యర్థి వి. వెంకటేశ్వరరావు.

నంద్యాల తెలుగు దేశం అభ్యర్థి యం. సంజీవ రెడ్డి.

ఆదోని తెలుగు దేశం అభ్యర్థి యస్. ప్రకాశ్ జైన్.



నందికొట్కూరు ఇండిపెండెంట్ అభ్యర్థి బి. శేషశయన రెడ్డి.



నల్లగొండ ఇండిపెండెంట్ అభ్యర్థి గుత్తా మోహన్ రెడ్డి.

కోవెలకుంట్ల తెలుగు దేశం అభ్యర్థి బి నరసింహా రెడ్డి.

సిద్దిపేట ఇం కాం. అభ్యర్థి మదన్ మోహన్.

సికింద్రాబాద్ తెలుగుదేశం అభ్యర్థి మేదినేని కిషన్‌రావు.

తాండూరు ఇం కాం. అభ్యర్థి మాణిక్ రావు.

జనగామ తెలుగు దేశం అభ్యర్థి రొండ్ల లక్ష్మి రెడ్డి.

చొప్పదండి ఇం.కాం. అభ్యర్థి ఎ. నారాయణ రెడ్డి.

దేవరకొండ ఇం.కాం. అభ్యర్థి డి. రవీంద్ర నాయక్.

జహీరాబాద్ ఇం. కాం. అభ్యర్థి బాగారెడ్డి.

ఆళ్ళగడ్డ తెలుగు దేశం అభ్యర్థి ఎస్. వి. సుబ్బారెడ్డి.

మహబూబ్‌నగర్ తెలుగు దేశం అభ్యర్థి చంద్రశేఖర్.

శృంగవరపు కోట

తెలుగుదేశం అభ్యర్థి దుక్క లబుడు బరికి విజయం సాధించారు.
మొత్తం ఓట్లు: 106201, పోలయిన ఓట్లు 68033 వి. గంగన్న దొర (ఇం. కాం) 13603. దుక్క లబుడు బరికి (తె.దే) 40788 డి. సన్యాసిదొర (ఇండి) 12317.

చెన్నూరు

ఇం.కాం. అభ్యర్థి ఎస్. యతిరాజారావు గెలిచారు. మొత్తం ఓట్లు 99303 పోలయినవి 74774. కె. మధుసూదనరెడ్డి (ఇండి)22069 వీరకటి రామ్మూర్తి(ఇండి) 667, ఎస్. హృషికేశారెడ్డి(తె.దే) 9999 ఎస్. యతిరాజారావు (ఇం. కాం) 29442 పి. నారాయణ (ఇండి) 607 ఎం. వెంకటయ్య (సి.పి.ఐ) 9850.

తని

తెలుగుదేశం అభ్యర్థి శ్రీ పై. రామకృష్ణుడు గెలిచారు. మొత్తంఓట్లు 109135 పోలయినవి 78.280 పై. రామకృష్ణుడు (తెదే) 48.738 విజయలక్ష్మీదేవి మీర్జా నల్లపరాజు (ఇ. కాం) 27058 నరసనం కొండలస్వామి (ఇం) 964

పుత్తూరు

తెలుగుదేశం అభ్యర్థి గాలి ముద్దు కృష్ణమనాయుడు గెలిచారు.
మొత్తం ఓట్లు: 104121 పోలయినవి: 81,532
గాలి ముద్దు కృష్ణమనాయుడు (తె.దే) 53890 కె. జయచంద్రనాయుడు (ఇం.కాం) 21.525.

నరసన్నపేట

నరసన్నపేటలో తె. దే. అభ్యర్థి శ్రీ ఎస్. ప్రభాకరరావు నెగ్గారు.
మొత్తంఓట్లు 90175
పోలయినవి 58051
ఎస్. ప్రభాకరరావు (తె. దే.) 38627
ఎ. సీతారాములు (ఇం. కాం.) 27911

గోరంట్ల

తెలుగుదేశం అభ్యర్థి డా. వి. కేశన్న గెలిచారు.
మొత్తం ఓట్లు: 99669 పోలయినవి: 76006.
డా. వి. కేశన్న (తె. దే) 45280
పి. దివాకరరెడ్డి (ఇం. కాం) 23540.

పార్వతీపురం

తెలుగుదేశం అభ్యర్థి మారిశెట్ల వెంకటరామినాయుడు గెలిచారు.
మొత్తంఓట్లు 88649
పోలయినవి 64788
దొడ్డి పరశురాము (ఇం. కాం) 17816
మారిశెట్ల వెంకటరామి నాయుడు (తె.దే) 37553.

పమ్మడివరం (ఎస్ సి)

తెలుగుదేశం అభ్యర్థి శ్రీమతి పి. సక్కుబాయి గెలిచారు
మొత్తం ఓట్లు 101500 పోలయినవి. 76939 పి. రాజసమ్మబాయి (తె దే) 51366 జి. వెంకటరత్నం (ఇం) 5166

తెనాలి

తెలుగుదేశం అభ్యర్థి అన్నాబత్తుని సత్యనారాయణ గెలిచారు
మొత్తం ఓట్లు 112893 పోలయినవి 79837 అన్నాబత్తుని సత్యనారాయణ (తె.దే) 53.729 దొడ్డపనేని ఇందిర (ఇంకాం) 21.505

తిరువూరు

తెలుగుదేశం అభ్యర్థి మిర్యాల పూర్ణానంద్ నెగ్గారు. మొత్తం వోట్లు 100381 పోలయినవి: 76124, ఎం. పూర్ణానంద్ (తె.దే.31507 డి.కాంతయ్య(ఇంకాం) 25994

వరంగల్

తెలుగుదేశం అభ్యర్థి బి. నాగభూషణరావు గెలిచారు.
మొత్తం ఓట్లు: 102844, పోలయినవి 64858. బి. నాగభూషణరావు (తె. దే) 24980. ఎ. బుచ్చయ్య (ఇం. కాం.) 15240. బి. కృష్ణమూర్తి (బి.జె.పి) 16144

ఉణుకూరు

ఉణుకూరులో తె. దే. అభ్యర్థి కె. వెంకట్రావు నెగ్గారు, మొత్తం ఓట్లు 100417. పోలయినవి 76261. వెంకట్రావు (తె.దే) 47738. రాజశేఖరం (ఇం.కాం.) 21354,

ముదినేపల్లి

ఇం. కాం. అభ్యర్థి శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు గెలిచారు.
మొత్తం ఓట్లు 98754 పోలయినవి 73009 పిన్నమనేని కోటేశ్వరరావు ఇం. కాం) 56033 ఎర్నేని సీతాదేవి (తె దే) 30819,

భువనగిరి

ఇం. కాం. అభ్యర్థి కొమ్మిడి నరసింహారెడ్డి గెలిచారు,
మొత్తంఓట్లు 100029 పోలయినవి 75532 కొమ్మిడినరసింహారెడ్డి (ఇం.కాం) 26108 మీనాల భిక్షపతి (ఇం) 20068.

గుర్జాల

తెలుగుదేశం అభ్యర్థి శ్రీ జూలకంటి నాగిరెడ్డి గెలిచారు.
మొత్తంఓట్లు 127689 పోలయినవి 76232 జూలకంటి నాగిరెడ్డి (తె. దే.) 38742. కాసు వెంకట కృష్ణారెడ్డి (ఇం. కాం.) 27020,

రాయచోటి

ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ సుగవాసి పాలకొండ్రాయుడు గెలిచారు.
మొత్తంఓట్లు 101846 పోలయినవి 85703 సుగవాసి పాలకొండ్రాయుడు (ఇం) 42899 నిమ్మం మనోహరరెడ్డి (ఇం) 2133 సవరుస్నిసా (ఇం. కాం) 81846.

మహబూబ్‌నగర్

తెలుగుదేశం అభ్యర్థి పి. చంద్రశేఖర్ గెలిచారు.
మొత్తం ఓట్లు 104164, పోలయినవి: 66133 పి. చంద్రశేఖర్ (తె.దే) 28202 ఎం. ఎ. వుకూర్ (ఇం.కాం) 19965.

సాతినాడ

ఇం. కాం. అభ్యర్థి పి. సాంబశివరాజు నెగ్గారు.
మొత్తం వోట్లు: 92334 పోలయినవి: 73420 పి. సాంబశివరాజు 37036 బైరెడ్డి సూర్యనారాయణ 34739.

కదిరి

తెలుగుదేశం అభ్యర్థి శ్రీ షకీర్ గెలిచారు.
మొత్తం ఓట్లు 116513 పోయినవి 68589 నిజాంపల్(ఇంకాం)21088 షకీర్ (తె.దే) 42545

మార్కూరు

తెలుగుదేశం అభ్యర్థి గొట్టిపాటి హనుమంతరావు గెలిచారు.
మొత్తం వోట్లు 105534, పోలయినవి 77476. కందిమళ్ళ బుచ్చయ్య (ఇం.కాం) 33352. గొట్టిపాటి హనుమంతరావు (తె.దే) 41846.

విజయనగరం

తెలుగుదేశం అభ్యర్థి పి. అశోక గజపతిరాజు గెలిగాడు.
మొత్తం వోట్లు 104106 పోలయినవి 69323 అశోక గజపతిరాజు (తెదే) 53018, బొడ్డు కళావతి (ఇండి) 1327 పి. రామకృష్ణ (ఇం.కాం) 10626,

గజ్వేల్ (ఎస్‌సి)

తెలుగుదేశం అభ్యర్థి అల్లంరాయిలు గెలిచారు.
మొత్తం ఓట్లు 99808, పోలయినవి 73318, అల్లంరాయిలు (తె. దే) 36514, గజ్వేల్ సైదయ్య (ఇం. కాం) 32583,

గోపాలపురం (ఎస్‌సి)

తెలుగుదేశం అభ్యర్థి కె. వివేకానంద గెలిచారు.
మొత్తం ఓట్లు 104410 పోలయినవి 7323, కె. వివేకానంద (తె. దే) 52098. శ్రీమతి సరోజదేవి(ఇంకాం) 14703,

నంద్యాల

తెలుగుదేశం అభ్యర్థి శ్రీ సంజీవ రెడ్డి గెలిచారు.
మొత్తం ఓట్లు 112591. పోలయినవి 83206. బొజ్జా వెంకటరెడ్డి ఇంకాం) 28367, సంజీవరెడ్డి (తె దే) 51808

ఆలమూరు

తెలుగుదేశం అభ్యర్థి శ్రీ వల్లూరి జానారాయణమూర్తి గెలిచారు,
మొత్తం ఓట్లు 111779 పోలయినవి 86211 వల్లూరి నారాయణమూర్తి (తె దే) 55614 సంగీత వెంకటరెడ్డి (ఇం కాం) 27978,

మహబూబాబాద్

ఇం. కాం. అభ్యర్థి శ్రీ జన్నారెడ్డి జనార్దనరెడ్డి గెలిచారు.
మొత్తంఓట్లు 94887 పోలయినవి 71998 గుండుబలయ్య (తె దే) 22187 జన్నారెడ్డి జనార్దనరెడ్డి(ఇం. కాం)35728

కొల్లాపూర్

ఇందిరా కాంగ్రెసు అభ్యర్థి కొత్త వెంకటేశ్వరరావు గెలిచారు.
మొత్తం ఓట్లు 109997, పోలయినవి 65547, వేంగూరు కృష్ణారెడ్డి (తె.దే) 26 633, కొత్త వెంకటేశ్వర రావు (ఇం.కాం) 29241.

రామన్నపేట

ఇం.కాం. అభ్యర్థి కొమ్ము పాపయ్య గెలిచారు.
మొత్తం ఓట్లు: 109104 పోలయినవి: 73024, కె. పాపయ్య (ఇం.కాం) 23617, కే.సుశీలాదేవి (సి.పి.ఐ) 22028, కె. ప్రభాకరరావు(తె.దే) 20123.

అచ్చంపేట (ఎస్.సి)

తెలుగుదేశం అభ్యర్థి పుట్టపాగ మహేంద్రనాథ్ నెగ్గారు.
మొత్తం ఓట్లు 98400 పోలయినవి 67370. డి. కిరణ్‌కుమార్ (ఇం.కాం) 26314 పుట్టపాగ మహేంద్రనాథ్(తె.దే) 36660

భోగాపురం

తెలుగుదేశం అభ్యర్థి శ్రీ పాలివాడ నారాయణస్వామి గెలిచారు.
మొత్తం వోట్లు: 87317 పోలయినవి: 62194 కొమ్ము రు అప్పడు దొర (ఇం.కాం) 25070 పాలివాడ నారాయణస్వామినాయుడు (తె.దే) 34533.

పిఠాపురం

తెలుగుదేశం అభ్యర్థి వి. నాగేశ్వరరావు నెగ్గారు,
మొత్తం వోట్లు: 90775 పోలయినవి: 65660 వి. నాగేశ్వరరావు (తె. దే) 43318 కె. వి. చంద్రమోహనరావు (ఇం.కాం) 20128.

హుజూరాబాద్

తెలుగుదేశం అభ్యర్థి కె. రాజిరెడ్డి నెగ్గారు.
మొత్తం వోట్లు: 111555 పోలయినవి: 72899 కె. రాజిరెడ్డి (తె. దే) 24785 కె. శేషయ్య (జి. జె. పి) 2235 డి. వెంకటరావు (ఇండి) 20602 ఎస్. స్వామి (ఇం. కాం) 20080.

హైదరాబాద్ బజార్

శ్రీ వెంకట రెడ్డి
సభ్యమైన నేతి మిఠాయిలు
కోఠి మరియు సిటీ బస్ స్టేషన్, హైదరాబాదు.
B.A.P.
Phone: 45229

త్వరపడండి! -- ఆలస్యంచకండి!
సంక్రాంతి పండుగ కోసం
అధునాతనమైన డిజైన్‌లలో క్రొత్తక్రొత్తవెరైటీలలో మరింత అందంచేకూర్చే
ఫ్రాక్స్ - మిడీస్ - బాబా సూట్స్ - టీషర్టులు
జీన్ ప్యాంట్స్ లభించు చోటు:
ఆర్. జి. బుల్‌చంద్ & కం.
అబిడ్స్ (బిలకోరోడ్), హైదరాబాద్-500001
Phone: 223578

ఆకర్షణీయమైన డిజైన్‌లలో, రంగులలో పరిక్రొత్త స్టాకులుండి ఎన్నుకోండి.
రెమండ్స్ సూటింగ్స్, షర్టింగ్స్, గార్డెన్ చీరలు, బెడ్‌షీట్స్, టవల్స్, లేడీస్ మెటీరియల్స్, షర్ట్స్, జీన్స్ & పిల్లల దుస్తులు.
ప్యాంట్ & షర్టు లెంగ్త్సుం కట్ పీసెస్‌లపై 10% ప్రత్యేక డిస్కౌంటు
మా క్రొత్త షోరూమ్‌ను దర్శించండి.
బెల్లారామ్స్ ఫోన్: 221776 224264
గన్ ఫౌండ్రీ వంతెన ప్రక్కన.
అబిడ్‌రోడ్, హైదరాబాద్

ప్రతి బుధవారం మరియు శనివారం వెలువడే 'హైదరాబాద్ బజారు'లో మీ ప్రకటనలు ఇవ్వండి.
రేటు తక్కువ - ఫలితం ఎక్కువ.

కార్టెడ్రేన్ ఆభరణాలు
22 క్యారెట్ బంగారం
SURAJBHAN & CO.
అమ్మకం మరియు కొనుగోలు
సుల్తాన్ రోడ్, హైదరాబాద్. ఫోన్:42714
తయారుచేయు GANESH & CO.
అబిడ్‌రోడ్, హైదరాబాద్
ఫోన్: 32861
సుల్తాన్ రోడ్
ఫోన్: 41687

సంక్రాంతి పండుగ కోసం మరియు వివాహ శుభ కార్యాలకై
పరిక్రొత్త స్టాకులు వచ్చి వున్నాయి!

EXCLUSIVE QUALITY
VIMAL®
SUITINGS- SHIRTINGS
SAREES &
DRESS MATERIALS
Zaheers
AUTHORISED SHOWROOM
(AIR-CONDITIONED)
TILAK ROAD, HYDERABAD-1.

హోండ్‌లూం హౌస్
సమర్పించు
సంక్రాంతి
ప్రత్యేక రిబేటు 13 జనవరి 83 వరకు
25% 20%
సిల్కు మెటీరియలు మరియు సిల్కు చీరలు
సాదా మరియు ప్రింటెడ్
బనారస్, కంచీపురం, అరణి
కొత్తకోట, పోచంపల్లి, మరియు ప్రింటెడ్ చీరలు: కాశ్మీరు, ముర్షదాబాద్, బనారస్, బొంబాయి, బెంగుళూర్, కలకత్తా, అర్గంజా ఉన్ని శాలువాలు.
కాటన్ మరియు రెడీమేడ్స్
కాటన్ చీరలు: బనారస్, బెంగాలు, కోయంబత్తూరు, పోచంపల్లి, గుంటూరు, వెంకటగిరి మరియు గద్వాలు అన్ని ప్రాంతాల నుంచి ప్రింటెడ్ కాటన్ చీరలు.
పరిన్టింగ్స్, దుప్పట్లు, శాలువాలు.
కాటన్ డ్రెస్ మెటీరియల్.
ధోవతులు మరియు తువాళ్ళు రెడిమేడ్ వస్త్రాలు, పెద్దలకు, పిల్లలకు
హోండ్‌లూం హౌస్
(సంపూర్ణ ఎర్ కండిషన్డ్)
మూసాని సోమప్ప భవనం గాంధీ భవనం ప్రక్కన
ముఖంజాహీరోడ్డు నాంపల్లి, హైదరాబాద్. ఫోన్:50252
షోరూము తెరిచియుండు వేళలు
ఉ: 10 గం: నుంచి సా: 8 వరకు ఆదివారం శెలవు

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు 1938 1972

గంటల పంచాంగం

శ్రీ దుందుభినామ సం. మార్గశిర బ. దశమి : శనివారం

1983వ సం. జనవరి 8 శనివారం, బ. దశమి : రా. 10.56, స్వాతి : ప. 2.42, వర్జ్యం రా. 8.46 మొదలు 10.30 వరకు.

1983వ సం. జనవరి 9 ఆదివారం, బ. ఏకాదశి : రా. 12.37, విశాఖ : సా 4.42, వర్జ్యం : రా. 9.07 మొదలు 10.53 వరకు.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా
వొరులకు నవి పేయకునికి పరాయణము పరమ ధర్మపథములెల్లన్.
[మహాభారతము]

శ్రీ దుందుభినామ సం. మార్గశిర బ. దశమి. శనివారం

దురదృష్టకరం

ఎన్నికల సందర్భంలో అలజడులు చెలరేగటం దురదృష్టకరం. మాటలు ఎంత వాడిగా ఉన్నప్పటికీ పోటీ బాలట్ పెట్టెకే పరిమితమై ఉండాలి. ఒకవిధంగా ఎన్నికలు ఆటల వంటివి అనుకోవచ్చు. అభ్యర్థులు ఒకరితో ఒకరు ఎంత తీవ్రంగా వాగ్వివాదాలు చేసుకున్నా సరే గెలిచినవారు ఉదారంగా ప్రవర్తించాలి. ఓడిపోయిన వారు ఏదీ మనస్సులో పెట్టుకోరాదు, ఆదర్శాలు యిలా ఉండగా వివిధ రాజకీయ పక్షాలు, వర్గాలకి చెందినవారు ఆవేశాలకి లోనై ఘర్షణలు పడుతూ ఉంటారు. ఇవి కొన్ని సందర్భాలలో అదుపు తప్పి ప్రాణనష్టం కూడా సంభవిస్తూ ఉంటుంది. బుధవారంనాడు జరిగిన ఎన్నికల గొడవలలో కొన్ని చోటులలో కొందరు మరణించారు. మరికొన్ని చోటులలో మరణాలు సంభవించినట్లు వార్తలు వెలువడ్డాయి. ఎవరి ప్రాణం పోయినా అదొక పెద్ద విషాదకరమైన సంఘటన అనుకొని తీరాలి. ప్రశాంతంగా జరుగవలసిన ఎన్నికలలో కొందరు దనిపోవటం వర్ణనాతీతమైన భీభత్సం. కొన్ని నియోజకవర్గాలలో ఓటులని లెక్కపెట్టటం ఆపివేశారు. అసలు పోలింగ్ జరగటమే ఆగిపోయినప్పుడు ఓటులని లెక్కపెట్టటం ఆగిపోవటంలో ఆశ్చర్యం లేదు. కొంతకాలం కింద అస్సాం ప్రాంతంలో ఎన్నికలని నిర్వహించటమే కష్టం అయింది. అస్సాంలో పెద్ద ఉద్యమం ఒకటి కొనసాగుతోంది. కనుక యిలాగ జరిగినా వింతలేదు. ఆంధ్రప్రదేశ్‌లో వేడి చాలావరకు మాటలకే పరిమితం అయిఉండటంచేత ఇంత దారుణమైన సంఘటనలు సంభవిస్తాయని ఎవరూ ఎదురుచూడలేదు. రాష్ట్ర రాజధానిలోనే కర్ఫ్యూ విధించబడటం ఉద్రిక్తతల పరిమాణాలని తెలుపుతుంది. వివిధ రాజకీయ పక్షాల, వర్గాల నాయకులు అధికారులతో అన్ని విధాలుగానూ సహకరించి నష్టపోయిన వారికి తగిన సహాయం అందేట్లు చూడటమే కాకుండా ముందుముందు ఇటువంటివి జరుగకుండా ఉండేందుకు కృషిచెయ్యాలి. ఆగిపోయిన ఎన్నికలు సక్రమంగా నిర్వహించబడగలవని కూడా ఆశించాలి.

నాటో యుద్ధసన్నాహాలపట్ల ఆందోళన

వియన్నా, జనవరి 7 : తొమ్మిది రాజ్యాల కమ్యూనిస్టు కూటమి రాజకీయ సలహా సంప్రదింపుల కమిటీ రెండు రోజుల ఖిఖరాగ్ర సమావేశం ఫలప్రదమైందని సోవియెట్ యూనియన్ నాయకుడు యూరి ఆండ్రపోవ్ అభివర్ణించారు. ఈ ఖిఖరాగ్ర సమావేశం ప్రేగ్ నగరంలో జరిగింది.

నాటో యుద్ధసన్నద్ధాల పట్ల వార్సా ఒప్పందం నాయకులు ఆందోళనతో ఉన్నారని శ్రీ ఆండ్రపోవ్ ఒక చెకోస్లోవేకియా జాలిస్టుతో చెప్పారు.

ఐరోపా భద్రతను పటిష్టం చేయడానికి, ప్రపంచ రాజకీయ పరిస్థితిని మెరుగు పరచడానికి తాము కృత నిశ్చయంతో ఉన్నామని ఆయన అన్నారు.

అంతర్జాతీయంగా సోషలిస్టు రాజ్యాల పరిస్థితి బాగా బలపడిందని శ్రీ ఆండ్రపోవ్ చెప్పారు.

ఈ కూటమి రాజ్యాలు మరింత ఐక్యమత్యతో పురోగమించాలనీ, సోషలిస్టు వ్యవస్థను అణచి వేయాలని కుట్ర పన్నుతున్న సామ్రాజ్య వాద దేశాలకు బలప్రయోగంలోనే తగు సమాధానం చెప్పాలని ఈ ఖిఖరాగ్ర సమావేశంలో అభిప్రాయపడ్డారు. పై నిర్ణయం పీడ ఈ కూటమి దేశాలు, భద్రత మూడ జాతి భవిష్యత్తు ఆధారపడి ఉందని సోవియెట్ అధినేత అన్నారు. సామ్రాజ్య వాద దేశాల నుండి ఎదురవుతున్న యుద్ధ ప్రమాదానికి సవాలు చెప్పడానికి తాము శక్తి సంపన్నులమై ఉన్నామని ఆయన పేర్కొన్నారు.

నాటోతో దురాక్రమణ వ్యతిరేక ఒప్పందం కుదుర్చుకోవడానికి వార్సా ఒప్పందం నాయకులు ప్రతిపాదించారు. ఈ విషయంపై వెంటనే చర్యలు ప్రారంభించవలసిందిగా ఈ దేశాల విదేశాంగ మంత్రులను ఖిఖరాగ్ర సమావేశం కోరింది.

రెండు రోజుల సమావేశానంతరం వెలువడిన అధికార ప్రకటనలో ఇది గొప్ప శాంతి ప్రతిపాదన అని అభివర్ణించారు. ఈ ప్రతిపాదనను సోవియెట్, బల్గేరియా, చెకోస్లోవేకియా, తూర్పు జర్మనీ, హంగరీ, పోలెండు, రుమేనియా దేశాలు ఆమోదించాయి. ఈ దేశాలు ఒకరిపై ఒకరు కయ్యానికి కాలు దువ్వుకోరాదని తీర్మానించాయి.

ఆర్. ఎస్. ఎస్. ను నిషేధిస్తాను : ఫరూక్ అబ్దుల్లా ప్రకటన

అవురంగాబాద్, జనవరి 7: తనరాష్ట్రంలో ఆర్. ఎస్. ఎస్.ను జమాత్—ఇ—ఇస్లామీని తాను నిషేధిస్తానని జమ్మూ—కాశ్మీర్ ముఖ్యమంత్రి డాక్టర్ ఫరూక్ అబ్దుల్లా నిన్న ఇక్కడ ప్రకటించారు. శాసన సభలో బిల్లును ఆమోదింప జేయడం ద్వారా చట్టబద్ధంగా తాను ఈపని చేస్తానని ఆయన అన్నారు.

అనీతి పరులయిన రాజకీయ వేత్తల మూలంగానే దేశానికి నిజమయిన ప్రమాదం వుందని, విదేశీ ప్రమాదం ఏదీ లేదని ఆయన చెప్పారు.

ఫ్రెంచి మంత్రి కుమార్తె ఆత్మహత్య

పారిస్, జనవరి 7: ఫ్రెంచి రవాణాశాఖ మంత్రి చార్లెస్ ఫిటెర్‌మన్‌కుమార్తె సిల్వి ఫీటెర్‌మన్(20 సం.)ఆత్మహత్య చేసుకుంది.

సిల్వి భవుతిక కాయం ఆమెకారులో దొరికింది. తలలోకి రివాల్వర్‌తో కాల్చుకునిసిల్వి ప్రాణాలు తీసుకుంది. "జీవితం అంటే విసుగుపుట్టింది. నాదేహాన్ని వైద్య అవసరాల కోసం వినియోగించండి" అని ఆమె ఒక లేఖ వ్రాసి పెట్టింది.

ప్రపంచంలో బాల సాహిత్య వికాసం

"ప్రపంచంలో మొదటి బాల సాహిత్య రచన ఏది ?" అనే ప్రశ్నకు 'పంచతంత్రం"—అంటూ చెప్పాల్సివుంటుంది. అతి ప్రాచీనమైన నీతికథలు 'ఎ సోప్స్ ఫేబుల్స్' అనేవికూడా షుమారు యిరవై అయిదొందలేళ్ల క్రితం గ్రీకుదేశంలోని ఒక బానిస చెప్పినవి ఈ సోప్స్ కథల తండే మన భారతదేశం సృష్టించిన పంచతంత్రం. కథలే అతిప్రాచీనమైన వనేదీ సర్వవాదాంశం

తరువాత ముఖ్యంగా మతప్రచారం కోసం ఎనిచేసే సన్యాసులు తదితర మతాధికారులు తమశిష్యులకు బోధించటానికి ఒక విధమైన పాఠ్యపుస్తకాల వంటివి [అదే బాలసాహిత్యం] తయారుచేసారు. అవి కొందరికే పరిమితమైన గ్రీకు లాటిన్ భాషలో వుండేవి. అలాంటి బాలసాహిత్య రచనకు ఒరవడిపెట్టినవాడు 'అల్ హెల్మీ' అనేవాడు. ఈయన బైబిల్‌లోని ఏడు అనే అంకెను ఎ ఎ అర్థాలలో ఉపయోగించారో పొడువుకథలో చేర్చి ఒక సుదీర్ఘవ్యాసం వ్రాశాడు. అది పసిపిల్లలకూ అర్థంకావాలని అలాచేశాడన్న మాట ! అందుకే ఈ పుస్తకాన్ని "ప్రశ్నలు—సమాధానాలు" అండే ఒక గైడ్‌లా రచించాడు. ఈ వారవరలో ప్రాచీనకాలంలో బాలామంది రచనలుచేశారు అలాంటివారిలో పదకొండోవ శతాబ్దికి చెందిన "బాలవిజ్ఞాన సర్వస్వం" రచయిత అర్చిబిషప్ 'అన్‌సెల్మ్' పేరు ప్రముఖంగా చెప్పారి.

మధ్యయుగంలో 'సింయం కాక్స్‌టన్' అచ్చుయంత్రం కనిపెట్టిన ఫ్రెంచ్‌భాష ప్రాబల్యంతో "అర్థర్ రాజాకథలు" "ఈసప్‌కథలు" పిల్లల కోసం ప్రత్యేకంగా పద్య గద్య రూపాల్లో వెలువడ్డాయి.

సనీనయుగంలో 1650ప్రాంతంలో "కొమ్ముపుస్తకం" [హారన్ బుక్] వచ్చింది. తక్కువఖరీదులో తరువాత "రాయల్ ప్రెస్టిజ్" అనే చిన్నపిల్లల పుస్తకం వచ్చింది. ఇది నూరేళ్లపాటు కోట్లప్రతులు అమ్ముడయిన మొదటి పిల్లల పుస్తకం.

పిల్లలకోసం అంగ్లంలో 17, 18 శతాబ్దాల్లో వచ్చిన పుస్తకాల్లో దేముడు దైవభక్తి పాపం, పుణ్యంలాంటి విషయబోధనకు ఎక్కువప్రాధాన్యత ఇవ్వబడివుండేవి అయితే పిల్లల అభిరుచి, ఊహాశక్తి సరదాను దృష్టిలో పెట్టుకొని రచన చేసినది "జాన్‌న్యూబరీ" మహాశయుడు అతితక్కువ ధరకు లభ్యమయ్యే "చాప్‌బుక్స్" అనేవి ఈ బాలసాహితీవేత్త ప్రచురించిన "లిటిల్ ప్రెట్టీ పాకెట్‌బుక్" అనే దానితోనే ప్రారంభమైనవి. కొందరు సాహితీవేత్తలు ఈ వారవరలో బాలసాహిత్య సృష్టిచేశారు. వారిలో ప్రథమ ఆంగ్ల నిఘంటు రచయిత డాక్టర్ జాన్సన్. ప్రముఖకవి. రచయిత ఆలివర్ గోల్డ్ స్మిత్ కూడా ఉన్నారు ! ఈయన రచన "దివికార్ ఆఫ్ వేక్ ఫీల్డ్" అనే నవలలో ఒక మతాధికారికుటుంబం ఎదుర్కొన్న సమస్యలు ఇతివృత్తం : "థారెస్ డికెన్స్"కూడా "డేవిడ్ కాపర్ ఫీల్డ్" అనే కుర్రవాడిజీవితకథను బాల్యానికి ప్రాధాన్యత ఇస్తూవ్రాశారు. ఫ్రెంచి ఇంగ్లీషుల్లో పందొమ్మిదో శతాబ్దంలో బాలసాహిత్య రచనకు ప్రముఖ రచయితలు కొందరు ప్రత్యేకంగా కృషిచేశారు వాళ్లల్లో "ఫ్రెక్ స్పియర్‌నాటి కథలు"—అంటూ మేరీ లాంబ్ చార్లెస్ లాంబ్ కథలు వ్రాశారు.

ప్రపంచ ప్రసిద్ధులైన "గ్రిమ్‌సోదరులు" ఊరూరా తిరిగి జానపదగాథలు సేకరించి ప్రసిద్ధ బాలసాహితీ పేరకు జర్మనీభాషలో అర్థయిచ్చారు. వారి కథలు 1824లో ఆంగ్ల భాషలో అనువదింపబడ్డాయి 1848 లో స్వయంగా కల్పించి వ్రాసిన జానపదగాథలను "పాన్స్‌క్రిష్టియన్ ఆండర్సన్" అనే రచయిత మోడరన్ ఫెయిరీటేల్స్ పేర ప్రచురించి ప్రఖ్యాతుడయ్యాడు.

కథలలో శాస్త్ర విజ్ఞానాన్ని బోధించి పిన్నలను అమితంగా ఆకర్షించిన సాహితీవేత్త "జోల్స్‌వెర్నీ" ఎనభై రోజుల్లో భూప్రదక్షిణ ఈయన రచనల్లో వో మన్నుతునకి అలాగే బాలల కోసం వ్యాయికబోయినా హెచ్. జి. వెల్స్ వ్రాసిన "టైమ్‌మెషీన్" [కాలయంత్రం] పుస్తకాలు పిల్లలని ఎక్కువగా అలరిస్తున్నాయి.

ఇరవయ్యోశతాబ్దపు తొలిపాదంలో పిల్లలకోసం "మార్టిన్ కామిక్స్" అనే బొమ్మలకథలపుస్తకాలు వచ్చాయి ! ఇందులో సూపర్‌మాన్ హీరో !

1939 ప్రాంతంలో "డిటెక్టివ్ కామిక్స్" కథలబొమ్మల పుస్తకాలు 1940 లో "వార్ల్డ్ ఫ్రీ కామిక్ కథలు" వచ్చాయి. తరువాత "డొనాల్డ్‌డక్" అనే రంగులహాస్యకథల పుస్తకాలు వచ్చాయి. ప్రస్తుతం "అమరసత్ర కథలు" పేరుతో అన్నిభాషల్లో రంగుల బొమ్మలలో ఇతిహాస పురాణ జానపద, చారిత్రాత్మకమైన కథలు వస్తున్నాయి.

తెలుగు బాలసాహిత్యపు విషయానికొస్తే కాస్త గ్రాంథికభాషలోవున్నా బాలసాహిత్యపు అద్యుడు పరవస్తు చిన్నయసూరిగారే ! పంచతంత్రంలోని కొంతభాగాన్ని దానితోపాటు తెలుగు మొదటి "బాలవ్యాకరణ" రచయితా వీరేగదా !

బాలల స్థాయికి దిగివచ్చి నీతికథలు వ్రాసింది వానికొండవారు, వారి ఆర్య కథానిధి ఇప్పటిపిల్లలూ ఆనందిస్తూ చదివే పాఠాత్మ్యం.

బాలసాహిత్యంలో త్రిమూర్తులన దగ్గవారు శ్రీ గిడుగు, చింతా దీక్షితులు, వేటూరి ప్రభాకరశాస్త్రిగార్లు !

శ్రీ చింతా దీక్షితులు "లక్కపిడతలు" బహుళప్రచారం పొందిన గ్రంథం.

— మిత్రశ్రీ

ఎందుకు బలవరచాలి ?

ఆర్యా నేను 16 18 17 18 తేదీల్లో ఆంధ్రదినపత్రికలో నేనొక సుదీర్ఘ వ్యాసం ప్రకటించాను.దానిలో ముఖ్యంగా గత 36 సంవత్సరాల్లో సాధించిన మనకార్యాలను చూపించాను. ఇంత పెద్ద దేశాన్ని పొడుగుడుపల్లేకుండానూ, ముక్కలు చెక్కలుగాకుండానూ కాపాడుకుంటూ వచ్చిందనీ అసమర్థత ఒక్క కాంగ్రెస్‌కే వుందనీ వ్రాశాను. అంతేగాదు ఏదతనం వగైరా అనేక సమస్యలను పరిష్కరించాలంటే ఇప్పుడున్న ఆర్థిక వ్యవస్థలో, యీ పార్లమెంటరీ విధానంలో ఎవరివల్లా కాదనీ, దానికి మొంత ఆసరేలేని పోషిస్తు వ్యవస్థవస్తేనే సాధ్యమవుతుందనీ వ్రాసాను.

ఇది చూచి కొందరు పోరదులు ఈనెల 27, 28, 29తేదీల్లో కాంగ్రెసు వారు వేడు చేస్తున్న అనేక అక్రమాలను బయటబెడుతూ పూర్వంకాంగ్రెసు మంచిదే గాని వేడు అంతా అందగొందులేనంటూ చాలా అవేదనను వెలిబుచ్చారు. ఇవన్నీ నాకూ తెలుసు. వారికంటే నేను ఇంకాయెక్కువ ఆవేదనే చెందుతున్నాను అదుర్మార్గాలను నేను సమర్థించటమూ లేదు.

మనది ప్రజాస్వామిక రాజ్యం - ముస్లింలను క్రైస్తవులను సిక్కులూ వగైరాలనందరిని సర్దుకుని తిసుకుపోవాలి. అందువల్ల ముస్లింల మతాచారాలపైన ఏ విధమైన మార్పులూ చేయలేము. రెండోది వ్యాపారం చేసుకునేహక్కు అందరికీ మనరాజ్యాంగం ప్రకారం హక్కువుంది అందువల్ల అవినీతి, ధరల పెరుగుదల వగైరాలు సుఖంగా మింగుడుబడవు. వివరాలన్నీ లోగడే వ్రాసాను గాన మళ్లా వ్రాయడం వటిదండుగ !

పోతే ఇప్పుడున్న కాంగ్రెస్ పాలకులంతా బంగారుకుప్పలని నేను నటంలేదు. అయినప్పటికీ దేశ సమగ్రతను కాపాడగల సత్తా అవొక్కటానికే వుందన్నది నగ్నసత్యం !

కేవలం కాంగ్రెసును - ఇందిరా ప్రభుత్వాన్ని పడగొట్టి తీరాలీ అన్న ధ్యేయం ఒక్కటే మాత్రమే అన్నీ ప్రతిపక్షాల లక్ష్యంగా రోజూ గోల చేస్తూ వున్నారు. పడగొట్టి ఏమి చేస్తారు, అయేదోచేయగల మొనగాడేదీ అనేదే నా ప్రశ్న ! అందరం కలిసి కాంగ్రెసులివనాన్ని పడగొడదామన్న మాటేగాని అంతకుమించిన మరొక మంచి భవన నిర్మాణానికి ప్లానూ లేదు. ఆపైన వొట్టాటి అదుపులు దప్ప ఆకలేవటం అనేది గగన కుసుమంగానే వుంది గాని కనుచూపు మేరలో ఎక్కడా కనపడటంలేదు, దానికి మొన్నటి జనతా నేటి ఆంధ్రలోని ప్రతిపక్షాలే సాక్ష్యం !

నా సోదరులకు మనవి:

అందువల్ల సంకుచిత భావాలతో చూడకుండా దేశహితవిషయం ఎవరి చేతుల్లో భద్రంగా వుంటుందో అలా చించే కాంగ్రెస్‌ను బలపరచాలన్నారు.

వండ్ల పేరగాడు పాయంత్రం అడుగూ బొడుగూ తుళ్ళినవీ,అదివరకు రూ. 1 కే యిచ్చినవి ఇప్పుడు 6 యిస్తానంటాడు. ఆ పున్నవాట్లలోనే మంచివిచూచి అడూ ఏరుకుంటాం.

అదే విధంగా పాయంకాలపు వళ్ళ బుట్టలాగా వుంది నేటి మన గతి ! అందులో మేడుగు కాంగ్రెసు. అంతేగాని అది బంగారమనికాదు. ఎన్నికలైనాక ఎవరు ప్రభుత్వానికి పడినా మిగతా వాళ్ళంతా పోషలిజం కొరకు నిర్మాణాత్మకమైన కృషికి పూనుకుంటే ఈ అపేక్షలకు సార్థకతంటాం దని ఆ పనికి పూనుకోమనీ నా తమ్ములకు హృదయపూర్వకంగా మనవి చేస్తున్నాను.

తుమ్మల గోపాలకృష్ణయ్య,
పత్తెనవల్లి.

మనవి

ఆర్యా. అనపర్తి - రావులపాలెం [వయ] ద్వారపూడి మీదుగా అమలాపురం డిపోవారు చాలాక్రితంనుండి బస్ నడుపుతున్నారు. సినిమాలకు పోవు ప్రయాణికులు అటు అనపర్తి వార్కి ద్వారపూడివార్కి చాలా ఉపయోగకరంగా యుంటుంది, కాని మండపేటలో మ్యాట్నీసినిమావదిలిన తర్వాత ద్వారపూడి పోవుటకు బస్‌లేదు. అనపర్తిబస్ 6 గంటలకు బయలుదేరి అనపర్తి అరుసారిగా వెళుతుంది. ద్వారపూడి పోవుటకు ప్రయాణికులు చాలా బాధపడుచున్నారు. అనపర్తి - రావులపాలెం బస్‌ను మండపేటనుంచి 6 30 ని॥ బయలుదేరేటట్లు ప్రవేశపెటవలసినది లేదా ఒకట్రిప్ పెంచాలి.

కాసాని బిజన్నారాయణమూర్తి
జడ్. మేడపాడు (తూ. గో)

ప్రార్థన

ఆర్యా. మా వూరిలో గ్రంథాలయం ఉంది. కాని లైబ్రేరియన్ లేదు. ఫ్యూన్‌ని ప్రాధేయపడి ఎలాగో ఒప్పించి దినపత్రికలు చదువుకోగల్గాం కాని జిల్లా గ్రంథాలయాధికారులు సక్రమంగా బిల్లు పైకము పంపకపోవడంతో ఏజంట్లు పేపర్ వేయడం మానివేశారు.

అర్. వెంకటేశ్వర్. గాంధీచౌక్ వగ్గ. ఇం నెం. 6-1-68 బెల్లంపల్లి [అదిలాబాదు] 504251.

అవమానం

ఆర్యా నవంబరు 21 వ తేదీ దిన పత్రికలో నవంబరు 14 వ తేదీన "తమిళ" పంచాయితి సమితిలో హోంమంత్రిగారు ఒక ప్రాథమిక పాఠశాలలో బాలబాలికలకు మధ్యాహ్నభోజనం కార్యక్రమానికి ప్రారంభోత్సవము చేసినట్లుగా ఫొటో అచ్చువేసినారు. అది చూచిన ప్రతి తెలుగు పౌరుడు సిగ్గుపడవలసిన విషయము. ఆ ఫొటోలో మంత్రిగారు చెప్పులు తొడుక్కొని బాలకు భోజనము వడ్డించుచున్నారు. -యన్. బోసుబాబు 1 హెచ్-12-5. ఖిలాయ్. (శుద్ధప్రదేశ్)

విషమ పరిస్థితులు

ఆర్యా. ధోస్ గ్రామ జనాభా దాదాపు ముప్పయి వేలకు మించి ఉంటుంది. ఇప్పట పంచాయితీశాలూకా ఆఫీసులేకాక యితర అనేక చిన్నచిన్న ప్రభుత్వానికి సంబంధించిన ఆఫీసులు కూడా వున్నాయి.

ఇది దక్షిణ మధ్యరైల్వేలో గుంటకల్లు—గుంటూరు, మరియు ద్రోణాచలం - ఏకింద్రాబాదు రైళ్ళ కూడలి స్థలం.

అంటే ఇక్కడ పేదసాదరైన కార్మిక కర్షకులతో బాటు మధ్యతరగతికి సంబంధించిన రాష్ట్ర కేంద్ర ప్రభుత్వోద్యోగులు కూడ యెందరో వున్నారు.

ఈ గ్రామ మధ్యనుండి హైదరాబాదు - బెంగుళూరు ప్రధాన రోడ్డు రహదారి వెళ్ళుచున్నది. విపరీతమైన రోడ్డు రవాణ వాహనాలరద్ది, ఈగ్రామ ప్రజలకు ప్రాణభీతి కల్గించుచున్నది అనేక అక్సిడెంట్లను తిరిగించారీ గ్రామ ప్రజలు.

ఇక్కడ సంధ్యాల, కర్నూలను రెండు రైల్వేగేటులున్నవి. రైలు రాకపోకలకు ముందు వో అర్ధగంట క్రిందే వాటిని మూస్తారు. దానితో ఆ గేట్ల కిరువైపులా రెండుమూడు ఫర్లాంగుల మేరన రోడ్డుమీద వాహనాలు బారులు తీరివుంటాయి. వేరే మార్గం లేక.

ఇంత పెద్దగ్రామమైనా వోమోస్తారు ఆర్. టి. సి. బస్సు స్టాండు నకు నోచుకోలేక పోయింది గ్రామం. ముక్కోణాకారంగా వుంది వో ముష్టి బస్సుస్టాండు దుమ్ము ధూళితో నిండి. నాల్గుబామ్మవచ్చి ఆగేటందుకు స్థలముండదు.

ఎండా వాన కాలాలలో ప్రయాణీకులుండుతావే వుండదు. కనీసం ఆడవారికి మూత్రవిసర్జన సలమైనలేదు.

వల్తాటి జోసెప్, ప్రెయిస్ ఎక్జామినర్, ద్రోణాచలం కర్నూలు 61822.

గత నెల నుండి

ఆర్యా గత నెల నుండి అమలాపురంలో దోమలబాధ విపరీతంగావుంది. అంతకు ముందు నుండి కూడా ఈ దోమల బాధ ఎక్కువగా వుందని అమలాపురం మునిసిపాలిటీవారికి ప్రజలు మొరపెట్టుకుంటే అప్పటి కమిషనర్ గారు 16,000 రూపాయల ఖర్చుతో జర్మనీనుండి "స్ప్రింగ్‌ఫాగ్" అనే దోమల నివారణ యంత్రంను రప్పించారు. కొన్ని రోజులు దానిని అమలాపురం పట్టణం అంతా తిప్పి దోమలను కాస్త నివారించారు. తర్వాత గత నెల నుండీ అమలాపురం అంతటా దోమల బెడద విపరీతంగా వున్నప్పటికీ మునిసిపాలిటీవారు ఏ చర్యా తీసికోలేదు. స్ప్రింగ్ ఫాగ్ యంత్రం ఏమైపడి తెరిచిడు. ఒక వేళ ఆ యంత్రం పాడయిన మరి ఏ ఇతర కర్మనైనా చేపట్టి. అమలాపురం ప్రజలకు దోమల వల్ల వచ్చే వ్యాధుల నుండి దూరం చేయమని పత్రికా ముఖంగా ప్రార్థిస్తున్నాను.

జి. యస్. శర్మ. తూనయ్య అగ్రహారం. అమలాపురం-533 201

యుద్ధకాండ

యామిజాల పద్మనాభస్వామి

31 వ సర్గ

తస్యతచ్చా సనంశ్రుత్వా
మంత్రిణోఽభ్యాగమన్ద్రుతం
తతస్స మంత్రయామాస
రాక్షసైస్స చివైస్సహ 4

అది తిరుగులేనిశాసనం. ఇంటా పంటా ఎలాగున్నాసరే అలా శిరసావహించి రావలసిందే. అలాటి రావణశాసనం వినగానే మంత్రులందరు అక్కడ ఉన్నట్టుగానేవచ్చారు ప్రభువాజ్ఞపై ఉచితాసనాసీనులైనారు. రావణుడుతరువాత ఆ రాక్షసమంత్రులతో కర్తవ్యం అలోచించాడు.

మంత్రయిత్వా సదుర్ధర్షః
క్షమయిత్వ దనంతరం
విసర్జయిత్వా సచివాన్
ప్రవివేశస్వ మాలయమ్ 5

అందర్నీ కూడగట్టుకున్నాడు. ఈక్షణం నుంచి చెయ్యవలసేదేమిటి ? అని వారినడిగి వారినుంచి సమాధానాలు తీసుకున్నాడు. సరే. ఇక మీరువెళ్లండని వారికి సెలవిచ్చి తాను తనలోపలి భవనానికి వెళ్లిపోయాడు.

తతోరాక్షస మాహూయ
విద్యుజ్జిహ్వం మహాబలం
మాయావిదం మహామాయః
ప్రావిశద్యత్ర మైథిలీ 6

అక్కడికి విద్యుజిహ్వుడనే రాక్షసుణ్ణి రప్పించాడు. వాడు బుజబలం మాయాబలంకలవాడు. మాయలన్నీ క్షుణ్ణంగా తెలిసినవాడు. వాణ్ణి వెంటఉండుకుని పీతఉన్నచోటికి వెళ్లాడు.

[సశేషం]

దినఫలం

8—1—1983 శనివారం
శక సం. 1904 పుష్యం— 18

• మేషం : క్రొత్తక్రోవలువ్యాపార మార్గాలలో క్రొక్కగలరు. వ్యాపార నిమిత్తం విలువగలవస్తువులు పేకరించగలరు స్థిరాస్తి పెంపుచేసికొనే ప్రయత్నాలు కొనసాగుతాయి.

• వృషభం : ఆదాయంలో పెంపు కనిపిస్తుంది. అప్పులబాధలు అధ్యేమార్గమున్నది వ్యవహారం, సాయంకాలానికి తీర్మానమయ్యేమార్గమున్నది. 'విజయాదితే నిశ్చయం' అనుట నిజమవుతుంది.

• మిధునం : కళాసాహిత్యరంగాలలో అధికావకాశాలు లభిస్తాయి అప్రయత్నంగా ధనలబ్ధికి అవకాశమున్నది. దైవకార్యానుకూలతకు అవకాశంగల దినం.

• కర్కాటకం : గ్రామపెద్దరికంలో పేరు పెంపొందుతుంది, రాజకీయంగా అనుకూలత చేకూరుతుంది, తస్తువాహనాలు వసుకూర్చుకోగలుగుతాయి.

• సింహం : పోయినవస్తువులభోగట్టా తెలిసికొంటారు.మతిమరపుఅన్నివిధాలా మీకు యిబ్బంది కలిగిస్తుంది. దూర ప్రాంతాలకు కొందరు ప్రయాణిస్తారు.

• కన్య : సులభంగా వ్యాపారకార్యాలు జరుపుకొంటారు. రాజకీయంగా మీకు మేలు సాధింపబడుతుంది. అన్నివిషయాలలో అభీష్టం నెరవేరుతుంది.

• తుల : ఆదాయలోపంలేదు అధికారులమూలాన మేలుసమకూడే మార్గమున్నది రాజకీయవ్యవహారాలు సక్రమంగా నెరవేరగలవు

• వృశ్చికం : వ్యాపారమూలకంగా మీకు మేలు సమకూరుతుందనీ నూతన వ్యవహారాలలో కలుగుతాయనీ. నూతన మిత్రుల పరిచయంమూలాన మేలుతుందనీ చెప్పబడుతున్నది.

• ధనుస్సు : ఒకానొక అసామాన్యవలన గాని, పరిచయవలనగాని, మిత్రులవి మూలానగాని, బంధువులమూలానగాని మీకు యిబ్బంది తలెత్తుతుంది.

• మకరం. మీ ఆదాయంలో అభివృద్ధి చెప్పవచ్చు మీకు అనుకూలమిత్రులు సమకూడుతారు, పిద్దలమూలంగానో అధికారులమూలంగానో మీకు అభీష్టం నెరవేరుతుంది.

• కుంభం : ఒకానొకకష్టతరంలో మీకు సాయంకాలానికి మేలు దేకూరుతున్నది. కళాసాహిత్యరంగాలలో అభివృద్ధిదాయకదినం ఆదాయమున్నది.

• మీనం : మీప్రజ్ఞ పాటవములకు, వృత్తిలో నెరవు కలిగిస్తుంటాయి. పద్యోగంలో మేలు కూడుతుంది. స్థిర సంపత్తి వృద్ధిచెందుటకు ఎక్కువశంగల దినం, రాజకీయంగా మేలు సమకూరుతుంది

విద్యాసంకోతుసర్వార్థంగదు [illegible]

మిర్యాలగుడాకి అన్నీ సమస్యలే!

మిర్యాలగూడ పట్టణములో యిండస్ట్రియల్ ఎస్టేటు అంటూఒకటిలేదు. ఎక్కడపడితే అక్కడ రైస్ మిల్లులు, గ్రవుండ్‌నట్ ఆయిల్ మిల్లులు చాలా ఉన్నాయి. ఈ పట్టణంలో ఏ సందులో చూచినా మురికి సందులు, ఆ మురికిసందులలో పారాడుతున్న పందులు, ఉండటం వలన మిర్యాలగూడ పట్టణ ప్రజలు ఎపుడు ఆనారోగ్యంగా ఉంటారు.

మిర్యాలగూడ పట్టణములో జనాభా సంఖ్య మునిసిపాలిటీ స్థాయిని4 సంవత్సరములు అయినప్పటికీని యింత వరకు ఈ పట్టణం గ్రామ పంచాయితీగా ఉండటం విచారించదగ్గ విషయం. ఈపట్టణములో కనీసం 60 మంది 70వరకు రైస్, పార్ బాయిల్డ్ మరియుగ్రవుండ్‌నట్ ఆయిల్ మిల్లులు ఉన్నాయి. ఈ ముక్కవాసన ప్రజలు పీల్చకుండ ఉంటే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు. కనుకప్రభుత్వం వారు ఈ విషయమయి తగుచర్య తీసుకుంటే బాగుంటుంది.

మార్కెట్ దుస్థితి

ఈ పట్టణములో కూరగాయల మార్కెటు పరిస్థితి వర్ణింపవలదికాపంత దయనీయంగా ఉంది. ఒక్కరోజు ఒక గంట వర్షం కురిస్తే వాలుగు రోజుల వరకుఅడుగుతీసిఅడుగువేయలేనంతబురద మయంగా ఉంటుంది. దీని విషయమయి కూడా ప్రభుత్వంవారు ఆలోచించి సత్వర నిర్ణయము తీసుకోవాలి.

ఈ పట్టణములోబస్సు డిపో ప్రారంభించుదామనిప్రభుత్వంవారుఅనుకొన్నారు కాని ఎందువల్ల అది ప్రారంభించబడలేదో అది ఏ చెత్తబుట్టలోనికి వెళ్లిందో దేవుడికి తెలియాలి.

యిక బీబీనగర్—నడికూడి రైలు మార్గాన్ని మనప్రియతమ నాయకులు శ్రీమతి ఇందిరాగాంధిగారు శంకుస్థాపన చేసి కనీసం నాలుగు సంవత్సరాలు అవుతున్నా యింత వరకు మిర్యాలగూడ పట్టణం వరకు ఒక లైన్‌కూడా రాలేదు.

మిర్యాలగూడ చుట్టుప్రక్కల ప్రాంతాల రైతులుఎన్ని బాధలకు గురి అవుతున్నారోఎవరికి తెలియదు. నాగార్జునసాగర్ ఎడమకాలువకు నాలుగు సంవత్సరముల నుండిరెండవ పంటకు నీరు యివ్వక పోవడం వలన అనేక కష్టనష్టాలకురైతులు గురిఅవుతున్నారు. కండ్లు తెరవని రైతులు రెండవ పంట పండించుకోవడానికి నాగార్జునసాగర్ ఎడమకాలువకు నీరుయివ్వాలి. రైతులకు కొనుగోలుదారులకు మధ్య దళారీలుఉండటం వలన రైతులుపండించిన పంటకు సరిఅయిన ధరకు ధాన్యాన్ని అమ్ముకొనలేకపోతున్నారు. బోళీవర్తకులకు ఈ లారీల బెడదలేకుండా రైతు కొనుగోలుదారు వద్దకు ఉన్నచోటనుకువెళ్లిఅమ్ముకొనే పరిస్థితి కల్పించినట్లయితే రైతుకుగిట్టుబాటు ధర చేదుతుంది.

ఈ పట్టణములో హెడ్‌పోస్టాఫీసు ఉన్నప్పటికీ ప్రస్తుతంఇది ఇబద్ధ భవనంలో ఉండటం విచారించతగిన విషయం. దీనికి సొంత భవనం ఉన్నప్పటికీ ఈభవనంనుండి అద్దె భవనంలోనికి మార్చి కొన్ని సంవత్సరములు అయినప్పటికిని యింత వరకు సొంత భవనం మరమ్మత్తులు చేయక పోవడం శోచించతగిన విషయం.

మిర్యాలగూడ పట్టణము మునిసిపాలిటి కావడంవ

"ఎన్నికల త్రొక్కిడి తగ్గింది హాయిగా ముగ్గులు వేసుకోవచ్చును"—ఆంధ్రప్రదేశ్‌లో యీసారి ధనుర్మాసం నందడి ఆరోతేదీనుంచే పుంజుకున్నది.

కొత్తప్రభుత్వం ఏం చేయాలి?

రూ. 25/ లు పారితోషికంపొందిన వ్యాసం

మహిళా, యువజన, విద్యార్థిసంక్షేమం

మన రాష్ట్రజనాభాలో సగంకన్నా ఎక్కువవున్న స్త్రీలసంక్షేమంకొరకు కొత్త ప్రభుత్వం తీవ్రంగా కృషిచేయాలి. స్త్రీలకు ఆస్తిహక్కు కల్పించుటకై ప్రయత్నించాలి. దీనికొరకు మనరాజ్యాంగాన్ని సవరించవలసినదిగా కేంద్రప్రభుత్వముపై ఒత్తిడి తీసుకొనిరావాలి. మహిళలు చేయగలిగిన అన్నిరకాల ఉద్యోగాలలో వారికి రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలి. వరకట్నపిశాచాన్ని సమూలంగా నాశనంచేయాలి. స్త్రీలపై అత్యాచారాలు జరిపేవారిని కఠినంగాశిక్షించాలి. మన రాష్ట్రంలో మహిళా విశ్వ విద్యాలయాన్ని నెలకొల్పాలి నిరుద్యోగభృతిని అమలుచేయాలి. ప్రతికుటుంబంలో కనీసం ఒకరికి ఉద్యోగఅవకాశం కల్పించాలి. మన రాష్ట్రంలోవున్న ప్రభుత్వ మరియు ప్రయివేటురంగంలోని పరిశ్రమలలో ఉద్యోగాలు స్థానికులకే కేటాయించాలి. దొంగవస్తువ్యవస్థతిని రద్దుచేయాలి. ప్రయివేటు విద్యాసంస్థలను జాతీయంచేయాలి తెలుగు మీడియంలో విద్యాభ్యాసం చేసినవిద్యార్థులకు ఉద్యోగాలలో రిజర్వేషనుసౌకర్యం కల్పించాలి.

—జి. రమాదేవి గుంటూరు.



ఢిల్లీలో జరుగుతున్న అంతర్జాతీయ చలనచిత్రోత్సవాలలో పాల్గొంటున్న ఆస్ట్రేలియా చిత్రం "ఫర్ ది టెర్మ్ ఆఫ్ హిస్ ఆస్ట్రేలియన్ లైఫ్"లో ఒక దృశ్యం.

ఆశియాక్రీడోత్సవాలు: ఒక సింహావలోకనం!

(గతసంచిక తరువాయి)

4

ప్రపంచకి పూరికి చెందిన టి.కె. దుగ్గాల్ అనే 35 ఏళ్ళ ఆసామి గుండెపోటు వలన నెహ్రూ స్టేడియంలో ప్రారంభోత్సవము తిలకించుటకు వచ్చి చని పోయారు.

అదే సమయమున నెహ్రూ స్టేడియం బయట యుద్ధములో అప్పటి వారైన ఎనిమిదిమంది ఇరాన్ వారు అమెరికా వ్యతిరేక నినాదాలు చేశారు. వారిలో మొదటివి షిరాని అను ఆరవ మాంట్రియల్ ఒలింపిక్స్‌లో కుస్తీలో బంగారు పతకము పతకమూ విజేతకూడా కలరు.

ఆసియా క్రీడల గ్రామములో కొందరు భారతీయ యువతుల మానభంగాలు జరుగుట దానిని నిరాధారము అని నిర్వాహకులు ఖండించుట జరిగినది.

క్రీడాంగణముల బయట టిక్కెట్లు అభించక అనేక మంది నిస్పృహ చెందగా, లోపల అనేక సీట్లు ఖాళీగా యున్నవి. ముఖ్యంగా జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో అథిలిటిక్ పోటీలు ఆఖరి లోజు డిసెంబరు 2వ నగముకుసైగా ఖాళీగా యుండుట అతిశయోక్తి అని పించినది

విదేశీయులలో అమ్మకమునకై టోటాయించ బడిన టికెట్లు అసలు సంపబడలేదని. కొందరు అధికారులు వాటిని తమకై మన దేశములోనే కొనుగోలు చేశార అని వార్త విని పించింది.

కువాయిట్, డి. పి. ఆర్. కొరియా మధ్య సెమిఫైనల్ ఫుట్‌బాల్ పోటీలో అన్యాయము జరిగినదని కొరియా క్రీడా కారులు థాయిలాండ్ రిఫరీ విజేతపై దవుర్జన్యముగా ప్రవర్తించుట జరిగి పది. కానీ దీనివలన కొంత గాధయున్నది. ఫుట్‌బాల్ పోటీల పర్య వేక్షణకు వెళ్ళిన 25 రిఫరీలు ఉన్నారు. వీరిలో వెళ్ళగలిగిన అనగా రిఫరీలు అవకాశము యివ్వబడినది. కానీ గేట్ క్యాయువిజేత మూడు పోటీల పర్యవేక్షించిరి. అందులో రెండు కువాయిట్ పాల్గొన్న పోటీలు. ఒకటి బర్మాతో, రెండవది కొరియాతో.

ఇక రిఫరీల నియామకమునకు అధికారి అయిన ఫిలిప్పీన్స్‌కు చెందిన ఫెరండో జి ఆల్జర్ ఆసియా ఫుట్‌బాల్ సమాఖ్య ఉపాధ్యక్షులు. అంతర్జాతీయ రిఫరీ సంఘ సభ్యులు. ఆసియా ఫుట్‌బాల్ సంఘ రిఫరీ కమిటీ అధ్యక్షులు. మొదట ఢిల్లీలో వీరు లోడి హోటల్‌లో నివాసం యున్నారు. కువాయిట్— బర్మామధ్య పోటీకి ఆఖరు నిమిషములో రిఫరీ వీరు మార్చారు. విజేతను అక్కడకు తెచ్చారు. తిరిగి అతనికే కువాయిట్, డి. పి. ఆర్. కొరియాతో ఆడినపుడు నియమించారు. అటలో అన్యాయముజరిగినదని కొరియా వారు అనుమానించారు. పరిస్థితులు పరిశీలించిన అనుమానమునకు కారణము కనిపించు తున్నది. నిర్వాహకులు ఈ విషయములో ఎట్టి ప్రకటనా చేయ లేదు.

జిమ్నాస్టిక్‌లో కాంస్య పతకము గెల్చిన జపాన్ క్రీడాకారిణి మరియా మరు పతకమును ఇంద్రప్రస్థ ఇండోర్ స్టేడియంలో పోగొట్టుకొనగా, ఆమె బాధ మోడలేక నిర్వాహకులు దూస్లకేట్ మెడలు యిచ్చుటకు నిర్ణయించారు.

ఆసియా క్రీడల సందర్భమున మన పబ్లిసిటీ అనేక పుస్తకాలు ప్రచురించారు. అవి నరియైన సమాచారము లేక, తప్పులు యుండుట వలన అమ్మకము ఆసించినంతగా జరుగలేదు.

టన్నీను, నిలువిద్య పోటీలు ఆకర్షించ లేదు. కొన్ని సమయాలలో పోటీలు తిలకించువారు సహితము లేరు. అక్కడ ప్రేక్షకులను ఆకట్టుకొనుటకు నియమించిన ఆర్. ఎ.క్ వర్కింగ్ కాలేజీ వర్కులు తమ అవ పరము అచ్చట కనపించుటలేదని, తమను యితర పోటీలు తిలకించుటకు పంపవలసినదిగా నిర్వాహకులను కోరారు.

సూపర్ స్టార్ అమితాబచన్, వాలీబాల్ పోటీలు ఇంద్రప్రస్థ ఇండోర్ స్టేడియంలో తిలకించు చుండగా, భారతీయ మహిళ వాలీబాల్ క్రీడా కారిణులు రాధికరెడ్డి (ఆంధ్ర) సారథ్యమున అమితాబ్‌ను కరచాలనము చేయుటకు వెళ్ళగా ప్రేక్షకులు పోటీలు తిలకించుటకు ఆటంకము కల్గు చున్నది అని గొడవ చేయగా, పోలీసులు అటకాయించగా, వారు వివిధ మార్గముల గుండా అమితాబ్‌ను చేరుటకు ప్రయత్నించగా నిర్వాహకులు వారిని వెళ్ళగొట్టారు.

ఒక సీనియర్ ఎథిలిటిక్ పోటీ నిర్వాహకుడు మద్యము బాగా సేవించి— ప్రగతివిహార్ లో రభసవిహారం చేయుచుండగా హాస్టల్ మోజార్ అరెస్ట్ చేశాడు. కానీ పరిస్థితి విషమించగా నెహ్రూ స్టేడియం మండి ఉన్నతాధికారులు వెళ్ళి పరిస్థితి పరిదిద్దవలసి వచ్చినది. ఇది నవంబరు 23వజరిగినది.

ఆసియా క్రీడలకై కొన్నికోట్ల వ్యయంతో నిర్మించిన బ్రహ్మాండమైన క్రీడాంగణముల భవిష్యత్తు, నిర్వహణ, ఉపయోగము గురించి యువ డు సమస్య ఏర్పడినది. ఈ ఆధునిక ఆరోగ్య ఆలయములను అట్టే యుంచిన హోటల్స్‌గా కొంత భాగము, దూర దర్శన్ కేంద్రముగా, యితర విధముల గా మార్పులు చేయబడునని వదంతి వ్యాపించియున్నది. నిర్వాహకులు వీటి భవిష్యత్తులో నిర్వహణ ఖర్చు గురించి, ఉపయోగము గురించి ఎట్టి ప్రకటనా చేయలేదు.

ఈ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమములో ప్రదర్శనలు యిచ్చుటకు కొన్ని లక్షలు వ్యయముతో కేరళనుండి తెచ్చిన గజరాజులను ఎట్టి ప్రదర్శన యిచ్చు అవకాశము యివ్వక, అలంకరణ క్రీడాంగణములో నిలబెట్టారు. తిరిగి వాటిని పంపించుట, వాటినదు పాయములలో నిర్వాహకులు ఎట్టి శ్రద్ధ వహించలేదు. ఎంతో అనక్తితో ఈ ప్రదర్శన చూడ వలెనని ప్రయత్నించిన ఏడుగురు మావటీలు ప్రేక్షకులకు కూడా నిరాశ కలిగినది.

(అయిపోయింది)

—ముకరమ్

తారాపథంలో ...

పి. సాంబశివరావు

25 సంవత్సరాల క్రితం హైదరాబాద్‌లో శ్రీ సారథీ స్టూడియోస్‌లో ప్రారంభించిన తొలి చిత్రంలో ఒక సహాయ దర్శకునిగా చేరిన వ్యక్తి శ్రీ పి. సాంబశివరావు.

నాటినుంచీ ఎన్నో హిట్ చిత్రాలూ— కొన్ని ఫ్లాప్ చిత్రాలు అందించిన శ్రీ సాంబశివరావు.... హిట్ చిత్రాలు చూసి పొంగిపోలేదు, ఫ్లాప్ చిత్రాలు చూసి కుంగిపోలేదు —. నిరాడంబరంగా వుండే సాంబశివరావు నాటికీ నేటికీ అదే మాట అదే తీరు.

ఇంటింటి రామాయణం వంటి వినోదభరిత చిత్రాలు చూసినప్పుడు— ఆయన హాస్యరస చిత్రాలు బాగా తీస్తారని అందరూ అనుకునేవారు కానీ ఇటీవల వచ్చిన విప్లవాత్మక చిత్రం "ఈనాడు" ఆయన దర్శకత్వ ప్రతిభకు నిదర్శనం—అదే విధంగా 1983 ప్రారంభోత్సవ చిత్రంగా వచ్చిన 'పెళ్లి చూపులు' ఆయన దర్శకత్వంలో తయారైన మరో మంచి చిత్రం అని చెప్పవచ్చు—.

25 ఏళ్ళ క్రితం సహాయకునిగా ప్రవేశించిన సంస్థ... రజతోత్సవ చిత్రం తన దర్శకత్వంలో రావడం అదృష్టం అన్నారుఆయన.

తమిళ చిత్రాల దర్శక-నిర్మాత-

రచయిత శ్రీ బాగ్యరాజా రాసినకథ అది. ప్రతి అడపిల్ల జీవితంలో ఒక

ఎడమకుడె తేపరవాలేదోయ్!

సెంట్రల్ సుమత్రా (జకర్తా)లో వో 53 ఏళ్ళ రాక్షసుడు అనే వో ఏడుగురు పిల్లల తండ్రి తనకు బళ్ళు బాగుండక అసుపత్రికి వెళితే అక్కడ డాక్టరుగారు స్టెతస్కోపుతో ఆ పేషెంటు చస్ట్‌మీద ఎడం వైపున వెతికి పోర్టు కనబడకపోడంతోఎగిరి గంతేశారట. ఆ రాక్షసుడికి హృదయం కుడి వైపున వున్నదట. అదేమంటే నా చిన్న వుట్నుంచి నా గుండె కుడి వేపే వుందని ఆ రాక్షసుడుగారు ప్రకటించారట. ఇది ఎట్లు అని? అడిగితే తెలికవిద్యానం నివ్వరపోయిందట.

ప్రాణగండంగా .... లేదా ఒక మదురు స్వప్నంగా వుండిపోయే ఘట్టం అది—.

ఆ ఘట్టంలో ఆ అమ్మాయి .... అబ్బాయి చూపులు కలిసినా .... తన్నుకొనుకలలో తేడా వచ్చినా .... పెద్దల మాటంలో తేడా వచ్చినా ఆ పెళ్ళి ఆరగడు. ఈ విషయంపై భాగ్యరాజా రాసిన కథతో తయారయిన పెళ్ళి చూపులు చిత్రం దర్శకునిగా శ్రీ సాంబశివరావును మరింత ఉన్నత స్థానానికి తీసుకు వెళ్తుందని ఆశిద్దాం, మాకన సంవత్సరం ఆయనకు మంచి మంచి భవిష్యత్తును .... మనకు చిత్రాలను ఇవ్వాలని కోరుకుందాం !!

—చిత్రగుప్తుడు

మాకొద్దు "జ్యూరీ" పదవులు ప్రముఖ సినీతారల విరక్తి

ఢిల్లీలో ప్రారంభమైన అంతర్జాతీయ చలన చిత్రోత్సవాల న్యాయ నిర్ణాయక సంఘంలో సభ్యత్వం ఇస్తామంటేవద్దు అని చాలామంది ప్రముఖ హిందీ, బెంగాలీ 'తారలు' అన్నట్లు రూడీగా తెలియువచ్చింది.

'ఎవరూ' దొరకక్కఆఖరిని మిషంలో మమ్మల్ని పిలిచినట్లు పిలిచారు. ముందుగా మాకు కబురులేదు పిలుపులేదు అని వారిలో చాలా మంది కోపంగా అన్నారు.

ఈ విధంగా జ్యూరీ పదవులువద్దు అన్న అగ్రస్థాయి వెండి తెర వెలుగులో దిలీప్ కుమార్, సునీల్‌దత్, సుచిత్రా సేన్ షర్మిలాటాకూర్‌లు మాత్రమేగాక ఆంధ్రలో ఎన్నికల ప్రచారం చేసిన ఎం. పి. శ్రీ శివాజీ గణేశన్‌కూడా వున్నారు. షబ్నా ఆజ్మీ కావాలనుకుంది కాని కమిటీవారు అదిఇవ్వలేదుట. మొత్తానికి వైజయంతీ మాల, ఆదూరు గోపాలక్రిష్ణమూర్తి జ్యూరీలో వున్నారు.

చైనాలో మసీదు

చైనాలో మసీదు కట్టాలని సౌదీ అరేబియా నిర్ణయించుకొని అందుకు అవసరమైన సన్నాహాలు, లావాదేవీలు ఈనెల మొదటివారంలో పూర్తి చేసింది. 20 లక్షల డాలర్లు యీ మసీదు నిర్మాణానికిగాను సౌదీ అరేబియా అందజేస్తుంది

అని జెడ్డాలోని ముస్లింల "ఇస్లామిక్ లీగ్" సంస్థ ప్రకటించింది. చైనాలో చాలా మంది ముస్లిములున్నారుగాని వారికి ప్రార్థనలు చేసుకోడానికి మసీదులేదు. చైనామంచి ఒక "ముస్లిం" ప్రతినిధుల సంఘం మక్కాకుపోయిఅక్కడ సౌదీ అరేబియా ప్రభుత్వంతో చర్చలు జరిపి, ఈ ఒప్పందాన్ని "కరారు" చేసుకున్నారు.

అకౌంటెంట్‌కి లక్ష రూపాయల జరిమానా!

'పూనా'లో ఫిఫ్టీన్త్ ఆకౌంట్స్ డిపార్ట్‌మెంటులో పనిచేస్తున్న ఒక అకౌంటెంట్ ఒక ఇన్కా డెక్లరేషన్ రూపాయలు కైంకర్యంచేసిన ఫలితంగా బొంబాయి స్పెషల్ కోర్టువారు విచారించి అతనికి మూడు సంవత్సరాల కఠినశిక్ష వెయ్యటమేగాక కైంకర్యం చేసిన సొమ్ములో లక్ష రూపాయలు జరిమానాగా కూడాకట్టమని ఇటీవల తీర్పు చెప్పింది. ఈ గణిత ప్రముఖుడిపేరు వై. ఎస్. గుప్తా. ప్రభుత్వ బొక్కసంలోని సొమ్ములో తనకో ఇల్లు, కొంత జాగా కొనుక్కుని తతిమ్మాదంతా బ్యాంకులో ఫిక్సెడ్ డిపాజిట్‌ల ద్వారా దాచుకున్నాడుట యీ పెద్ద మనిషి. అయితేనాతా వరకు ఇందులో ఖర్చుపెట్టుకోలేక పోయిన కారణంగా తిరిగి ప్రభుత్వానికే దక్కింది. 'ఇల్లు'మాత్రం ఇంకా కోర్టు ఆధీనంలోనే ఉంది.

శ్రీకాకుళం జిల్లా టెక్కలిలో ఇటీవల నిర్మించిన 40 మెగావాట్ల టవర్ లైను పవర్ సబ్ స్టేషను

టెక్కలి టవర్ సబ్ స్టేషన్

మూడెండ్ల క్రిందట టెక్కలిలో టవర్ లైన్‌గల పవర్ స్టేషన్‌కు అప్పటి ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డి పునాదివేసి అంకురార్పణ గావించారు. ఒక సంవత్సరం పాటు ముడిసరుకు లోపంవల్ల పనిమూలపడినప్పటికీ, తర్వాత ఆ పనిని చేపట్టి త్వరితగతిని పూర్తి చేయబడినది. ప్రారంభదశలో మాటరెండు (102) గ్రామాలకు గ్రామీణ విద్యుత్ పథకం క్రిందమూడు వ్యవసాయాభివృద్ధి పథకంలో బాగంగా 430 పంపుసెట్లకు విద్యుత్ సరఫరా చేయుటకు పథకం తలపెట్టి ఒకకోటి ఎనభై లక్షల రూపాయల మేరకు ఖర్చు చేయుటకు ఆమోదం పొందియున్న ఈ పథకము విజయనగరం జిల్లాలోని గరివిడినుండి నేరుగా టవర్‌లైను చేయుటకు మరి 5 కోట్ల రూపాయలు ఖర్చు కాబడినదనియూ విద్యుత్ శక్తిని 132 కె. వి. టవర్‌లైన్ ద్వారా స్వీకరించి 33—11, అనే రెండు ట్రాన్స్ ఫార్మల ద్వారా వివిధరకములైన పారిశ్రామిక కేంద్రములకు, వ్యవసాయ పంపుసెట్లకు, ఇంటి దీపాలకు, మడాం మినీ పేపరు మిల్లుకు, నౌపడం సోడా యాష్ ఫ్యాక్టరీకి విడుదల చేయబడునని ప్రాజెక్ట్ అడిషనల్ ఇంజనీరు శ్రీ అప్పారావు తెలియజేశారు. 40 మెగావాట్ల విద్యుత్ శక్తి స్వీకరించుటకు అనువైన ఈ నూతన సబ్ స్టేషన్ నిర్మాణంవల్ల వోల్టేజి నిలకడగా యుండుటయే గాక సరఫరాలో ఎట్టి అంతరాయం కలుగుటకు అవకాశంలేదు. జిల్లాలో అతిపెద్దదగు ఈ సబ్ స్టేషన్ నిర్మాణము పూర్తి చేయుటకు వేయిమంది పనివారు విరామములేకుండా పనిచేశారనియూ నిపుణులైన 50 మంది ఉద్యోగులు ఈ ప్రాజెక్టులో నిరంతరం పనిచేయుటకు అవకాశం కలుగనున్నదని ప్రాజెక్ట్‌ను అన్ని హంగులతో నిర్మాణమునకు పూర్తియగుటకు దోహదకారియగు విశాఖపట్టణం కనస్ట్రక్షను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ కె. వి. రమణారావు తెలియజేశారు. టవర్‌లైన్ వేయుటకు టోకో ఇంజనీరింగ్ కంపెనీవారు కాంట్రాక్టు తీసుకునగా సబ్ స్టేషను పనిని డిపార్టుమెంటు ద్వారా పూర్తి కాబడినది అన్ని రంగాలలో మోకబడియున్న శ్రీకాకుళం జిల్లా ప్రగతికి అతి కాలంలోనే విద్యుత్తు సమస్యే కాకుండా ఈ టవర్ సబ్‌స్టేషన్ నిర్మాణము దోహదపడగలదని చెప్పక తప్పదు.

— ఆర్. పద్మనాభరావు

మనసినిమాలు

మధ్యలో గాంధీజీదా? తప్పు

గాంధిజీ "ఒక చెంప కొడితే మరో చెంప, చూపించమన్నారు. అలానే తెలుగు సినిమాలో ఒక చెంప దెబ్బకొడితే రెండవ చెంపకుప్లిన్టర్ కనబడుతుంది.

గొట్టపుదుర్గారావు, ఏలూరు: 534002.

(మనసినిమాలు శీర్షికక్రింద ప్రచురించిన లేఖలు వ్రాసినవారికి ఒక వెల రోజులపాటు ఆంధ్రప్రభకి దినపత్రిక సంపుతాము.)

కృత్రిమ గుండెకాయకు రూపకల్పన

మాస్కో, జనవరి 6 : సోవియట్‌శాస్త్రవేత్తలు ప్రస్తుతం దీర్ఘకాలం పనిచేయగలిగి, మానవ శరీరంలో పూర్తిగా అమర్చడానికి వీలయిన కృత్రిమ హృదయకోశాన్ని రూపొందిస్తున్నారు.

సోవియట్ ప్రజారోగ్య మంత్రిత్వ శాఖకు చెందిన ట్రాన్స్‌ప్లాంటాలజీ, ఆర్టిఫిషియల్ ఆర్గాన్స్ సంస్థ రేడియో ఐసోటోపులతోపనిచేసే కృత్రిమ హృదయాన్ని తయారు చేసింది. రేడియో ఐసోటోపుల మండి వెలువడే ఉష్ణంయాంత్రిక ఇంధనంగా మారి హృదయ చలనానికి ఉపయోగపడుతుంది.

పూర్వం సోవియట్—అమెరికన్ శాస్త్రవేత్తలు కృత్రిమ హృదయాలను జంతువులకు అమర్చే కార్యక్రమంలో సమిష్టిగా నిర్వహించిన ప్రయోగం, ఇటీవల అమెరికన్ శాస్త్ర వైద్యుడు మనిషికి అమర్చిన కృత్రిమ హృదయం పరిమితకాలంమాత్రమే పనిచేయ గలిగినవి. అంతేగాక, యీకృత్రిమ హృదయాన్ని పనిచేయించడానికి మానవ శరీరం వెలువల అమర్చిన యంత్రాలు పాలా బరువయినవి. రోగి జీవిత రేఖకు బంధింపబడి ఉన్న యీ యంత్ర సామగ్రి మూలంగా రోగి చలనం పరిమితమై పోయింది. అందువల్ల సోవియట్ శాస్త్రవేత్తలు దీర్ఘకాలం మనగలిగి, రోగి సంచలనాలకు వీలుమాత్రంఅవరోధంగాని అతి చిన్న యంత్రాలను నిర్మిస్తున్నారు. అత్యంత సమర్థవంతంగా పరిగణించబడే యీ కృషి తొలుత జంతువులపై ప్రయోగాలతో రెండు, మూడేండ్లలో ప్రారంభమవుతుంది.

స్వర్గీయ గణపతిశాస్త్రికి యామిజాల శ్రద్ధాంజలి

మద్రాసు, జనవరి 7 : వృద్ధమిత్రుడు శ్రీ పిలకా గణపతిశాస్త్రి దివంగతుడయ్యాడని పత్రికలో పదిని దిగులుతో దిగ్భ్రాంతి చెందాను. ముప్పై సంవత్సరాల స్నేహం వదిలిపోయిందని కళ్లు తుడుచుకున్నాను అని శ్రీ యామిజాల పద్మనాభస్వామి తమ సంతాప సందేశంలో తెలిపారు.

శ్రీ స్వామి ఇంకా ఇలా వ్రాశారు: అమాయకుడు, అమాయకంగానే కాలం గడిపాడు. కలంలోకూడా వక్రతలేదనిని రచయిత. మంచి రచయితగా వలుగురిచే అనిపించుకున్నాడు. ఏ ముహూర్తాన రాజమహేంద్రవరం విడిచి మద్రాసు చేరాడోగానీ, అనాటి మంచి పత్రికా సంపాదక వర్గంలో కాలు నిలద్రొక్కుకుని వలుదెసలా తన రచనలు వ్యాపింపచుకున్నట్లు చేసుకున్నాడు. శిల్పిలో తేరినా పేరు గడించుకున్నది ఆంధ్ర పత్రిక సంస్థలోనే.

మహాభారత,దేవీభాగవత రచనలచే పత్రికా పాటకులకు ప్రాచీన రచనాపక్తిని పెంపొందింపచేసిన మనీషి. ఆ రచనలకు చేయూత యిచ్చిన ఆంధ్రపత్రిక సంప్రదాయజ్ఞులందరిచే విశిష్ట ప్రశంసనందుకున్నదవడం సామాన్యోక్తి.

శ్రీ గణపతిశాస్త్రి ప్రాచీన గాథాలపారిని ఆంధ్ర వారపత్రిక ప్రకటించి పాటకులకు ప్రత్యేక ప్రాచీన పథగామిత్వాన్నికలిగించింది.

చిన్నవాటి గేయ రచనతో, పద్య రచనతో నవ్యసాహిత్య పరిషత్తు సాహితి సమితి వంటి సాహితీ సంస్థలలో ప్రముఖుల పజ్ఞనుతశక్తికొక స్థానం సంపాదించుకున్న కవి శ్రీగణపతిశాస్త్రి.

దేవులపల్లి కృష్ణ శాస్త్రి, తల్లావజ్ఝల శివశంకరశాస్త్రి, బెజవాడ గోపాలరెడ్డి మున్నగు సుప్రసిద్ధ కవివందిత మండలికి ఆత్మీయుడుగా అలరారిన అద్వితీయుడు.

వవలా రచయితగా కూడా నామమైన పేరు తెచ్చుకున్నాడు. గ్రంథ సమీక్షలలో నొప్పింపక తానొప్పక కలంపడవేసిన వీరు లందరికీ అందం కలిగించేది.

రేడియో ధార్మిక కాలుష్యంపై అదుపు

తిరుపతి, జనవరి 7 : అణుశక్తి సంస్థల ద్వారా నీరు, గాలిలో సంభవించు రేడియో ధార్మిక కాలుష్యపు అదుపు పరిసరాల శాఖ పరిధిలోని విషయమేనని కేంద్ర డిప్యూటీ మంత్రి శ్రీ దిగ్విజయసింగ్ ఇచట అన్నారు. ఇది 1962 అణుశక్తి చట్టానికి విరుద్ధమనే వాదాన్ని ఆయన ఖండించారు. జల, వాయు కాలుష్యాలకు సంబంధించిన ఇటీవలి చట్టాల ప్రకారం రేడియో, ధార్మిక కాలుష్యంలో నవో అన్ని రకాల కాలుష్యాల అదుపు తమ శాఖ బాధ్యతేనని ఆయన అన్నారు.

వడమటి కనుమలలో వలెనే తూర్పు కనుమలలో కూడా పరిసర జీవ జాతికి సంబంధించి పరిశీలక బృందం ఏర్పాటు చేయబడిందని ఆయన అన్నారు.

ఈ బృందం తమిళనాడులోని నత్య మంగళం నుండి ఒరిస్సాలోని సాందిపాల్ వరకుగల జీవ జాతి అలవాట్లను గురించి పరిశీలిస్తుంది. తీర భూములు కోతకు గురి కాకుండాను, తీర ప్రదేశాలలో జీవ పదార్థములు అభివృద్ధి పరచి, ఇంధన వనరుగా రూపొందించడానికి సంబంధించి చర్యలు సూచిస్తుందిఅని ఆయన చెప్పారు.

సముద్ర కాలుష్య నివారణకు సంబంధించి కొత్త చట్టాన్ని రూపొందించాలని కేంద్రం యోచిస్తున్నదని ఆయన అన్నారు.

శ్రీశైలం వద్ద జాతీయ పవాన్ని పెద్ద వ్యక్తిని ఆశ్రయంగా ఏర్పాటు చేయవలసిందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సూచించామని ఆయన అన్నారు.

దేశంలో జాతీయ పక్షులుగా పేర్కొనేందుకు 4, 5 రాష్ట్రాలు పక్షులను సూచించాయని, ఆంధ్ర శాసనసభ్యులు అంగీకరిస్తే గూడు కొంగను జాతీయ పక్షిగా ప్రకటించవచ్చునని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖకు ఎదురవుతున్న సమస్యలనుగురించి ప్రస్తావిస్తూ ఆయన, పోడు వ్యవసాయం' రిజర్వుడు అడవుల్లో సైతం అంతు లేకుండా నశువులను మేపడాన్ని పేర్కొన్నారు.

తమ ఎన్నికల పర్యటనలకి ఏ ఒక్క ప్రతిపక్షము పరిసరాలకు సంబంధించిన సమస్యలను ప్రస్తావించకపోవడం విచారకరమని ఆయన అన్నారు.

కాబ్ సింధు శాఖలో ఉప్పెన శక్తి కేంద్రం స్థాపనకు పరిశీలన

తిరుపతి, జనవరి 7: కాబ్ సింధుశాఖలో ఉప్పెన శక్తి కేంద్రం నెలకొల్పే అవకాశాన్ని గురించి కేంద్ర జల విద్యుత్ పరిశోధనా సంస్థ (సి. డబ్ల్యు. డి. ఆర్. ఎస్) జరిపిన పరిశీలన పూర్తయింది. పూనాలోని ఈ సంస్థ ప్రెంచి నిపుణులతో సంప్రదించి, ఈ పరిశీలన జరిపింది.

సంస్థ జాయింటు డైరెక్టరు డా. పి. తారాపాల్ ఈ విషయాన్ని విన్న ప్రెస్కు కాన్ఫరెన్సులో వెల్లడించారు. కాంబేసింధుశాఖ, సుందర్ బన్స్‌లలో మరి రెండు ఉప్పెన శక్తి కేంద్రాలు నెలకొల్పేందుకు స్థలాలు ఎంపిక చేయబడ్డాయి.

కాంధ్లాలో 7 మీటర్ ఎత్తున ఉప్పెన రావడం, భావనగర్‌లో 11 మీటర్ల ఎత్తున కలకత్తా, దేవులో 5 మీటర్ల ఎత్తున ఉప్పెన రావడం వల్ల ఈ స్థలాలు ఉప్పెన శక్తి కేంద్రాలు నెలకొల్పడానికి అనుకూలంగాభావించబడిందని ఆయన అన్నారు.

యజమానులతో తగాదా: హోటల్ వర్కర్ల దాడి

బొంబాయిలోని ఒక పెద్ద హోటలులో రిట్రెంచ్ చేయబడిన కొంతమంది వర్కర్లు యీ వారం మొదటిరోజున సోడా బుడ్డు, ఇనుప కడ్డీలు పట్టుకొని దండయాత్ర చేశారు. కోలాబా ప్రాంతంలోని యీ హోటలులో పనిచేస్తున్నవారిని వీళ్ళు కొట్టడమేగాక, హోటలులో చేతికందిన ప్రతివస్తువును చితగ్గొట్టారు. పోయినడాది సెప్టెంబర్‌లో యీ హోటలు యజమానులు 54 మంది పనివారిని రిట్రెంచ్ చేశారు. దరిమిలా అందులోని 6గురిని పనిలో పెట్టుకున్నారు. చివరికి వర్కర్ల ఉద్యమం హింసాత్మక మలుపు తీసుకుని యీదాడులు జరిగింది.

మాజీ వర్కర్ల చేతిలోదెబ్బలు తిన్న వారిలో నలుగురు తీవ్రమైన గాయాలతో ఆసుపత్రి పాలైనారు.

ఆంధ్రప్రదేశ్ శాసనమండలికి కొత్తగా నామినేట్ అయిన శ్రీ ఎం. ఆర్. శ్యామ్‌రావు, శ్రీ నాగేశ్వరరావు, శ్రీ యూనుస్ కురేషి. ప్రమాణస్వీకారానంతరం తీసిన ఈ చిత్రంలో మండలి అధ్యక్షుడు శ్రీ ముఖాసిర్ పాషా కూడా చూడవచ్చు.

హిమయత్ నగర్‌నుంచి ఎన్నికైన తె. దే. అభ్యర్థి గౌడ్ హఠాన్మరణం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 7:

హిమాయత్ నగర్ నియోజక వర్గం నుంచి ఎన్నికైన తెలుగుదేశం అభ్యర్థి శ్రీ జి. నారాయణరావుగౌడ్ తమ పార్టీకి అత్యధిక మెజారిటీ లభించిందన్న, ఆనందం పట్టలేక గుండెపోటు కావడంతో శుక్రవారం తెల్లవారుజామున చనిపోయారు. ఆయన వయస్సు 54 సంవత్సరాలు. ఆయనకు భార్య, ముగ్గురు కుమారులు, ఒకకుమార్తె వున్నారు.



తెలుగుదేశం ఆరంభంనుండి ఈ పార్టీలో వుంటూ జంటనగరాలు రంగారెడ్డి జిల్లాలలో పార్టీని పటిష్టం చేసేందుకు తీవ్రంగా కృషిచేశారు. ఆయన తెలుగుదేశం జంటనగరాల శాఖకు ఇన్‌చార్జి. శ్రీ ఎన్. టి. రామారావుకు చాలా సన్నిహితులుగా వున్నారు.

శ్రీ నారాయణరావు గౌడ్ హఠాన్మరణం తెలుగుదేశం కార్యకర్తలను దిగ్భ్రాంతులను చేసింది.

పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్. టి. రామారావు, శ్రీ నాదెండ్ల భాస్కరరావు, వేలాది మంది కార్యకర్తలు బంజారా హిల్స్‌లోని ఆయన ఇంటికి వెళ్ళి శ్రద్ధాంజలి ఘటించారు, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

శ్రీ గౌడ్ మృతికి సంతాప సూచకంగా రామ్‌కోఠి, బడేబజార్, సుల్తాన్‌బజార్ లలో దుకాణాలు మూసివేశారు. కార్యకర్తలు నల్లదుస్తులు ధరించారు.

థియేటర్‌లో మంటలు: ముగ్గురు మృతి

టోక్యో, జనవరి 7:

పశ్చిమ జపాన్‌లోని ఒక స్ట్రిప్‌టీజ్ థియేటర్‌లో అగ్ని ప్రమాదం సంభవించి ముగ్గురు దాస్తరు మరణించారని, మంటలు ఐదు భవనాలకు వ్యాపించాయని పోలీసులు తెల్పారు.

మంటలు సుండి తప్పించుకుని బైటికి రావడానికి ప్రయత్నించినప్పుడు మరో ఇద్దరు గాయపడ్డారు.

టోక్యోకు నైరుతి దిశగా 500 కిలోమీటర్ల దూరంలో కోస్తానగరం టోకుషిమాలో ఈ అగ్ని ప్రమాదం జరిగింది. మరణించిన వారిలో స్ట్రిప్‌టీజ్ నాట్యం చేసే ఇద్దరు బారికలు. 53 ఏళ్ళ వయసు కలిగిన నాట్యగాడు ఉన్నట్లు పోలీసులు తెల్పారు.

తూపాకీ ప్రేలి కానిస్టేబుల్ మృతి

బెంగుళూరు, జనవరి 7:

హాసన్‌జిల్లా హులెనరసీపూర్‌లో ఒక తుపాకీలో గుళ్ళు నింపుతున్నప్పుడు అనుకోకుండా అది ప్రేలి ఒక కానిస్టేబుల్ మరణించారని గురువారం రాత్రి ఇదటికి అందిన సమాచారం తెల్పుతున్నది.

నన్న కాంగ్రెస్ (ఐ) అభ్యర్థి శ్రీ కె. కుమారస్వామి పోలింగ్ బూత్ నుండి వస్తున్నప్పుడు ఒక గుంపు ఆయనపై దాడి చేయడానికి ప్రయత్నించిందని, ఆ సందర్భంలో ఈ దుర్ఘటన జరిగిందని తెలుస్తున్నది.

ఒక కానిస్టేబుల్ గుంపును చెదరగొట్టాడు అతడు తుపాకీని లోడ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు అది ప్రేలి మరో కాలిస్టేబుల్ గాయపడ్డాడు అతడిని ఆస్పత్రిలో చేర్చగా అక్కడ మరణించాడు.

బండా, జనవరి 7:

ఇదటికి 40 కిలో మీటర్ల దూరంలో బండా-బహేరా రోడ్డుమీద ప్రయాణికులతో క్రిక్కిరిసి ఉన్న ఒక ప్రైవేటు బస్సుఒక ట్రక్కుతో ఢీకొని ఆరుగురు అక్కడకక్కడ మరణించారు. మరో 25 మంది తీవ్రంగా గాయపడ్డారు.

త్రిపురలో మళ్లీ వామపక్ష ప్రభుత్వం

అగర్తల, జనవరి 7

త్రిపురలో మార్క్సిస్టుల నాయకత్వంలోని వామ పక్షాల సంఘటన తిరిగి అధికారంలో కివచ్చింది. ఈ ప్రంటుకు కాంగ్రెస్ సంస్థలో కచ్చితమైన మెజారిటీ లభించింది.

మొత్తం 60 స్థానాలలో ప్రంటుకు 39 స్థానాలు వచ్చాయి, అందువల్ల మరో ఐదేళ్ళపాటు సి. పి. ఎం. నాయకత్వంలోని ప్రంటు ప్రభుత్వం రాష్ట్రంలో పరిపాలన సాగిస్తుంది.

ప్రంటులోని ప్రధాన పక్షమైన సి. పి. ఎం. ఒక్కటే ఇంతవరకు 37 స్థానాలను గెలుచుకున్నది. ప్రంటులోని మరో పక్షం ఆర్. ఎస్. పి. కి రెండుస్థానాలు లభించాయి. ఆర్. ఎస్. పి. అసలు రెండుస్థానాలకే పోటీచేసింది. ఈ ఇద్దరిలో జైలు మంత్రి శ్రీ జోగేష్ చక్రవర్తి కూడా ఉన్నారు.

పోయిన శాసనసభలో కాంగ్రెస్ (ఐ) కి ప్రాతినిధ్యమేలేదు. కాని ఇప్పుడు కాంగ్రెస్ (ఐ) 12 స్థానాలు గెలుచుకున్నది. కాంగ్రెస్ (ఐ) ఎన్నికల పొత్తు కుదుర్చుకున్న త్రిపుర ఉపజాతి జనాసమితి ఆరు స్థానాలను గెలుచుకున్నది. పోయిన శాసనసభలో ఈ పార్టీ సభ్యుల సంఖ్య నాలుగు మాత్రమే, ఇద్దరు కాంగ్రెస్(ఐ) తిరుగుబాటుదారులు ఇండిపెండెంట్లుగా పోటీ చేసిగెలిచారు. అధ్రూబంగాలి 1 సీటు గెలుచుకుంది.

భారత్ 3 వికెట్ల నష్టానికి 181.

హైదరాబాద్, జనవరి 7:

భారత-పాకిస్తాన్ జట్లమధ్య ఇక్కడ జరుగుతున్న మూడవ ట్రేట్ టెస్టు పోటీలో నేడు ఆట 4 వ రోజున, ఆట ముగిసే సమయానికి భారతజట్టు తమ రెండవ ఇన్నింగ్స్‌లో మూడు వికెట్ల నష్టానికి 181 పరుగులు చేసింది. గవాస్కర్ 78 పరుగులతోను, అమర్‌నాథ్ 74 పరుగులతోను ఆడుతున్నారు.

భారతజట్టు తమ మొదటి ఇన్నింగ్స్‌లో పాకిస్తాన్ జట్టుకంటే 280 పరుగులు వెనుకబడివున్న విషయం వాకబులు పడింది.

అంతఃకలహాలు (ఇంకాం)ఓటమికి కారణం.గవాయ్‌వ్యాఖ్య

అమరావతి, జనవరి 7:

ఆంధ్రప్రదేశ్, కర్నాటక, త్రిపుర ఎన్నికలలో కాంగ్రెస్ (ఐ)కు ఎదురైన మోరవరాజయానికి ఆ పార్టీలోని అంతఃకలహాలు, పేదలు, బలహీనవర్గాల పట్ల ఉదాసీనంగా ఉండటం కారణమని భారత రిపబ్లికన్ పార్టీ (గవాయ్) అధ్యక్షులు శ్రీ ఆర్.ఎస్. గవాయ్ వ్యాఖ్యానించారు.

బ్రిటిష్‌మంత్రివర్గ శాఖల పునర్విభజన

లండన్, జనవరి 7:

బ్రిటిష్ ప్రధానమంత్రి శ్రీమతి థాచర్ రక్షణమంత్రిగా శ్రీ మైకేల్ హాసెల్టిన్‌ను నియమించారు. ఆయనవయస్సు 49ఏండ్లు. ఇంతవరకు ఈ పదవిలోఉన్న శ్రీ జాన్ నాట్ రాజకీయాలనుంచి విరమిస్తున్నారు. శ్రీమతి థాచర్ మంత్రివర్గశాఖల పునర్విభజనలోఇదొకభాగం,మొత్తం 11 మార్పు జరిగాయి. ఉపమంత్రిగావున్న శ్రీ టాం కింగ్‌కు క్యాబినెట్ హోదా ఇచ్చారు.

ఓవర్సీస్ అభివృద్ధిశాఖ మంత్రి శ్రీ నీల్ మార్టిన్ రాజీనామాచేశారు. రక్షణశాఖసహాయమంత్రి శ్రీ వై. కౌంట్ బ్రాంబర్డ్ పదవినుంచి తప్పించబడ్డారు.

కుప్పం

కుప్పంలో తెలుగుదేశం అభ్యర్థి శ్రీ ఎస్. రంగస్వామినాయుడు నెగ్గారు.

మొత్తం ఓట్లు 98715 పోలయినవిట్లు 65821 ఎస్. రంగస్వామి నాయుడు (తె.దే) 38543 బి. ఆర్. దొరసామి నాయుడు (ఇంకాం) 24550

రేడియో స్టేషన్ డైరెక్టర్‌పై అఘాయిత్యం

హైదరాబాద్, జనవరి 7

బి. జె. పి. కార్యకర్తలు కొందరు శుక్రవారం సాయంత్రం హైదరాబాదు రేడియోస్టేషన్‌కు వెళ్ళి స్టేషన్ డైరెక్టరును కొట్టినట్లు చెప్పున్నారు.

పోలీసుల కథనం ప్రకారం బి.జె.పి. కార్యకర్తలు కొందరు రెండు కారులో రేడియోస్టేషనుకు వచ్చారని. మలక్‌పేట నియోజకస్థానంనుంచి తమ పార్టీ అభ్యర్థి గెలుపొందిన విషయం ప్రసారం చేయాలని స్టేషన్ అధికారులను కోరారని తెలిసింది

స్టేషన్ సిబ్బంది బి. జె. పి. కార్యకర్తలతో మాట్లాడుతుండగా వారు స్టేషన్ డైరెక్టర్ శ్రీ రాజారామును కొట్టారట.

రేసులు వాయిదా

హైదరాబాద్, జనవరి 7:

కర్ఫ్యూ కారణంగా శనివారం మలక్‌పేటలో జరిగే గుర్రపు పందాలు వాయిదా పడ్డాయి. హైదరాబాద్ రేస్ క్లబ్ కార్యదర్శి శ్రీ కె. యస్. రెడ్డి ఒక ప్రకటనలో ఈ విషయం తెలిపారు.

కర్నాటకలో ప్రభుత్వం ఏర్పాటుకు జనతా-క్రాంతిరంగ ప్రయత్నాలు

బెంగుళూరు జనవరి 7:

జనతా కాంతిరంగ సంఘటన కర్నాటకలో ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి తమ మద్దతును బిజెపి ప్రకటించింది, బిజెపి సిద్ధయ్యను రాష్ట్ర గవర్నర్ శ్రీ గోవిందనారాయణ్‌కు శ్రీ వాజ్‌పేయి లెటర్ద్వారా తెలియజేశారు.

224 సీట్లున్న కర్నాటక అసెంబ్లీలో జనతాక్రాంతిరంగసంఘటనకు వందస్థానాలు లభించాయి. ఇకగాక 17 మంది ఇండిపెండెంట్లలో 12మంది తమకు మద్దతు ఇస్తున్నట్లు జనతా నాయకుడు శ్రీ రామకృష్ణహెగ్డే చెప్పారు బిజెపికి 19 మంది సభ్యులున్నారు.

జనతా రాష్ట్ర విభాగం అధ్యక్షుడు శ్రీ ఎస్. ఆర్. దొడ్డమ్మే శుక్రవారం గవర్నర్‌ను కలుసుకుని మంత్రివర్గం నిర్మాణానికి తమ హక్కును విరించారు.

ఎఐసిసి (ఐ) పరిశీలకుడు శ్రీ బూటాసింగ్ బెంగుళూరులో విలేకరులతో మాట్లాడుతూ సోషలిజం సెక్యులరిజం, ప్రజాస్వామ్యంలో నమ్మకం వున్నవారందరినీ ఇం,కాం. ఆహ్వానిస్తున్నదని చెప్పారు. అయితే ప్రభుత్వం ఏర్పాటు చేయాలనే అదుర్దా తమకులేదిని, నిర్మాణాత్మక ప్రతిపక్షంగా వ్యవహరిస్తామని అన్నారు.

అయితే కాంగ్రెస్ (ఐ)లో ఒక వర్గం ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి పార్టీ ప్రయత్నించాలనే పట్టుదలతో వున్నారు. ఇందుకు వారు అనీతికరమైన పద్ధతులు అవలంభిస్తున్నారని జనతా, బిజెపి, ఆరోపించాయి.

వ్రకటించిన 221 ఫలితాల్లో కాంగ్రెస్(ఐ)కి 80మాత్రమే దక్కాయి జనతా-క్రాంతిరంగ సంఘటనకు వందసీట్లు వచ్చి అతిపెద్ద పక్షంగా అవతరించింది.

మరికొన్ని ఎన్నికల ఫలితాలు

సికింద్రాబాదు

సికింద్రాబాదులో తెలుగుదేశం అభ్యర్థి శ్రీ మేచినేని కృష్ణారావు నెగ్గారు.

మేచినేని కృష్ణారావు (తెదే) 33069 కె. శేషారావు (ఇంకాం) 15128.

మల్కాజ్‌గిరి రాబాదు

మల్కాజ్‌గిరిరాబాదులో తెలుగుదేశం అభ్యర్థి శ్రీ ఎస్. రాజేశ్వర్ గెలిచారు.

మొత్తంఓట్లు 135754, పోలయినవిట్లు 72878.

ఎస్. రాజేశ్వర్ (తెదే) 19603, ఎస్. నరసింహారెడ్డి (జ) 19302.

నిర్మల్

నిర్మల్‌లో తె.దే. అభ్యర్థి శ్రీ బండ్ల భీమారెడ్డి గెలుపొందారు,

మొత్తం ఓట్లు 98788 పోలయినవి 70004 బండ్ల భీమారెడ్డి 39364 పి.గంగారెడ్డి (ఇం,కాం.) 23215.

బూర్గంపహాడ్

బూర్గంపహాడ్ నియోజకవర్గంలో సి.పి.ఐ. అభ్యర్థి డి. కె. అప్పయ్య నెగ్గారు, ఆయనకు 17524 రాగా సమీప ఇండిపెండెంట్ అభ్యర్థి చెందా లింగయ్యకు 15803 వచ్చాయి.

చార్మినార్

చార్మినార్‌లో మజ్లిస్ అభ్యర్థి సుల్తాన్ సలావుద్దీన్ ఒవాసీ గెలిచాడు.

మొత్తం ఓట్లు 124143 పోలైన ఓట్లలో చెల్లే ఓట్లు 79191 సుల్తాన్ సలావుద్దీన్ ఒవాసీ (మజ్లిస్) 50724 అశోక్‌కుమార్ సి. (బి.జె.పి.) 18218

పెనుగొండ

పెనుగొండ నియోజకవర్గంలో తెదే అభ్యర్థి ఎస్. రామచంద్రారెడ్డి నెగ్గారు. ఆయనకు 34731 ఓట్లురాగా, సమీప ఇండిపెండెంటు అభ్యర్థి గంగులనారాయణ రెడ్డికి 19843 ఓట్లు వచ్చాయి.

జలగం ప్రసాదరావు గెలుపు

సత్తుపల్లి నియోజక స్థానంలో ఇం. కాం. అభ్యర్థి శ్రీ జలగం ప్రసాదరావు గెలుపొందారు.

మొత్తం ఓట్లు	109019
పోలయిన ఓట్లు	82609

జలగం ప్రసాదరావు ఇం. కాం. 42494 తుమ్మల నాగేశ్వరరావు తె. దే. 36478.

అమరనాథరెడ్డి ఓటమి

తాండూర్‌పాడు నియోజక స్థానంలో ఎస్. అమరనాథరెడ్డి పరాజితుడైనారు.

మొత్తంఓట్లు	102264
పోలయినవి	79236

సి. హెచ్. సురేంద్ర రెడ్డి (తె. దే) 42249 అమరనాథరెడ్డి (ఇం. కాం) 36277

కడప

కడప నియోజకస్థానంలో తె. దే. అభ్యర్థి శ్రీ రామముని రెడ్డి గెలుపొందారు.

మొత్తం ఓట్లు 145208, పోలయినవి 93124, రామముని రెడ్డి (తె. దే) 54402, రంగారెడ్డి (ఇం. కాం) 17327.

కార్వాన్

కార్వాన్‌లో మజ్లిస్ అభ్యర్థి శ్రీ బకీర్ అహ్మద్ గెలిచారు. మొత్తంఓట్లు 112261 పోలయినవి 73102 బకీర్ అహ్మద్(మజ్లిస్) 32380 నందకిశోర్ (బి జె పి) 22707.

సత్యవేడు (ఎస్.సి.)

సత్యవేడు (ఎస్. సి.) నియోజకవర్గంలో తె.దే. అభ్యర్థి మనోహర్ తలారి నెగ్గారు, ఆయనకు 42168 ఓట్లురాగా, సమీప ఇం,కాం. అభ్యర్థి సి. దాసుకి 29633 వచ్చాయి.

డా. రాజశేఖరరెడ్డి గెలుపు

హైదరాబాద్, జనవరి 6

పులివెందుల నియోజకవర్గంలో ఇం. కాం. అభ్యర్థి విద్యామంత్రి డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి గెలుపొందారు. ఆయన తె దే అభ్యర్థి శ్రీ వై. దాలరెడ్డి పై 13 వేల ఓట్ల ఆధిక్యతతో గెలుపొందారు. ఈ నియోజకవర్గంలో కొన్ని గోట్లు శుక్రవారం తిరిగి పోలింగు జరిగింది.

పుంగనూరు

తెలుగుదేశం అభ్యర్థి శ్రీ జగ్గిడి గోపాల్ గెలిచారు; మొత్తంఓట్లు 107309 పోలయినవి 80546 కె. వి. పతి (ఇంకాం) 22961, జగ్గిడి గోపాల్ (తె దే) 41013,

భద్రాచలం (ఎస్ టి.)

సి. పి. ఎం. అభ్యర్థి శ్రీ మూర్ల ఎర్రయ్యరెడ్డి గెలిచారు, మొత్తంఓట్లు 103925 పోలయినవి 62545 ఎట్టి అశ్వపతి (తె దే) 19671 మూర్ల ఎర్రయ్యరెడ్డి (సి ఎం) 22116,

నాగూరు (ఎస్. టి.)

ఇం, కాం. అభ్యర్థి ఎస్. విజయరామరాజు నెగ్గారు. మొత్తం ఓట్లు 92370 పోలయినవి 57630 ఎస్. విజయరామరాజు (ఇం కాం) 25361 పువ్వల సోమన్‌దొర (కాం. ఎస్) 24733.

నరసరావుపేట

తెలుగుదేశం అభ్యర్థి కె. శివ ప్రసాదరావు గెలిచారు. మొత్తం ఓట్లు 133676 పోలయినవి 99753 కె. శివప్రసాదరావు (తె దే) 55100 పి. సుబ్బారెడ్డి (ఇం. కాం) 40513,

ప్రత్తిపాడు

తెలుగుదేశంఅభ్యర్థి ఎం, పద్మనాభం గెలిచారు.

మొత్తంఓట్లు 110911. పోలయినవి 80030.

ఎం. పద్మనాభం. (తెదే) 45976, పి. సుబ్బారావు (ఇంకాం) 31634.

నిడుమోలు

తెలుగుదేశం అభ్యర్థి జి. మల్లికార్జున రావు గెలిచారు.

మొత్తంఓట్లు 104879, పోలయినవి 68824,

కె. రంగారావు (ఇంకాం) 21206, జి. మల్లికార్జునరావు (తె దే) 28064.

పరకాల (ఎస్.సి)

ఇం. కాం. అభ్యర్థి శ్రీ బొచ్చు సమ్మయ్య గెలిచారు.

మొత్తం ఓట్లు 96355, పోలయినవి 66844. పి. జయపాల్ (బిజెపి) 18845, బొజ్జాపల్లి రాజయ్య (తె. దే) 16211, బొచ్చు సమ్మయ్య (ఇం, కాం) 26140.

మడకశిర

మడకశిరలో ఇం. కాం అభ్యర్థి శ్రీ వై. సి, తిమ్మారెడ్డి నెగ్గారు.

మొత్తం ఓట్లు 97856. పోలయినవి 73076. తిమ్మారెడ్డి (ఇం.కాం) 30999, నరసెగౌడు (ఇండి) 25395, గుప్త (తె. దే) 13438,

అందోల్ (ఎస్.సి)

ఇం. కాం. అభ్యర్థి హెచ్. లక్ష్మణ్‌జీ గెలిచారు.

మొత్తం ఓట్లు 98716, పోలయినవి 61115. హెచ్. లక్ష్మణ్‌జీ (ఇం. కాం) 29630, కె. ఈశ్వరీబాయి (ఇండి) 19115.

దెందులూరు

తెలుగుదేశం అభ్యర్థి గెలిచారు.

మొత్తం ఓట్లు 91381, పోలయినవి 66130 జి. సాంబశివరావు (తె. దే) 43572, సీలం భాస్కర్ (ఇం. కాం) 19903.

గుంటూరు-2

గుంటూరు -2 నియోజక స్థానంలో తెలుగుదేశం అభ్యర్థి శ్రీ యస్. వెంకటరత్నం గెలుపొందారు. మొత్తంఓట్లు 113865 పోలయిన ఓట్లు 75210 యస్. వెంకటరత్నం (తె దే) 42472 జి. వీరాంజనేయ శర్మ (ఇం. కాం) 12703

హరిశ్చంద్రపురం

హరిశ్చంద్రపురం నియోజక స్థానం నుండి తె. దే అభ్యర్థి శ్రీ కె. ఎర నాయుడు గెలుపొందారు.

మొత్తం ఓట్లు 96574 పోలయినవిట్లు 69881 కె. ఎర్రనాయుడు (తె. దే) 42284 కె. అప్పలనరసింహ భక్త (ఇం. కాం) 18094

కాకినాడ

కాకినాడ నియోజకస్థానంలో తెలుగుదేశం అభ్యర్థి ఎం, గోపాలకృష్ణ గెలుపొందారు.

మొత్తంఓట్లు 129861, పోలయినవిట్లు 89080.

ఎం. గోపాలకృష్ణ (తెదే) 69499. ఎం. స్వామి (ఇంకాం) 13868,

చీరాల

చీరాల నియోజకస్థానంలో తెలుగుదేశం అభ్యర్థి చింతా సాంబు విజయం సాధించారు.

మొత్తంఓట్లు 133603, పోలయినవి 84266.

చింతాసాంబు (తెదే 50205, బండ్ల బాలవెంకటేశ్వర్లు (ఇంకాం) 16518.

చీపురుపల్లి

తెలుగుదేశం అభ్యర్థి త్రిపురాన వెంకటరత్నం గెలిచారు.

మొత్తంఓట్లు 99058, పోలయినవి 69650.

జి. శ్రీరాములునాయుడు (ఇంకాం) 19318. త్రిపురాన వెంకటరత్నం(తెదే) 41887.

నర్సీపట్నం

ఇం. కాం. అభ్యర్థి రాజాసాగి రామచంద్రరాజు గెలిచారు.

మొత్తంఓట్లు 102284, పోలయినవి 77975.

చింతకాయలఅయన్నపాత్రుడు(తెదే) 35490. రాజా సాగి రామచంద్ర రాజు (ఇం కాం) 37498

తాడికొండ(ఎస్సి)

తెలుగుదేశం అభ్యర్థి కె. ఆర్.పుష్పరాజు గెలిచారు.

మొత్తంఓట్లు 112873. పోలయినవి 72127

టి అమృతరావు (ఇంకాం) 16501. కె. ఆర్. పుష్పరాజు (తెదే) 42987.

చింతలపూడి

ఇండిపెండెంటు అభ్యర్థి కోటగిరి విద్యాధరరావు గెలిచారు.

మొత్తంఓట్లు 99458, పోలయినవి 77103.

కె. ఎల్. ఎన్. రాజు (తెదే) 23142 కె. విద్యాధరరావు (ఇం) 30329

డిచ్‌పల్లి

డిచ్‌పల్లిలో తె. దే. అభ్యర్థి శ్రీ మండల్ ఎం. కె. థామస్ చౌదరి గెలుపొందారు.

మొత్తం ఓట్లు-90095, పోలయినవి 65123, థామస్ చౌదరి తె.దే - 29687, ఎ. దాలరెడ్డి ఇం.కాం. 25877.

నాగారం(ఎస్.సి.)

తెలుగు దేశం అభ్యర్థి ఉండ్రు కృష్ణారావు నెగ్గారు.

మొత్తం ఓట్లు: 90305, పోలయినవి: 69225. ఉండ్రు కృష్ణారావు (తె.దే) 41860. ఎస్. గణపతిరావు (ఇం.కాం) 24095.

కొత్తపేట

తెలుగు దేశం అభ్యర్థి శ్రీ చిర్ల సోమసుందరరెడ్డి గెలిచారు.

మొత్తం ఓట్లు 93969, పోలయినవి 7441., కోసూరి రామకృష్ణంరాజు(ఇం కాం) 19185, బండారు సత్యనారాయణ మూర్తి (ఇం) 13765

కొత్తగూడెం

తెలుగుదేశం అభ్యర్థి శ్రీ కోనేరు నాగేశ్వరరావు గెలిచారు.

మొత్తం ఓట్లు 105239 పోలయినవి 74503 చేకూరి కాశయ్య (ఇం. కాం) 21895 కోనేరు నాగేశ్వరరావు (తె.దే.) 30780.

పాతపట్నం

తెలుగుదేశం అభ్యర్థి శ్రీతోట తులసీదాస్‌నాయుడు గెలిచారు

మొత్తం ఓట్లు 87335 పోలయినవి 65745 తలపట మోహనరావు ఇం,కాం. 17923 తోట తులసీదాస్ నాయుడు (తె.దే.) 24264.

చిలకలూరిపేట

తెలుగుదేశం అభ్యర్థి శ్రీ కాణాకృష్ణ మూర్తి గెలిచారు.

మొత్తం ఓట్లు 131198 పోలయినవి 90579 కాణా కృష్ణమూర్తి (తె.దే.) 56312 కోమెపల్లి సాంబయ్య ఇం.కాం. 32146.

చెరియాల్

తెలుగుదేశం అభ్యర్థి శ్రీ నిమ్మరాజి రెడ్డి గెలిచారు;

మొత్తం ఓట్లు 93000 పోలయినవి 61119 నిమ్మ రాజిరెడ్డి (తె.దే.) 27995 గోర్ల సిద్దయ్య (ఇం,కాం.) 20155,

మార్కాపురం

మార్కాపురం నియోజక వర్గంలో తె. దే. అభ్యర్థి కె. వి. నారాయణరెడ్డికి 40,302 ఓట్లురాగా సమీప ఇంకాం అభ్యర్థికి 20949 వచ్చాయి.

వినుకొండ

వినుకొండ నియోజక వర్గంలో ఇండిపెండెంట్ అభ్యర్థి గోగినేని వెంకటేశ్వరరావు నెగ్గారు. ఆయనకు 25754 ఓట్లురాగా సమీప ఇం కాం అభ్యర్థి ఆవుదారి వెంకటేశ్వర్లుకి 25339 ఓట్లు వచ్చాయి.

నందిగామ

నందిగామ నియోజక వర్గంలో తె.దే. అభ్యర్థి వసంత నాగేశ్వరరావు నెగ్గారు. ఆయనకు 37,117 ఓట్లురాగా, సమీప ఇం. కాం అభ్యర్థి మక్కపాటి వెంకటేశ్వరరావుకి 26619 వచ్చాయి.

ఉత్తరాపల్లి

ఉత్తరాపల్లి నియోజక వర్గంలో తె.దే. అభ్యర్థి కొల్లా అప్పల నాయుడు నెగ్గారు. ఆయనకు 41448 వోట్లు రాగా సమీప ఇంకా అభ్యర్థి కె. డి. ఎస్. పద్మనాభ రాజుకి 17119 వచ్చాయి.

పాలకొండ

పాలకొండ నియోజకవర్గంలో తె.దే. అభ్యర్థి గోనిపాటి శ్యామారావు నెగ్గారు. ఆయనకు 34670 ఓట్లురాగా సమీప ఇంకా అభ్యర్థి జంపు లచ్చయ్యకు 15585 వచ్చాయి.

అలూరు

తెలుగుదేశం అభ్యర్థి శ్రీ దేవవాడ పాపిరెడ్డి గెలిచారు,

మొత్తం వోట్లు	11179
పోలయినవి	68448

దేవవాడ పాపిరెడ్డి (తె.దే.) 39578, రేపాల దివాకర రామిరెడ్డి ఇం, (కాం) 23981.

ఉండి

తెలుగుదేశం అభ్యర్థి శ్రీ కలిదిండి రామచంద్రరాజు గెలిచారు.

మొత్తం వోట్లు	105880
పోలయినవి	76188

కలిదిండి రామచంద్రరాజు (తె. దే) 53944, గొట్టు ముక్కల రామచంద్ర రాజు (ఇం,కాం) 20313.

తుంగతుర్తి

సి, పి ఎం, అభ్యర్థి శ్రీపతి మల్లు స్వరాజ్యం గెలిచారు.

మొత్తంఓట్లు 110231 పోలయినవి 72249 కేతి రెడ్డి విజయసేన రెడ్డి (ఇం. కాం) 17568. మల్లు స్వరాజ్యం (సి, పి. ఎం.) 19465

అద్దంకి

తెలుగుదేశం అభ్యర్థి డా॥ బచ్చిన చెంచు గరటయ్య గెలిచారు.

మొత్తంఓట్లు 115534 పోలయినవి 83460 దరణం బలరామకృష్ణ మూర్తి (ఇం. కాం) 37674 డా॥ బచ్చిన చెంచు గరటయ్య (తె. దే) 41068.

కొండెపి

తెలుగుదేశం అభ్యర్థి శ్రీ మోదు పోయిన మూల కొండయ్య గెలిచారు.

మొత్తం ఓట్లు 115203. పోలయినవి 72619, గుండుపనేని పట్టాభి రామస్వామి చౌదరి (ఇం. కాం) 23567, మోదు పోయిని మూలకొండయ్య (తె. దే) 26983,

కడియం

తెలుగుదేశం అభ్యర్థి శ్రీ గిరిజాల వెంకట స్వామి నాయుడు గెలిచారు.

మొత్తం ఓట్లు 127410, పోలయినవి 88567, గిరిజాల వెంకట స్వామి(తె,దే) 51502, బత్తిన సుబ్బారావు (ఇం.కాం) 27682,

జంట నగరాలలో సినిమాలు

తెలుగు:

ప్రళయ గర్జన - శారదరామ
రాజేశ్వర్, విమల్.శ్యామ్, సత్యం, రాధిక, కోటార్క్, రాజ్యలక్ష్మి.
సవాల్ - శారదా, అప్పర్, సోబుల్.
కుమారరాజా - శ్రీలక్ష్మీటాకీస్
పిల్లా రంగా - స్వామి
ప్రళయ రుద్రుడు - బాలాజీ
వరకట్నం - షామ్
నవోదయం - సంధ్య-70, శోభన, తిరుమల, మీరాడీలక్స్, శేష్‌మహల్.
మనిషికో చరిత్ర - వెంకటేశ-70, మీరా, శ్రీదేవి.
అడవిరాముడు - రామ్
బొబ్బిలి పులి - శ్రీ కృష్ణచిత్రమందిర్
యువరాజు - సుదర్శన్ 70 (సినిమా స్కోప్), అంజలి.
బలిదానం - బసంత్, చిత్రాణి.
పెళ్ళిచూపులు - దీపక్‌మహల్, పారడైజ్,
దేవత - సత్య
వందంటికాపురం - సుదర్శన్ 35, త్రికూటం - శాంతి
ఈనాడు - సంధ్య-35, అలంకార్.
కలవారి సంసారం - దేవి 70.
తరంగిణి - సంగం
ఇరవట్టం వచ్చిన పతివ్రతలు - సుదాన్.
లాలి కోరికలు - సాగర్,

హిందీ:

అమ్మో సామ్మో - యశోధరా.
దో అన్‌జానే - ఆనంద్.
ధమార - నవరంగ్, కృష్ణ, మనోహర్
ఖుదా అవుర్ జానేదో - పర్‌హీన్, సెటరాత్. అల్కా, సురాత్, అంబ, వైకైలైన్, గోకుల్, రాజాడీలక్స్, శ్రీ రమణ.
బోరాబాగత్ - రామకృష్ణ-35
అజాద్ - దిల్‌షాద్
జంట హవాత్‌దార్ - లత
బనిన్‌టీ - ప్రకాష్
రాజ్‌కుమార్ - మినీపాలస్
ఇజ్జత్ - మినర్వా
డిస్కోడాన్సర్ - ప్రకాంత్. పరమేశ్వరి 35,
గంగామేరిమా, వెంకటరమణ 70, విక్రాంతి.
సావన్‌బాదో - అశోక్
విధాత - రామకృష్ణ 70, మంజు. సుధా డీలక్స్,
లాహిరిస్ - పప్పు 35
ఏతో కమాల్ హోగయా - జమ్మాద్
శక్తి — ప్రభాత్-35
నికా - సంతోష్ 70
నమక్ హలాల్ - మహేశ్వరి

ఇంగ్లీషు:

మెటిఫోర్ - పాజా
సమ్మర్ ఆఫ్ '42 - శ్రీనివాస
సెన్షియస్ తుమ్ మైన్ - స్టెర్లింగ్
కిస్సీ మి అగైన్ - టివోలి.
ఇట్స్ హాట్ పారడైజ్ - లిబర్టీ
స్ట్రేంజర్స్ - సంగీత్ 70.
స్కూలర్ హై - అమరావతి70
డియంగ్ మాస్టర్ - ప్రభాత్70
ఎంటర్ ది నిన్జా - రాయల్
టాప్ 2 - కిషోర్
సి లవ్ స్టోర్యా - లైట్‌హవుస్
ది సైలెన్స్ - క్రింలాండ్
మర్డర్ అన్ ది

ఉదయం సినిమాలు

తెలుగు:

చెప్పింది దిస్తా - శ్రీ లక్ష్మి టాకీస్
సంసారం-సంతానం - శాంతి
ప్రళయ గర్జన - సంధ్య-35,
నవోదయం - ప్రకాశ్
మనిషికో చరిత్ర - ప్యారడైజ్
జమీందార్ - లిబర్టీ
గుణవంతుడు - కల్పన
ఉషాపరిణయం - సుదర్శన్ 70
నలదమయంతి - దీపక్ మహల్
విజయం నీదేనిస్తా - బసంత్
జై సంతోషిమాత - బాలాజీ
అనంతరాగాలు - పద్మిత్
జగన్మోహిని - శ్రీదేవి
ఇల్లు ఇల్లాలు - అంబ 70
కొత్తపేటరౌడీ - తిరుమల
మిస్సమ్మ - శ్రీనివాస 35
గూఢచారి 116 - వెంకటరమణ 70
సీతాకోకచిలుక - పరమేశ్వరి 35
గుండమ్మ కథ - వెంకటేశ 70
పట్నం వచ్చిన పతివ్రతలు — అంజలి (మ. 12 గం.)
గడుసరేశ — శ్రీ కృష్ణచిత్ర మందిర్
ఓ ఆడది ఓ మగాడు - సటరాత్
బలిదానం - లత
పెళ్ళి చూపులు అమరావతి 70
పొట్టేలు పున్నమ్మ - గోకుల్
పల్లెటూరి సింహం-సుభాష్, మనోహర్
మొండిఘటం - రాజేశ్వర్ (12-00)
కొత్తనీరు - సుదర్శన్ 35
భక్త ఖ్యానదేవ - సంధ్య 70, అంజలి (ఉ. 10-15గం.)
త్రికూలం - మంజు, విక్రాంతి
కదలి వచ్చిన కనకదుర్గ - దేవి 70, రాజేశ్వర్.
దొరికితేదొంగలు - సంగం

హిందీ:

గంగా మేరి మా - సంగీత్
దో రాహ - ప్లాజా
మదినేకిగలియాన్ - రాజాడీలక్స్
కలియుగ్ - ఆనంద్
లగామ్ - అశోక్
మైనసే మైహూ - ప్రభాత్ 35
పర్దేశ్ కి పీచ్చే - జమ్మాద్
సావన్ కి ఆసేదో - ప్రభాత్ 70
జానీ ఐ లవ్‌యు - పప్పు 35
చూనౌతి - నవరంగ్
నికా - సమ
భక్త - మహేశ్వరి
హమారి బహూఅల్కా - సంతోష్ 70
బోటీఐహెన్ - సంగీత్70

ఇంగ్లీషు:

రేస్ విత్ ది డెవిల్ - ప్రభాత్-70 (1-45)
కారీ ఆన్ బిహైండ్ - సంగీత్ (1-45)

తమిళం:

ఎల్లాం ఇన్‌బమయం - టివోలి.
పారమగలై పర్ - ఆనంద్, స్టెర్లింగ్,

సినిమా రంగంలో శ్రీ మహావిష్ణు పాత్రలో ఎన్. టి. రామారావు

రామారావు జీవితసంగ్రహం

శ్రీ నందమూరి తారకా రామారావు 1923 మే 28 న కృష్ణాజిల్లా పామర్రు తాలూకా నిమ్మకూరులో జన్మించాడు. (ఈ తాలూకా ఇంతకు ముందు గుడివాడ తాలూకాలో ఉండేది) తల్లిదండ్రులు స్వర్గీయ వెంకట్రామమ్మ లక్ష్మయ్య చౌదరి, తొలిబుట్టినవారు శ్రీ త్రివిక్రమ రావు.

1933 విజయవాడ మునిసిపల్ హైస్కూలులో చేరి 40లో స్కూలు ఫైనల్ పాసయ్యాడు, ఇంటర్ అక్కడ ఎస్. ఆర్. ఆర్. కాలేజిలో పాసయి బి. ఎ గుంటూరు ఏ. సి కాలేజిలో చేసి పట్టభద్రులయ్యారు, అయనకు 19 ఏట వివాహం అయింది. శ్రీమతి రామారావు పేరు బసవరామ తారకమ్మ.

చిరంజీవులు జయకృష్ణ, శ్రీమతి లోకేశ్వరి, సాయికృష్ణ, మోహన్‌కృష్ణ శ్రీమతి పురందరేశ్వరి, శ్రీ బాలకృష్ణ శ్రీమతి భువనేశ్వరి, శ్రీ రామకృష్ణ, కుమారి. ఉమామహేశ్వరి. జైశంకర్ కృష్ణ శ్రీ రామారావు దంపతుల సంతానం వీరుగాక 10 మంది మనవలు మనమరాండ్రు ఉన్నారు.

మొదటి పాత్ర స్త్రీపాత్రే

ఇంటర్ చదువుతున్న రోజుల్లోనే నాటకాల్లో వేషాలు వేసేవారు. ఆశ్చర్యమేమిటంటే నాటకాల్లో ఆయనధరించిన మొదటి పాత్ర స్త్రీపాత్ర. పలనాటి యుద్ధంలో నాయకి నాగమ్మ.

బి, ఎ అఖరు సంవత్సరం చదువుతున్నవుడు "కీలుగుర్రం" వింధ్యారాణి సినిమాల్లో నటించడానికి స్వర్గీయ సి. పుల్లయ్య ఎన్. టి. ఆర్.ని అహ్వానించారు. చదువు పోతుందనే భయం కొద్దీ ఆయన అహ్వానాన్ని మన్నించలేక పోయారు.

1946లో సబ్ రిజిస్ట్రార్‌గా ఉద్యోగంలో చేరాడు. కొద్దిరోజులే పనిచేశాడు. ఆ తరవాత సినిమా రంగంలో ఆయన అడుగుపెట్టాడు.

శ్రీ ఎల్.వి. ప్రసాద్ దర్శకత్వం వహించిన "మనదేశం"లో ఎన్.టి.ఆర్ మొదట నటించారు. ఆయనకా పేరు అచ్చివచ్చింది. "నా దేశం" "తెలుగుదేశం" బహుశా ఆయనకి నచ్చిన పేర్లే అయిఉండాలి. ఇప్పటిదాకా మొత్తం 300 చిత్రాల్లో ఎన్. టి. ఆర్. నటించారు. ఏక, ద్వి, త్రి, పంచపాత్రాభినయం చేయటం ఆయనకే చెల్లింది. 1959 లో సొంత చిత్ర నిర్మాణసంస్థ స్థాపించారు.

మొదటి సొంత చిత్రం "పిచ్చి పుల్లయ్య" 1957 లో మొదటి పౌరాణిక చిత్రం మాయాబజార్. 1961 లో మొదటిసారిగా దర్శకత్వం. చిత్రం సీతాకల్యాణం. మొత్తం 20 చిత్రాలకు పైగా నిర్మించారు, 10 చిత్రాలకు దర్శకత్వం వహించారు.

1976 లో హైదరాబాదులో రామకృష్ణా స్టుడియోస్ స్థాపించారు.

సాంఘిక సేవ

ప్రజాజీవితంలో ఆయనకెంతో అనుబంధం ఉంది. 1952 లో రాయలసీమ క్షామపీడితుల నిధికి లక్షరూపాయలు 64 లో ముఖ్యమంత్రి సహాయనిధికి లక్ష రూపాయలు 66 లో జవానుల సంక్షేమనిధికి 3 లక్షలు దేశరక్షణ నిధికి 10 లక్షలు 69 లో కోస్తాప్రాంత తుఫాను నిధికి 6లక్షలు 77లో లక్కనేనితో కలిసి 15 లక్షలు ఇచ్చేటట్లుచేసి ఇచ్చారు. 1964లో ఎన్. ఆర్. ధర్మనిధి ఏర్పాటయింది.

1968 లో భారత ప్రభుత్వపద్మశ్రీ బిరుదు పొందిన ఎన్. టి. ఆర్. ని సత్కరించింది.

78లో ఆంధ్రవిశ్వవిద్యాలయం కళాప్రపూర్ణ కిరీటం పీఠాధిపతి ఆయనకు విశ్వవిఖ్యాతనటసార్వభౌమ బిరుదం ప్రసాదించారు.

82 మార్చి29 ఆయన సినీరంగం నుండి రాజకీయరంగంలో ప్రవేశించి తెలుగుదేశం ఆధ్యక్షులయ్యారు.

హైదరాబాద్ మార్కెట్

హైదరాబాద్, జనవరి 7:

హైదరాబాద్ మార్కెట్‌లో ధరలు తగ్గినదిగా వున్నాయి:

బియ్యం:

సుమారి పాతవి	రు. 335.00
కొత్తవి	రు. 260.00
పొంబారు పాతవి	రు. 325.00
కొత్తవి	రు. 250.00
హంస పాతవి	రు. 250.00
హంస కొత్తవి	రు. 240.00
గోధుమలు బిస్కి	రు. 310.00
నర్బత	రు. 300.00
జొన్నలు తెల్లవి	రు. 220.00
పట్టవి	రు 150.00
మొక్క జొన్న	
లోకరి	రు. 135.00
రాగులు	రు. 120.00
పల్లలు	రు. 120.00
ముదాలు	రు 310.00
నువ్వులు	రు. 740.00
పెసలు	రు. ——
మిర్చి మేలిరకం	రు. 680.00
పసుపు కొమ్ములు	రు. 475.00
బాల్టీ.	రు. 525.00
ఉల్లిపాయలు	రు. 85.00
ధనియాలు	రు. 460.00
చింతపండు	రు. 810.00
వెల్లం	
విజయవాడ రకం	రు. 165.00
అనకాపల్లి రకం	రు. 270.00

10 కిలోల పూరగాయల ధరలు:

హిస్సాంగణ—	
బంగాళాదుంపలు	రు. 12.00
టమాటోలు	రు. 14.00
బెండకాయలు	రు. 20.00
వంకాయలు	రు. 12.00
పచ్చిమిర్చి	రు 15.00
పళ్ళమార్కెట్‌లో ధరలు:	
పచ్చఅరటిపళ్ళు డజన్	రు. 25.00
సపోటా 100	95.00
ఆపిల్ 100	
రాయలి డెలీషియస్	రు. 150.00
పుచ్చకాయ	రు. 60.00
దాక్షి కె.జి.అనారపూహా	రు. 5.00
సీడ్‌లెస్	రు. 10.00

రుణం

రు. 20,000 ల వరకు, వ్యాపారాభివృద్ధికి ఆకర్షణీయమైన షరతులపై, భవనములు, వ్యాపారము, షాపులు, భూములు ధియేటర్లు, లిమిటెడ్ కంపెనీలు, పరిశ్రమలు మొదలైనవాని హామీలపై లభించును. వ్రాయండి లేదా సంప్రదించండి.

ఫోన్: 381181 8501811

Swastik Finance Corporation

302-302 V. P. Road Shanti Nivas, 2nd Floor, Prarthana Samaj, BOMBAY - 44.

సువర్ణావకాశం: రు. 140/- లకే ట్రాన్సిస్టర్

ఉన్న వాటిలో ఉత్తమమైన వాటినే కొనండి.

సఫారీ టిక్స్- 83 ఎల్ ఇడి - ఆల్ పర్పస్ ట్రాన్సిస్టర్ - జపానీ సాంకేతిక పరిజ్ఞానం సృష్టి. (డబ్బింగ్ మాజిక్ లైటుతో) యిప్పుడు ఫ్యాక్టరీ ధర రు. 140/- లకే లభించును (పన్నులతోచేరి). పుట్టిన రోజులు, శుభకార్యములు, పెళ్ళిళ్ళు మరియు పండుగల సందర్భాలకు సాటిలేని బహుమతులు. వి. పి. పి. ద్వారా మీ చిరునామాకు పంపబడును. అంగీకరించనిపక్షంలో మీ సొమ్ము 30 రోజులలో వాపసు. రెండేండ్ల గ్యారంటీ. మీ అర్డరు వేసి పంపండి. మీ చిరునామాను ఇంగ్లీషులో లేక హిందీలో వ్రాయండి.



TOKYO ELECTRONICS (AP)

940, Sector 7, Panchaula- 134 109 [Haryana]

కల్వకుర్తిలో జైపాల్ రెడ్డి విజయం

మహబూబ్‌నగర్‌జిల్లా కల్వకుర్తి నుండి జనతాపార్టీ అభ్యర్థి శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి తన సమీప ప్రత్యర్థి ఇం. కాం. కు చెందిన శ్రీ టి.కొమ్మారెడ్డిపై సుమారు 18 వేల ఓట్ల ఆధిక్యతతో గెలిచాడు. జయపాల్‌రెడ్డికి 46045 ఓట్లు పోలయాయి.

అలంపూర్

అలంపూరునుండి తెదే అభ్యర్థి రజనీబాబు నెగ్గాడు. ఆయనకు 35 979 ఓట్లు రాగా ఇం. కాం. అభ్యర్థికి 33011 ఓట్లు వచ్చాయి.

కొడంగల్

కొడంగల్ నియోజకవర్గంనుండి ఇం కాం అభ్యర్థి గుర్నాథరెడ్డి గెలిచాడు. ఆయనకు 33824 ఆయన ప్రత్యర్థి నందారం వెంకటయ్య (ఇం)కు 30466 ఓట్లు వచ్చాయి.

అత్మకూరు

ఆత్మకూరు నియోజక వర్గంలో తె. దే. అభ్యర్థి వెంగళరెడ్డి నెగ్గాడు. ఆయనకు 41897. సమీప ఇం. కాం. ప్రత్యర్థి బి. జంగంరెడ్డికి 26 125 ఓట్లు వచ్చాయి.

మేడ్చల్

మేడ్చల్‌లో ఇం. కాం. అభ్యర్థి తమా వెంకట్రాంరెడ్డి గెలిచాడు.

మొత్తం ఓట్లు 147672 పోలయిన ఓట్లు 98816 తమా వెంకట్రామ్‌రెడ్డి (ఇం. కాం) 34853 టి. ఏ రావ్ రెడ్డి (తె. దే.) 34789.

పాలకుర్తి

పాలకుర్తి నియోజక స్థానంలో శ్రీ వల్లా రామకృష్ణారెడ్డి తెలుగు దేశం అభ్యర్థిగా గెలుపొందాడు.

మొత్తం ఓట్లు 102471, పోలయిన ఓట్లు 69486. వల్లా రామకృష్ణారెడ్డి (తె.దే.) 34873 యం. బలరామిరెడ్డి (ఇం.కాం.) 29168

దొమ్మాట్

దొమ్మాట్ నియోజకవర్గంలో ఇం కాం. అభ్యర్థి బరేపల్లి లింగయ్యనెగ్గాడు ఆయనకు 22307 ఓట్లు రాగా, సమీప తె.దే. అభ్యర్థి దొమ్మాట ఆమచంద్రారెడ్డికి 21988 వచ్చాయి.

గద్వాల

గద్వాలలో ఇం. కాం. అభ్యర్థి శ్రీ డి. కె. సమరసింహారెడ్డి గెలిచాడు.

మొత్తం ఓట్లు	109162
పోలయినఓట్లు	74947

డి. కె సమరసింహారెడ్డి (ఇంకాం) 36326, పాగాపుల్లారెడ్డి (తె దే) 31758.

నారాయణ ఖేడ్

నారాయణఖేడ్ నియోజకవర్గంలో తె. దే. అభ్యర్థి శ్రీ ఎం, వెంకటరెడ్డి నెగ్గాడు.

మొత్తం ఓట్లు 110111 పోలయినవి 87399 శ్రీ ఎం. వెంకటరెడ్డి (తె. దే) 41,319 శ్రీ శివరావు షెట్కార్ (ఇం.కాం) 38,379.

వికారాబాద్(ఎస్.సి)

వికారాబాద్ నియోజక వర్గంలో ఇం.కాం. అభ్యర్థి శ్రీ కె. ఆర్. కృష్ణస్వామి నెగ్గాడు.

మొత్తం ఓట్లు 93.164 పోలయినవి 59.747 శ్రీ కె. ఆర్. కృష్ణస్వామి (ఇం.కాం) 21,915 డాక్టర్ దేవదాస్ ఇండిపెండెంటు 17,080.

చిన్నూరు (షెడ్యు)

చిన్నూరులో సం. వి. ముంబ్ అభ్యర్థి శ్రీ సోతుకు సంజీవరావు గెలిచాడు.

మొత్తంఓట్లు 102496, పోలయినవి 45649

సోతుకుసంజీవరావు 26681, కె. దేవకీదేవి (ఇంకాం) 22515

మెట్‌పల్లి

మెట్‌పల్లిలో ఇం కాం అభ్యర్థి కేవర్తి నేని వెంకటేశ్వరరావు గెలుపొందాడు.

మొత్తం ఓట్లు 98407, పోలయినవి 59698. వర్తి నేని వెంకటేశ్వరరావు 21971, మిర్యాలకృష్ణారావు (బి. ఎస్. డి. టి.) 13990.

మధిర

మధిరలో ఇం.కాం. అభ్యర్థి శ్రీ కీలం సిద్దారెడ్డి ఎన్నికయాడు.

మొత్తంఓట్లు 111851 పోలయినవి 85469. బోడేపూడి వెంకటేశ్వరరావు (సి పి ఎం) 27151 యడవల్లి రామనాథశర్మ (కాం ఐ) 1168 రామినాథం వాసిరెడ్డి (టి డి పి) 17559 కీలం సిద్దారెడ్డి (ఇం కాం) 36338.

బోధ్(ఎస్.టి.)

బోధ్‌లో (ఇంకాం) అభ్యర్థి శ్రీ కాశీరాం మర్సకోలా గెలిచాడు.

మొత్తం ఓట్లు: 79474 పోలయిన ఓట్లు: 61949 కాశీరాం మర్సకోలా (ఇంకాం) 22578 గాంగారెడ్డి వెన్నెల (సి పి.ఐ)13243

కోదాడ

కోదాడలో తె. దే. అభ్యర్థి శ్రీ వీరేపల్లి లక్ష్మీనారాయణరావు ఎన్నికైనాడు.

మొత్తం వోట్లు 113359, పోలయినవి 83178. వీరేపల్లి లక్ష్మీనారాయణరావు (తె. దే) 28760, చందారెడ్డి చింతా (ఇం. కాం) 27605.

మధోలు

మధోలులో ఇం. కాం. అభ్యర్థి శ్రీ గడ్డెన్న గెలిచాడు.

మొత్తం వోట్లు 102525, పోలయినవి 71277. గడ్డెన్న 37679, అర్మూరు హనుమంతరెడ్డి (ఇండి) 23835.

సంగారెడ్డి

సంగారెడ్డిలో ఇండిపెండెంట్ పి. రామచంద్రారెడ్డి నెగ్గాడు.

మొత్తంఓట్లు 130177, పోలయినవి 92219.

పి. రామచంద్రారెడ్డి (ఇం) 37454, పి. వీరారెడ్డి (ఇంకాం) 31760.

ఇబ్రహీంపట్నం

ఇబ్రహీంపట్నంలో శ్రీ ఎ.జి. కృష్ణ (ఇం.కాం.) గెలుపొందాడు.

మొత్తం ఓట్లు 95601, పోలయినవి 70383 ఎ జి. కృష్ణ 33465, తోడే అడయ్య (సి.పి.ఐ) 10988

ఆలేరు (షెడ్యు.)

ఆలేరులో తె.దే. అభ్యర్థి శ్రీ మొటుకు పల్లి నరసింహులు గెలిచాడు.

మొత్తం ఓట్లు 102808, పోలయినవి 69193. మొటుకుపల్లి నరసింహులు 26089. సల్లూరు పోశయ్య (ఇంకాం.) 18914.

బాలాగౌడ్ ఓటమి

ఎల్లారెడ్డి నియోజకస్థానంలో మంత్రి టి. బాలాగౌడ్ తెలుగుదేశం అభ్యర్థి చేతిలో ఓడిపోయాడు.

మొత్తంఓట్లు 98695, పోలయినఓట్లు 71693.

కిషన్‌రెడ్డి (తెదే) 37923,బాలాగౌడ్ (ఇం కాం) 30197.

జన్నారం

తెలుగుదేశం అభ్యర్థి కిషన్‌సింగ్ నెగ్గాడు.

మొత్తంఓట్లు 101123. పోలయినవి 74603,

కిషన్‌సింగ్ (తెదే) 36346. ఎం. శ్రీనివాసరావు (ఇంకాం) 24459.

నిర్మల్

ఇం. కాం. అభ్యర్థి శ్రీ వి కిలం శ్రీనివాసరావు గెలిచాడు.

మొత్తం ఓట్లు 103415 పోలయినవి 95382 అడిగండి లక్ష్మి నారాయణ (సి. పి. ఎం) 34036 సి. డి. రవికుమార్ (తె.దే) 19068 వకిలం శ్రీనివాసరావు (ఇం.కాం) 40925.

ఆర్మూరు

ఇం.కాం. అభ్యర్థి శ్రీ శనగారం సంతోష్‌రెడ్డి గెలిచాడు.

మొత్తం వోట్లు 100803 పోలయినవి 68255 తోటి మహిపాల్‌రెడ్డి (తె.దే. 28197 గడ్డం హనుమాండ్లు (ఇం)1668

పెద్దపల్లి

పెద్దపల్లి నియోజక వర్గంలో తె. దే. అభ్యర్థి గోనె ప్రకాశరావు నెగ్గాడు. ఆయనకు 24928 ఓట్లరాగా. సమీప ఇం. కాం, అభ్యర్థి గీట్ల ముకుందరెడ్డికి 18601 వచ్చాయి.

ఇందూరి

ఇందూర్తి నియోజక వర్గంలో ఇం.కాం అభ్యర్థి బొప్పరాజు లక్ష్మీకాంత రావు నెగ్గాడు, ఆయనకు 28458 ఓట్లరాగా తె. దే అభ్యర్థి దేవిపెట్టి శ్రీనివాసరావుకి 20,185 వచ్చాయి.

మంతని

ఇం. కాం. అభ్యర్థి శ్రీ దుద్దిళ్ళ శ్రీపాదరావు గెలిచాడు.

మొత్తం వోట్లు 100418, పోలయినవి 65585, కడుపట్ల రాజిరెడ్డి (తె. దే) 27107, దుద్దిళ్ల శ్రీపాదరావు (ఇం.కాం) 28470.

బాలకొండ

బాలకొండలో తె. దే. అభ్యర్థి బి. మధుసూదనరెడ్డి గెలుపొందాడు.

మొత్తం వోట్లు 94042, పోలయినవి 65218. బి. మధుసూదనరెడ్డి (తె. దే) 40513, బి. సుశీలాబాయి (ఇం. కాం) 12984.

సూర్యాపేట

సూర్యాపేట నియోజక స్థానం నుంచి తెలుగుదేశం అభ్యర్థి శ్రీ ఇ. దేవయ్య గెలుపొందాడు.

మొత్తం ఓట్లు	104945
పోలయిన ఓట్లు	71521
ఇ. దేవయ్య (తె.దే)	23581
బి. యం, రాజ్ (ఇం.కాం)	23239

చేవెళ్ళ

ఇం. కాం. అభ్యర్థి శ్రీ కొండా లక్ష్మారెడ్డి గెలిచాడు. మొత్తంఓట్లు105919 పోలయినవి 77494 పి. ఇంద్రారెడ్డి (ఇం. ద) 29281 కొండా లక్ష్మారెడ్డి (ఇం కాం) 30402,

కామారెడ్డి

తెలుగుదేశం అభ్యర్థి శ్రీ పార్టీ గంగయ్య గెలిచాడు. మొత్తంఓట్లు 105685 పోలయినవి 70225 పార్టీ గంగయ్య (తె దే) 37021 బి.బాలయ్య (ఇం కాం) 22658.

కోవూరు

కోవూరు నియోజకవర్గంలో తె. దే. అభ్యర్థి నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి నెగ్గాడు ఆయనకు 36458 ఓట్లు రాగా సమీప (ఇం కాం) అభ్యర్థి పెళ్ళకూరు రామచంద్రారెడ్డికి 16869 వచ్చాయి.

చోడవరం

చోడవరంలో తెలుగుదేశం అభ్యర్థి శ్రీ గూనూరు ఎర్రునాయుడు గెలిచాడు.

మొత్తం ఓట్లు: 111235 పోలయిన ఓట్లు: 73553 గూనూరు ఎర్రునాయుడు (తె.దే) 29071 తమిని సీతారామశాస్త్రి (ఇండి) 11861

ఆత్మకూరు (నెల్లూరుజిల్లా)

ఆత్మకూరు నియోజకవర్గంలో తె. దే. అభ్యర్థి ఆనం వెంకటరెడ్డి నెగ్గాడు. ఆయనకు 44287 ఓట్లు రాగా సమీప ఇం. కాం. అభ్యర్థి బొమ్మిరెడ్డి సుందర రామిరెడ్డికి 30038 వచ్చాయి.

షోలవరం (ఎస్. టి)

షోలవరం నియోజకవర్గంలో తె దే. అభ్యర్థి శ్రీ మోడియం లక్ష్మణరావు నెగ్గాడు.

మొత్తం ఓట్లు 93167 పోలయినవి 64133 శ్రీ మోడియం లక్ష్మణరావు (తెదే) 34621 శ్రీ పూనెంసింగన్నదొర 25001

మాచెర్ల

మాచెర్ల నియోజకవర్గంలో (తె.దే) శ్రీ కొర్రపాటి సుబ్బారావు నెగ్గాడు.

మొత్తం ఓట్లు 111681 పోలయినవి 70222 శ్రీ కొర్రపాటిసుబ్బారావు (తెదే) 45203 శ్రీ చల్లనారపరెడ్డి (ఇం కా.) 100.0

మైలవరం

మైలవరం నియోజకవర్గంలో తెదే. అభ్యర్థి శ్రీ ముగ్గుర్ది సత్యనారాయణ నెగ్గాడు.

మొత్తం ఓట్లు 107481 పోలయినవి 83718 శ్రీ నిమ్మగడ్డసత్యనారాయణ(తెదే) 40039, వసుమోలు వెంకటరావు (ఇం. కాం.) 36857

మలక్‌పేటలో బి. జె. పి. గెలుపు

హైదరాబాదు, జనవరి 7:

మలక్‌పేటలో బి.జె.పి. అభ్యర్థి శ్రీ ఇంద్రసేనారెడ్డి గెలిచాడు.

ఇంద్రసేనారెడ్డి (బి.జె.పి.) 21937 కందాళ ప్రభాకరరెడ్డి (ఇం.కాం) 19804

పాపులర్ ఘా మార్కు

క్వాలిటీగల జోళ్లను అమ్మడమే గాక రేట్లు క్రమంగా పుంచడం మా విధానానికి ప్రధానం. మారుగ్రహిస్తారని మా నమ్మకం.

శ్రీ మల్లాడి సత్యలింగం వాయలర్ చారిటీస్, కాకినాడ

ప్రకటన

తూర్పు గోదావరి జిల్లా, కాకినాడ పట్టణములోని శ్రీఎస్. ఎస్. ఎస్. చారిటీస్‌కు చెందిన పిఠాపురం తాలూకా, బోగాపురం గ్రామంలోని లూ దిగువ వివరింపబడిన భూములు దినిః 25—1—83 నం. తేదిని మధ్యాహ్నం 3.00 గంటలకు పబ్లిక్ భూములవద్ద రెండు ప్రతులుగా బహిరంగవేలములో విక్రయించబడును. పాటలో పాల్గొనదలచిన వారు ప్రతి 1ఓ కు.2,000—లు ధరావత్తు తెల్పింది పాటలో పాల్గొనవచ్చును. పాట అనంతరము పాటదారు పాట మొత్తములో ధరావత్తుతో నవో 1/3 వంతు సొమ్ము పాట కొట్టివేయ బడిన వెంటనే తెల్పించవలెను. ఇతర షరతులు పాటకాలమందు ప్రకటించబడును.

షెడ్యూలు

అమ్మ దలచిన ఆస్తులున్న గ్రామం, పట్నం, తాలూకా మరియు జిల్లా.	ఎస్.నెం.	విస్తీర్ణం ఎ. సెం.	సరిహద్దులు.
భోగాపురం గ్రామం, పిఠాపురం తాలూకా, తూ. గో. జిల్లా.	492/2	4—21	తూ: గొల్లప్రోలు గ్రామ సరిహద్దులు. ద: నరాలసెట్టి వెంకటేశ్వర రావు భూమి. ప: డిటో — డిటో ఉ: అప్పు నేపర పట్టాలి రామయ్య భూమి.
—డిటో—	494 (భాగం)	4—83 సెంట్లలో 1—36	తూ: గొల్లప్రోలు గ్రామ సరిహద్దులు. ద: అద్దంకి సూరమ్మ, మరియు వెంకటరెడ్డి వీరాజు భూమి. ప: గొల్లపల్లి వీరాజు, రెడ్డి అప్పన, రెడ్డి సత్యం, రెడ్డి సూర్యారావు. ఉ: నరాలసెట్టి కాశేశ్వరరావు

కోన సూర్యారావు, బి ఏ.,

కార్య నిర్వహణాధికారి,

ఎస్. ఎస్. ఎస్. చారిటీస్, కాకినాడ—2.

నాణ్యమైన పొగాకు పంటకు

ఫ్యాక్టంఫాస్ 20:20

అమ్మోనియం సల్ఫేటు మరియు గంధకము గల ఏకైక ఎరువు

ది ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ ట్రావంకూర్ లిమిటెడ్

(భారత ప్రభుత్వ సంస్థ)

ఉద్యోగమండల్ 683 501 కేరళ

ఏరియా ఆఫీసు: 10-2-289/7, శాంతినగర్ కాలనీ, హైదరాబాదు 500 028

నేడే చూడండి నేడే చూడండి

నేడు మరియు రేపు రోజు 4 ఆటలు

వెంకటేశ 70 ఎంఎం — ఏ/సి- హైదరాబాదు — 11.00 2.30 6.00 9.00

మీరా — ఏ/సి- కైరతాబాదు — 11.00 2.30 6.00 9.00

శ్రీదేవి — ఏ/సి- చిలకలగూడ — 11 45 2.30 6.15 9.15

ప్యారడైజ్ — ఏ/సి- సికింద్రాబాదు — రోజూ ఉదయం 11 గం.కు

విజయ — హన్మకొండ

నవీన్ — వరంగల్

అడ్వాన్సు బుకింగు:-ప్రతి ఆటకు ఒక గంట ముందుగా టికెట్లు అన్ని థియేటర్లు.

నేడే చూడండి నేడే చూడండి

నేడు మరియు రేపు ఆదివారం వరకు రోజూ 4 ఆటలు



సంధ్య 70 ఎంఎం — ఏ/సి-హైదరాబాదు — 11-00 2-15 6-00 9-00

శోభన — బాలానగర్

మీరా డీలక్స్ — ఏ/సి-కైరతాబాదు — 12.15 2.30 6.00 9.00

శీష్ మహల్ — అమీర్‌పేట — 11-45 3-00 6-45 9-30

తిరుమల 70ఎంఎం — ఏ/సి-చాదర్‌ఘాట్

ప్రశాంత్ — ఏ/సి- సికింద్రాబాదు — (రోజూ ఉ. 11-15 గం.కు)

శ్రీనివాస — రామచంద్రాపురం

వెంకటేశ్వర — పటాన్‌చెరు

కాకతీయ పిక్చర్ పాలెస్ — ఏ/సి- వరంగల్

అశోక్ — ఏ/సి-హన్మకొండ

నర్తకి — ఏ/సి-ఖమ్మం

శ్రీనివాస — మిర్యాలగూడ

దుర్గా కళామందిర్ — కొత్తగూడెం

అడ్వాన్సు బుకింగ్: రోజూ ఉ. 11 నుండి మ. 1 గంట వరకు మరియు సా. 4 నుండి 6 గంటల వరకు గలదు. — శ్రీ కాయికృష్ణ

సుజాతఫిల్మ్స్

5 వారం పల్లెటూరి సంసారం కలర్

కథ-దర్శకత్వం S.P.ముత్తురామన్

సంగీతం ఇళయరాజా

శ్రీఫిలింస్ సమర్పణలో

నేడు 100వ రోజు

సుభాష్ ఏ/సి - హైదరాబాదు — 2-30 6-00 9-00

అంజలి — సికింద్రాబాదు — రోజూ ఉ. 12-15 గంటలకు

ఉదయభాస్కర పిక్చర్ ప్యాలెస్ — భద్రాచలం

లక్ష్మి టాకీస్ — సూర్యాపేట

— శ్రీనివాస ఫిలింస్.

శ్రీసారథీస్టూడియోస్ చిత్రం

వధువుకి నచ్చిన వరుడు అందరికీ నచ్చిన చిత్రం...

2 వ వారం

పెళ్లిచూపులు

నవయుగ నవయుగ పిక్చర్స్

దర్శకత్వం పి.సాంబశివరావు

నిర్మాత పి.శశిభూషణ్

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer-Bagh, Hyderabad-29 Editor: S. Radha Krishna, Phones: 36992, 35867

జనాభా పెరుగుదల అమలు జరగాలంటే....

న్యూఢిల్లీ, జనవరి 7:

జాతీయపరిస్థితులకు ప్రస్తుతసాంస్కృతిక విలువలకు తగినట్టుగా ఉన్నప్పుడే జనాభా పెరుగుదలఅదుపుకార్యక్రమాలు విజయవంతం కాగలవని జనాభా గురించిన అంతర్జాతీయ సమావేశం ప్రధాన కార్యదర్శి రాఫేల్‌సలాస్ అన్నారు.

1984 లో మెక్సికోలో జరిగే ఈ సమావేశానికి సంబంధించి ఏర్పాటైన నాలుగు నిపుణుల బృందాలలో మొదటి బృందం సమావేశాన్ని పూర్తిచేస్తూ ఏ దేశంలోనైనా ఈ కార్యక్రమాలు అమలు జరిపే ముందు ఆదేశ జనాభా గురించి అభివృద్ధి లక్ష్యాలను గురించి సమగ్రమైన అంచనాలుఅవసరమన్నారు.

1974 లో బుఖారెస్టు సమావేశానంతరం జనాభా రంగంలో వచ్చినఅభివృద్ధిని సమీక్షించేందుకుఈబృందంఏర్పాటైంది. 30 మందికి పైగా జనాభాశాస్త్రజ్ఞులు ఆర్థిక శాస్త్రవేత్తలు, సాంఘిక శాస్త్రవేత్తలు ఐక్యరాజ్యసమితి ఏజన్సీల ప్రతినిధులు వారం రోజులపాటు జరిగే ఈ సమావేశానికి హాజరవుతున్నారు. మెక్సికో సమావేశం పరిశీలనకు వారు ఒక కార్యక్రమాన్ని సమర్పిస్తారు.

జనాభా పెరుగుదల అదుపు గురించి ప్రత్యేకంగా పనిచేసే ప్రభుత్వ విభాగాలను వివిధ కార్యక్రమాలను సజావుగా అమలు పరచేందుకు వీలుగా బలపరచాలని శ్రీసలాస్ కోరారు. ఇందుకు సంబంధించిన ప్రాజెక్టుల అమలును గమనించేందుకు కేంద్రీ సంస్థ ఒకటి ఉండాలని అన్నారు.

వర్ధమాన దేశాలలో జనాభా అదుపుకు సంబంధించినవధకాలకుప్రాధాన్యత కలిపించడంలో భారతదేశం మార్గదర్శకమైందన్నారు.

ప్రపంచ ఆర్థిక వ్యవస్థ పునరుజ్జీవనం : ప్రణబ్ సూచన

న్యూఢిల్లీ, జనవరి 7:

ప్రపంచ ఆర్థిక వ్యవస్థ పునరుజ్జీవనానికి అందరూ తగు చర్యలు తీసుకోవాలని, అస్థిరతకు దారితీసే పరిస్థితులను నివారించాలని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ ప్రణబ్ ముఖర్జీ కోరారు. ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక సంబంధాలు, తత్సంబంధ విషయాలు గురించి ఏర్పాటయిన సమావేశాన్ని ప్రారంభిస్తూ ఇట్టి చర్యలు తీసుకోలేని పక్షంలో అన్ని రంగాలలోను పరిస్థితి క్షీణిస్తుందని హెచ్చరించారు. ప్రఖ్యాత ఆర్థిక వేత్తలు విదేశాలనుంచి కూడా ఈ సమావేశానికి హాజరైనారు.

ఈనాడు ప్రపంచ ఆర్థికవ్యవస్థ ప్రమాదకరమయిన తరతమాలతో నిండివున్నదని చెప్పారు. సంపన్న దేశాల స్వీయరక్షణ విధానం పేదదేశాల ఋణభారం పెరగడం వర్ధమానదేశాలు తమ బాకాలోట్లను వర్తుతాటు చేసుకోలేక పోవడం ఈ కారణాలవలన పరిస్థితి విషమించ వచ్చన్నారు.

శ్రీ కె. కె. లాల్ (చెయిర్మన్ — ఐ. సి. ఆర్. ఐ) ప్రసంగిస్తూ పారిశ్రామికదేశాలు ఒపెక్ దేశాలు రెండూ కూడా ప్రస్తుత పరిస్థితికి బాధ్యులేనని వివరించారు.

రాజంపేటలో 65శాతంవోట్లు పోలింగ్

రాజంపేట జనవరి 7:

కడపజిల్లాలోని రాజంపేట నియోజకవర్గంలో చెదురు మదురు సంఘటనలు మినహా ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఈ నియోజకవర్గంలో 60నుండి 66 శాతం వరకు వోట్లు పోలయ్యాయి.

ఉప్పరపల్లెలో గుర్తు తెలియని వ్యక్తులు నాటు బాంబులు విసిరినట్లు అనధికారికంగా తెలిసింది. ఈ సంఘటనలో ప్రాణహాని సంభవించిందో లేదో వివరాలు తెలియలేదు.

ఈ సందర్భంగా ముగ్గురిని అరెస్టు చేసినట్లు తెలిసింది.

ఈ నియోజకవర్గంలో పురుషులకన్నా మహిళలే పెద్ద సంఖ్యలో వోటు వేశారు. (కం)

సాధే ఇంట్లో చోరీ జరగలేదు : పోలీసు అధికారి వివరణ

నాగపూర్, జనవరి 7:

ఇటీవల దంతేలి పాంతంలో దొంగతనం జరిగినది. ఇంతకు ముందు తెల్పబడినట్లు కేంద్ర ఎరువులు వ్యవసాయ శాఖలమంత్రి శ్రీ వి. వి. సాథే ఇంట్లో కాదని శ్రీ మాధవరావు దత్తాత్రేయ సాథే ఇంట్లో దొంగలు పడ్డారని సీతాబుల్డి పోలీస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జల్‌తారే వివరించారు.

మొదట అందిన సమాచారం ఆధారంగా మంత్రి ఇంట్లో దొంగతనం జరిగినట్టు తెల్పబడింది. అయితే తర్వాత ఇది నిజంకాదని తెలిసిందని ఆయన చెప్పారు. మంత్రి ఇల్లు, శ్రీ మాధవరావు ఇల్లు పక్క పక్కనే ఉండటంవల్ల ఈ పొరపాటు జరిగిందని ఆయన తెల్పారు.

కర్నాటక జనతా అధ్యక్షుని ఆశాభావం

హుబ్లీ, జనవరి 7:

బెంగుళూరు నగరంలోని శాంతినగర్ (షెడు) నియోజక వర్గం నుంచి 14 వేల వోట్ల మెజారిటీతో జనతా అభ్యర్థి విజయం శాసనసభ ఎన్నికల పలితాలకు సూచనగా రాష్ట్రీ జనతాపార్టీ అధ్యక్షులు శ్రీ ఎస్.ఆర్. బొమ్మాయ్ వర్ణించారు. తొలిసారిగా కాంగ్రెసేతర జనతా ప్రభుత్వం అధికారానికి రాగలదని విశ్వసిస్తున్నట్లు చెప్పారు. శాంతినగరు వోటర్లను అభినందించారు. ఈ విజయం శుభ సూచనగా భావిస్తున్నామన్నారు.

విజయవంతమైన 12 వ సంయుక్త వారం!



రోజూ 3 ఆటలు

బసంత్ చిత్రాణి — ఏ/సి హైదరాబాదు — సికింద్రాబాదు — 2:30 6:00 9.00

లత ఏ/సి- నాంపల్లి — రోజూ ఉ. 11.15 గంటలకు

కాకతీయ 35ఎంఎం — వరంగల్

వెంకటేశ్వర — మిర్యాలగూడ

సటురాజ్ — విజయవాడ

బాలకృష్ణ — కరీంనగర్

— విక్రమ్ ఫిలిమ్స్ రిలీజ్

పథాన్‌కోట పరదేశాలు దెబ్బంటే ఇదేనా, వేసుకోరాగజులు తరలిరావాలి



తెరపై తొలి పనందు! వంశీ బర్కిలీ కనువిందు!!

4వ వంశీ బర్కిలీ ఫిలింఅవార్డు

మరియు

వంశీ దశమ వార్షికోత్సవాట

జనవరి 15 సాయంత్రం 5 గం॥లకు రైల్‌కళాభారతి జూబ్లీహిల్స్, సికింద్రాబాదు ఆవరణలో

ప్రముఖదర్శకులు శ్రీకమలాకర కామేశ్వరరావుకు సత్కారం

శ్రీ కాలను బ్రహ్మానందరావుకు దాసరి ఫిలింజర్నలిస్ట్ గోల్డ్ మెడల్

మరుపురాని గాయకులు శ్రీమాధవపెద్ది-శ్రీపిఠాపురం సంగీత విభావరి ప్రత్యేకార్కణాట

ప్రత్యేకాహ్వానితులు:

ఉద్భటరత్న శ్రీ దాసరి నారాయణరావు,

అవార్డ్ గ్రహీతలు

• బిరంజీవి • లక్ష్మి • విజయనిర్మల • జంధ్యాల • శరత్‌బాబు • చార్లిమ • వనిత • సుశీల • గొల్లపూడి • పెద్దాపల్లి • రెళ్ళపల్లి • కృష్ణవేణి • డా॥సి.నారాయణరెడ్డి • రాఘవ • అనితాదేవి • ప్రకాశరావు • శుభలేఖ • చక్రధరి కళ్ళుచేర్చ

కీ॥శే॥ గోపీచంద్ తాడ్పూరి సాయిచంద్

ప్రవేశం:

పత్రికలకు, డోనర్లకు-వివరాలకు ఛాంబరాయుగాసుభలో

ప్రసన్నవంశీ కార్యాలయంలో సంప్రదించండి.

ముదుచెన రుచిని పొందండి!



యం.బాలయ్య సమర్పించు

సంక్రాంతి కానుక జనవరి 14 విడుదల

ఉదయకిరణ్ తో

అమృతా ఫిలింస్

నిజంచెబితే నేరమా! కలర్

దర్శకత్వం యం.బాలయ్య

నిర్మాతలు అలపర్తి సూర్యనారాయణ.మన్నవ వెంకటరావు

శ్రీఫిలింస్

పీడెడ్ : నవభారత్ ఫిలిమ్స్ ★ గుంటూరు, నెల్లూరు : తళ్ళూరి ఫిలిమ్స్ ★ కర్నాటక : నవశక్తి ఎంటర్ ప్రైజెస్ ★ ఒరిస్సా: శారదా ఎంటర్ ప్రైజెస్